ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం, fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 88 పేజీలు : 10+4 వెల : 6.50

మే 1 నుంచి జూన్ 2 వరకు హైకోర్టుకు వేసవి సెలవులు 5లో

అవినాష్ బెయిలుపై విచారణ జూన్ 5కు వాయిదా

## విద్యుత్ ఆర్టిజన్లకు వేతనాలు పెంపు

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టి జన్ల వేతనాలు పెంచుతూ ఆ సంస్థ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా ఆర్టి జన్లకు 7 శాతం ఫిట్‌మెంట్‌ను అమలు చేస్తూ దీనికి సంబంధించి ఒక సర్క్యులర్‌ను విడుదల చేశారు. ఈ ఫిట్‌మెంట్‌ను గత ఏడాది ఏప్రిల్ నెల నుండి అందించనున్నారు. అలాగే బేసిక్ పే గ్రేడ్ 1 నుండి మొదలుకొని గ్రేడ్ 4 ఆర్టిజన్ల వరకూ డియర్‌నెస్ అలవెన్స్ 24.90 శాతంతో పాటు, హౌసింగ్ అలవెన్స్‌ను అందించ నున్నారు. వీటిని 2021 మే నెల నుండి అమలు చేస్తున్నట్లు సర్క్యులర్‌లో అధికారులు పేర్కొన్నారు. సర్వీస్ వెయిటేజీ కింద రెండు ఇంక్రిమెంట్లు ఇవ్వనున్నారు. మెడికల్ అలవెన్స్ కింద 1,350 రూపాయలను గత ఏడాది ఏప్రిల్ నెల నుండి అమలు ≫2

## సమాచార శాఖ డైరెక్టర్‌గా అశోక్ రెడ్డి

### రాష్ట్రంలో ఐదుగురు ఐఎఎస్‌ల బదలీ



**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఐదుగురు ఐఎఎస్‌లు బదిలీ అయ్యారు. వారికి పోస్టింగ్‌లను ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వీరిలో సమాచార, రాష్ట్ర పౌర సంబంధాల శాఖ డైరెక్టర్‌గా, ఎక్స్ అఫిషియో స్పెషల్ సెక్రటరీగా కోరెం అశోక్‌రెడ్డిని నియమించింది. 2014 బ్యాచ్‌కు చెందిన అశోక్ రెడ్డి ప్రస్తుతం ఆర్థిక శాఖ మంత్రి ≫2



హైదరాబాద్‌లోని కొత్త సచివాలయం వద్ద భారీ బందోబస్తు దృశ్యం

# కొత్త సచివాలయం ప్రారంభానికి రెడీ

## రేపటి కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు

### భద్రతను సమీక్షించిన డిజిపి

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఆదివారం నాడు ప్రారంభంకానున్న నూతన సచివాల యంలో భద్రతా ఏర్పాట్లను డిజిపి అంజనీ కుమార్ శుక్రవారం సమీక్షించారు. డిజిపి వెంట సిటీ కొత్వాల్ ఆనంద్, టిఎస్ఎస్‌పి అదనపు డిజి స్వాతి లక్రా, సిటీ అదనపు కమిషనర్లు విక్రం సింగ్ మాన్ (శాంతి భద్రతలు), సుధీర్ బాబు (ట్రాఫిక్), ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్, శాంతి భద్రతల అదనపు డిజిపి సంజయ్ కుమార్ జైన్, డిఐజి తఫ్సీర్ ఇక్బాల్ ≫2

# హైదరాబాద్‌లో చేనేత మ్యూజియం



## తిర్పూర్ క్లస్టర్ కంటె బాగా చేద్దాం

### ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం

### చేనేత శాఖపై సమీక్షలో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 28:** తమిళనాడులోని తిర్పూర్ క్లస్టర్‌లో పర్యటించి అక్కడ ఉన్న ఆదర్శవంతమైన పద్ధతులను అక్కడి నేతన్నలు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకున్న తీరు, వారు అనుసరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం (టెక్నాలజీ), జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణంగా చేస్తున్న నేత ఉత్పత్తుల తయారీ వంటి ఆనేక అంశాలపైన విస్తృతంగా అధ్యయనం చేయాలని మంత్రి కెటిఆర్ అధికారులకు సూచించారు. తిర్పూర్‌లాంటి పవర్‌లూమ్ క్లస్టర్ల స్ఫూర్తితో తెలంగాణలోనూ నేతన్నల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేందుకు వారి ఆదాయాలను మరింత పెంచేందుకు అవసరమైన అన్ని కారక్రమాలను చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన కార్యాచరణను వెంటనే ప్రతిపాదించాలని టెక్స్‌టైల్ శాఖ అధికారులకు మంత్రి కెటిఆర్ సూచించారు. టెక్స్‌టైల్ శాఖపై బిఆర్‌కేఆర్ భవన్‌లో శుక్రవారం ఒక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నేతన్నల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శనంలో పనిచేస్తుందని కెటిఆర్ అన్నారు. కెసిఆర్ దిశానిర్దేశంలో ఇప్పటికే దేశంలో ఎక్కడా లేనివిధంగా నేతన్నల సంక్షేమం కోసం విభిన్న కార్యక్రమాలను చేపట్టినట్లు వెల్లడించారు. నేతన్న లకు అత్యంతసులువుగా ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా అధికారులు తమ కార్యాచరణ కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా నేతన్నలకు అందిస్తున్న చేనేత మిత్ర లాంటి కార్యక్రమాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని పథకాలు అత్యంత సుల ≫2

# విద్వేష ప్రసంగాలపై తక్షణ చర్యలు



● వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి ● సుమోటోగా దర్యాప్తు జరపాలి ● కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** విద్వేష ప్రసంగాలుచేసిన వారు ఏమతానికి చెందినవారైనా సరే ఎలాంటిఫిర్యాదులు రాకపోయినా సుమోటోగా కేసులునమోదుచేసి తక్షణమే చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు కేంద్రం, రాష్ట్రాలను ఆదేశించింది. దేశంలో ఇటీవల ప్రజ్వరిల్లిన మతఘర్షణలు, మతపరమైన హింసలపై దాఖలయిన పిటిషన్లు విచారించిన సుప్రీం బెంచ్ విద్వేషపూరిత ప్రసంగాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరింది. జస్టిస్ కెఎంజోసెఫ్, బివినాగరత్నలతో కూడిన బెంచ్ విద్వేష ప్రసంగాలు అనేవి ఇపుడు దేశంలో అత్యంత తీవ్రమైన కేసుగా పరిగణించాలని, రాజ్యాంగంలో పొందు పరిచిన లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తుందని వ్యాఖ్యానించారు. న్యాయ మూర్తులకు రాజకీయాలు ముఖ్యం కాదని, కేవలం రాజ్యాంగ పరిరక్షణ ≫2

# ఇంకెంతకాలం విచారణ?

## పేపర్ లీక్ స్కాంపై సిట్‌ను ప్రశ్నించిన హైకోర్టు

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజి వ్యవహారంపై సిట్ విచారణ ఇంకా ఎంతకాలం సాగుతుందని హైకోర్టు ప్రశ్నించింది. సిట్ విచారణ కొంతమేర బాగానే కొనసాగుతున్నా మరింత వేగంగా సాగాలని హైకోర్టు అభిప్రాయపడింది. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంను సిబిఐకి ఇవ్వాలని ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు బల్మూరి వెంకట్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ సాగింది. ఈ సందర్భంగా ఈ కేసును విచారిస్తున్న సిట్ తీరు కొంత సంతృప్తిగానే వున్నా ఆశించినంత వేగంగాసాగడంలేదని హైకోర్టు పేర్కొంది. ప్రస్తుత దశలో ఈకేసుపై ఎలాంటి ఉత్త ≫2




శుక్రవారం లడఖ్‌లో ఎయిర్ ఎఫ్‌ఎం ట్రాన్స్‌మీటర్ ప్రారంభానికి హాజరైన కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాగూర్ తదితరులు

# అవినాష్ బెయిలుపై విచారణ జూన్ 5కు వాయిదా

## అత్యవసరంగా వాదనలు వినలేమన్న హైకోర్టు సిజె

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై శుక్రవారం వరుసగా మూడవ రోజు హైకోర్టులో వాదనలు సాగాయి. బుధవారం నుంచి సాగుతున్న వాదనలు శుక్రవారం మధ్యాహ్నం గంటపాటు సాగాయి. మొదట వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ అ వినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వరాదని, ఇదే విషయాన్ని సిబిఐ కూడా చెబుతోందని తెలిపారు. అయితే దీనిపై అవినాష్ రెడ్డి తరపు న్యాయవాది విభేధించారు. ఇదే సమయంలో సిబిఐ తరపు న్యాయవాది సైతం తన వాదనలు వినిపిస్తూ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వకూడదని కోరారు. ఈ దశలో జోక్యం చేసుకున్న హైకోర్టు జడ్జి సురేందర్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై శుక్రవారం వాదనలు విన్నా తీర్పు ఇవ్వడం కుదరదని స్పష్టం చేశారు. శనివారం నుంచి హైకోర్టుకు వేసవి సెలవులు వున్నందున ఈ సెలవుల తరువాత అంటే జూన్ ఐదవ తేదీన తిరిగి విచారణ చేబడతామని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో అత్యవసరం వున్నందున తీర్పు ఈరోజే వెలువడితే మంచిదని మూడు పక్షాలు హైకోర్టును కోరగా జడ్జి అందుకు తిరస్కరించారు. అయితే తమపని తాము చేసుకోవచ్చా...? అని సిబిఐ తరపు న్యాయవాది జడ్జిని కోరారు. ఇందులో తాము కలుగజేసుకోమని ఆయన తెలిపారు. కనీసం బెయిల్ పిటిషన్ తేలేవరకయినా అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయకుండా ఆపాలని, ఆఖరుకు రెండు వారాల సమయం అయినా ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు జడ్జిని అభ్యర్థించారు. ఈ కేసు విషయంలో సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో తాము జోక్యం చేసుకోలేమని జడ్జి సురేందర్ స్పష్టం చేశారు. అయితే బెయిల్ పిటిషన్‌పై తీర్పు ఇన్ని రోజులు రిజర్వ్‌లో వుంచడం బాగుండదని అత్యవసరం అయితే చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ను అభ్యర్థించాలని, వెకేషన్ బెంచ్‌కు మార్చుకో వచ్చని ఆయన సూచించారు. చీఫ్ జస్టిస్ ఎదుట కేసు అర్జన్సీ గురించి వివరిస్తే ఆయన నిర్ణయం తీసుకుంటారని జడ్జి సురేందర్ తెలిపారు. దీని తరువాత అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ వద్దకు వెళ్లి ముందస్తు బెయిల్ కోసం తమ అభ్యర్థనలను విన్నవించారు. అయితే చీఫ్ జస్టిస్ కూడా దీనిపై ఇప్ప టికిప్పుడు వాదనలు వినలేనని, ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా వున్నాయని వెల్లడించారు. కాగా అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులు విచారణ వాయిదాపై ఉత్తర్వుల ప్రతి కోరడంతో శుక్రవారం రాత్రి లేదా శనివారం ఇస్తామని సిజె తెలిపారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:28/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 454275
2nd Prize Rs.7000/- 13419
3rd Prize Rs.3500/-
01654 09381 09426 34695 35339
51153 54277 72855 91259 92374
4th Prize Rs.200/-
0087 3530 3714 3851 4859 5723 7732
8081 8685 9484
5th Prize Rs.100/-
1049 1071 2521 3756 4079 4244 6526
7040 8003 8064
6th Prize Rs.50/-
0060 1727 3352 4755 6755 7955 9212
0206 1756 3364 4756 6781 7975 9350
0234 1937 3453 5024 6970 8159 9406
0302 1975 3510 5289 7261 8175 9529
0405 1984 3589 5634 7391 8213 9638
0432 2123 3815 5675 7468 8270 9676
0563 2300 4234 5855 7482 8552 9801
0589 2331 4249 5950 7484 8609 9814
0697 2570 4267 5954 7592 8620 9867
1014 2981 4314 6019 7686 8794 9940
1117 3049 4359 6089 7696 8923
1141 3061 4409 6309 7699 8940
1243 3220 4429 6418 7779 8962
1253 3244 4565 6524 7795 9154
1254 3315 4683 6642 7829 9184

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 138439
2nd Prize Rs.7000/- 59021
3rd Prize Rs.3500/-
00518 07521 12830 38806 42076
51952 68326 72160 74535 90968
4th Prize Rs.200/-
1456 1460 2375 2761 4241 6490 7128
7610 8309 9582
5th Prize Rs.100/-
0389 0676 4271 5335 5635 6006 6106
6228 6229 9813
6th Prize Rs.50/-
0032 1695 2959 4310 6161 7126 9313
0108 1848 3038 4676 6529 7523 9337
0234 1870 3052 4703 6585 7876 9573
0243 2182 3099 4864 6717 7908 9658
0325 2273 3123 4943 6725 8025 9712
0377 2303 3321 5167 6729 8088 9765
0579 2446 3421 5280 6767 8128 9799
0620 2470 3422 5497 6773 8369 9877
0785 2593 3424 5744 6803 8461 9929
0914 2617 3561 5766 6832 8472 9995
0942 2674 3673 5772 6861 8904
0965 2681 3826 5786 6918 8915
1171 2723 3958 5867 6965 9229
1224 2759 4061 5874 7029 9249
1562 2802 4154 6155 7038 9291

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:28/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 697568
2nd Prize Rs.7000/- 43748
3rd Prize Rs.3500/-
18646 24867 30626 35015 35179
47063 57872 66107 66332 74094
4th Prize Rs.200/-
0055 1485 3192 3272 4532 7020 7625
8550 9899 9919
5th Prize Rs.100/-
0122 0183 0286 1731 2360 2755 5651
6265 7508 7756
6th Prize Rs.50/-
0106 1599 2593 4219 5900 7137 8448
0282 1878 2687 4310 5903 7186 8478
0472 1952 2732 4443 5997 7240 8625
0595 2081 2805 4519 6093 7465 8682
0774 2138 2861 4524 6104 7669 8684
0848 2287 3084 4708 6201 7672 8878
0870 2297 3285 4715 6239 7708 9193
0876 2305 3302 4773 6406 7740 9384
0931 2329 3349 4789 6533 7746 9853
1072 2423 3439 5162 6644 7773 9938
1244 2461 3607 5170 6790 7842
1271 2494 3738 5230 7001 8024
1291 2508 3785 5306 7052 8377
1460 2513 3963 5511 7110 8382
1489 2515 4153 5733 7134 8434

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 393541
2nd Prize Rs.7000/- 84286
3rd Prize Rs.3500/-
08933 14965 34868 37598 37860
42199 77396 77843 92882 97802
4th Prize Rs.200/-
0988 1147 1187 2795 4128 4497 5532
7136 7395 8559
5th Prize Rs.100/-
0861 1327 1414 2599 3847 4020 4409
4983 7785 8979
6th Prize Rs.50/-
0153 1523 3003 4194 5428 7256 8662
0247 1694 3026 4247 5932 7282 8686
0384 1822 3040 4303 5957 7283 8938
0450 1917 3046 4379 5971 7363 8970
0619 2089 3060 4606 6016 7391 9078
0642 2385 3322 4706 6231 7555 9140
0668 2393 3436 4763 6258 7564 9225
0770 2465 3542 4769 6291 7738 9589
0814 2595 3631 4816 6329 8005 9861
0825 2712 3741 5006 6334 8153 9890
0914 2744 3897 5126 6399 8209
1208 2847 3901 5282 6473 8269
1338 2922 3988 5340 6555 8467
1502 2924 4005 5376 6581 8548
1512 2991 4158 5410 6910 8560

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:28/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 739426
2nd Prize Rs.7000/- 19204
3rd Prize Rs.3500/-
16041 25132 35347 45923 50782
52841 55737 63133 74352 82947
4th Prize Rs.200/-
0282 1758 2209 2213 3363 5205 7865
8362 8887 8903
5th Prize Rs.100/-
0388 0492 0783 2605 2654 3326 5908
7254 7973 8116
6th Prize Rs.50/-
0029 1336 2661 4065 6096 7902 8878
0049 1360 2735 4073 6162 7962 8901
0090 1391 2922 4268 6229 7967 9057
0190 1443 3007 4290 6272 8103 9094
0194 1560 3200 4478 6457 8121 9391
0205 1610 3241 4671 6601 8143 9470
0296 1614 3242 4845 6778 8218 9503
0509 1682 3317 5217 6797 8262 9508
0649 1833 3349 5248 6973 8486 9678
0760 1939 3353 5251 6995 8509 9836
0786 2121 3600 5337 7328 8544
1022 2207 3653 5432 7413 8627
1023 2280 3659 5515 7487 8741
1068 2329 3748 5812 7550 8809
1227 2528 3852 6051 7737 8815

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 274694
2nd Prize Rs.7000/- 05954
3rd Prize Rs.3500/-
08957 21824 22669 50196 51436
63419 78733 84102 92729 98526
4th Prize Rs.200/-
0540 1085 1758 3450 3965 4685 5984
6828 7030 7221
5th Prize Rs.100/-
1211 1915 2136 2833 3375 3907 4304
5218 6514 9956
6th Prize Rs.50/-
0226 2429 3808 5182 6888 8397 9618
0305 2842 3852 5331 6901 8511 9708
0368 2849 3858 5390 6912 8518 9792
0401 2997 3862 5452 6942 8611 9830
0755 3035 3897 5608 7006 8632 9846
0785 3037 3911 5717 7021 8813 9906
0795 3108 4007 5758 7035 8816 9907
1136 3268 4134 5856 7051 8878 9913
1205 3327 4523 5930 7055 9001 9932
1329 3342 4644 5965 7461 9090 9977
1526 3439 4761 5994 7834 9178
1622 3534 4877 6510 7962 9182
1888 3571 4992 6662 8096 9192
2190 3708 5027 6794 8105 9413
2223 3773 5147 6881 8322 9577

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:28/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 192189
2nd Prize Rs.7000/- 10231
3rd Prize Rs.3500/-
02497 17618 36412 51926 53409
68696 76335 81843 92828 99469
4th Prize Rs.200/-
0573 1358 1552 1773 4013 4391 5598
8035 9122 9512
5th Prize Rs.100/-
0037 0418 0463 0785 1015 1151 2725
3053 8314 9916
6th Prize Rs.50/-
0131 1564 3312 5032 6466 7519 8877
0307 1647 3574 5063 6519 7590 9022
0430 1857 3641 5105 6552 7641 9181
0503 1987 3719 5129 6578 7668 9205
0618 2188 3941 5185 6656 7679 9384
0659 2202 4002 5238 6679 7715 9389
0695 2221 4177 5555 6768 7811 9397
0739 2314 4181 5593 6799 7888 9436
0832 2467 4295 5652 6897 7931 9496
0867 2512 4348 5859 7065 8235 9746
0884 2527 4473 5883 7068 8291
0973 2928 4496 6067 7136 8411
1114 3036 4660 6074 7313 8602
1134 3052 4690 6199 7446 8801
1157 3128 4921 6214 7506 8804

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 479950
2nd Prize Rs.7000/- 99102
3rd Prize Rs.3500/-
05168 15960 26689 32362 38928
50188 61696 81282 96442 97643
4th Prize Rs.200/-
0205 0521 1939 2030 2875 3312 5376
5509 7246 8984
5th Prize Rs.100/-
0004 2594 3910 4108 4489 4659 6245
7434 8569 9005
6th Prize Rs.50/-
0031 1777 3681 4868 6005 7277 8963
0048 1809 3730 4976 6059 7423 9028
0102 2120 3759 5112 6077 7794 9058
0463 2234 3785 5199 6186 7905 9313
0524 2331 3884 5381 6291 8236 9403
0572 2344 4061 5435 6356 8340 9561
0762 2404 4070 5559 6520 8394 9622
1012 2603 4180 5565 6538 8627 9676
1118 2635 4280 5586 6830 8779 9813
1263 2901 4364 5668 6904 8851 9938
1549 2907 4395 5785 6946 8867
1637 2938 4527 5859 7019 8901
1684 2974 4671 5914 7096 8906
1713 3106 4719 5936 7107 8915
1733 3479 4857 5966 7115 8934

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:28/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 975645
2nd Prize Rs.7000/- 84784
3rd Prize Rs.3500/-
06264 37175 41069 51495 55118
65897 68298 82687 84257 90343
4th Prize Rs.200/-
0577 2756 2881 3095 3865 4091 4870
8396 9507 9581
5th Prize Rs.100/-
0369 1806 1910 2492 2922 3487 3663
5667 7129 7909
6th Prize Rs.50/-
0077 1576 2814 4750 5704 7534 9182
0081 1656 2822 4832 6070 7712 9221
0183 1663 2853 5008 6079 7735 9236
0203 1709 2959 5038 6229 7771 9411
0439 1842 3126 5069 6356 7789 9473
0488 1923 3324 5183 6396 8004 9573
0514 2021 3563 5249 6418 8179 9857
0569 2085 3701 5270 6539 8187 9912
0622 2124 3709 5273 6563 8402 9965
0653 2248 3814 5345 6674 8445 9986
0934 2326 4223 5516 6792 8551
1241 2353 4285 5518 6956 8571
1328 2360 4374 5539 7358 8675
1330 2628 4586 5543 7390 8732
1361 2777 4605 5607 7533 8820

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 737297
2nd Prize Rs.7000/- 67864
3rd Prize Rs.3500/-
00610 05604 07545 27592 48898
50252 70169 76453 82705 85273
4th Prize Rs.200/-
0345 0959 2392 2966 3116 3471 5392
5771 7067 8676
5th Prize Rs.100/-
0663 2689 2819 2969 5596 6807 8760
8996 9637 9992
6th Prize Rs.50/-
0007 1336 2828 3726 5601 6486 8582
0088 1344 2929 3764 5666 6544 8677
0452 1380 2980 3839 5688 6687 8753
0499 1520 3083 3843 5780 6695 8786
0662 1528 3095 3883 5812 6823 9028
0699 1585 3126 3888 5864 6824 9491
0723 1624 3318 4588 5950 7115 9523
0733 1633 3367 4632 5979 7280 9718
0885 1689 3422 4713 5983 7392 9739
0962 1933 3423 5095 6101 7684 9985
0985 2027 3461 5232 6152 7872
1005 2059 3479 5271 6174 7937
1039 2222 3605 5294 6226 8106
1085 2379 3610 5367 6309 8272
1317 2672 3669 5497 6350 8560

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:28/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 625904
2nd Prize Rs.7000/- 36447
3rd Prize Rs.3500/-
14548 25303 36208 47197 58401
58734 69419 71824 82725 93330
4th Prize Rs.200/-
0474 1348 2019 3321 3706 5576 6855
6858 6936 6986
5th Prize Rs.100/-
1217 3859 4342 5332 5686 5738 6813
6999 7932 8190
6th Prize Rs.50/-
0009 1372 3188 4104 5368 7223 9130
0069 1422 3191 4134 5507 7237 9227
0338 1543 3258 4138 5541 7376 9262
0343 1683 3401 4199 5711 7419 9348
0365 1831 3477 4235 5757 7507 9376
0525 2109 3479 4318 5782 7516 9458
0701 2169 3522 4367 5854 7568 9657
0740 2213 3682 4639 5935 7577 9723
0986 2314 3725 4657 6197 7791 9747
1016 2400 3766 4978 6296 8067 9979
1025 2479 3822 5097 6371 8126
1033 2516 3874 5189 6510 8341
1167 2568 3883 5243 6603 8443
1285 2631 3895 5302 6958 8461
1369 3051 4005 5340 7096 8494

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 357504
2nd Prize Rs.7000/- 92810
3rd Prize Rs.3500/-
13403 24612 35114 46315 57216
57673 68528 79429 81578 92250
4th Prize Rs.200/-
0027 2076 4338 5537 6864 7581 8342
8798 8881 9045
5th Prize Rs.100/-
1987 2669 3342 4232 4883 4961 5235
6053 7489 7491
6th Prize Rs.50/-
0023 0964 2777 4106 5372 7644 8927
0104 0969 2831 4230 5441 7670 8956
0118 1155 2939 4234 6033 7690 9009
0189 1272 3040 4271 6097 7695 9148
0303 1662 3072 4334 6214 7766 9227
0362 1698 3084 4441 6228 7812 9275
0558 1737 3123 4445 6235 7929 9336
0606 1844 3137 4596 6322 8081 9366
0648 1866 3190 4671 6469 8103 9636
0743 1898 3199 4695 6482 8365 9754
0751 2579 3356 4845 6812 8563
0766 2586 3387 5046 6848 8603
0837 2614 3457 5138 6965 8712
0918 2623 3718 5168 7208 8835
0929 2665 4043 5279 7313 8861

# చేనేత మ్యూజియం

≫ భంగా నేతన్నలకు అందేలా అవసరమైన మార్పులను... నేతన్నల సూచనల మేరకు చేయాలని సూచించారు.

రాష్ట్రంలో టెక్స్‌టైల్ రంగం అభివృద్ధి కోసం ఒక ప్రాధాన్యతగా గుర్తించిన ప్రభుత్వం,రాష్ట్రంలో అభివృద్ధి కోసం మౌలిక వసతుల కల్పన కార్యక్రమానికి అత్యంత ఇంపార్టెన్స్ ఇచ్చిందని మంత్రి కెటిఆర్ అన్నారు. ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో మినీ టెక్స్‌టైల్ పార్కులు, టెక్స్‌టైల్ పార్కులు, అప్పారెల్ పార్కుల అభివృద్ధిని చేపట్టామన్నారు. ఆయా పార్కుల్లో ఇంకా మిగిలిపోయిన పనులు ఏవైనా ఉంటే వెంటనే వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో బ్లాక్ లెవల్ క్లస్టర్ల పనితీరుపైన వాటి పురోగతిపైన ఒక నివేదికను వెంటనే తయారు చేసి అందివ్వాలని ఆదేశించారు. గుండ్ల పోచంపల్లి అప్పారెల్ పార్క్, గద్వాల్ హ్యాండ్లూమ్ పార్క్ కార్యక్రమాలపైన మంత్రి కెటిఆర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాల ద్వారా చేనేత రంగానికి ఎంతగానో భరోసా లభించిన విషయాన్ని ప్రస్తావించిన కెటిఆర్, చేనేత రంగంలోని నేతన్నల కళకు,వృత్తికి మరింత ఆదాయం వచ్చేలా తీసుకోవాల్సిన కార్యక్రమాలపైన అధ్యయనం చేయాలని అధికారులను కోరారు. చేనేత కార్మికులు అధికంగా ఉన్న నారాయణపేట, గద్వాల్, దుబ్బాక,కొడకండ్ల,మహేదేవపూర్,కొత్తకోట వంటి ప్రాంతాల్లో ప్రత్యేకంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు,మౌలిక వసతుల కల్పనకు అవసరమైన పనులపైన అధికారులు క్షేత్ర స్థాయిలో మరింత అధ్యయనం చేసి ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఒక కార్యాచరణ రూపొందించాలన్నారు. ఆగస్టు 7వ తేదీన నిర్వహించబోయే జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ఆ రంగంలోని అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్న నేతన్నలకు గుర్తింపునిచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్‌లో చేనేత మ్యూజియాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉపాధి కోసం నేతన్నలు విస్తృతంగా ఆధారపడిన పవర్‌లూమ్ రంగం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైన కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

### 30న మధ్యాహ్నం ఒంటి గంటకు నూతన సచివాలయానికి

# సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఏప్రిల్28:** రాష్ట్ర గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసేలా నిర్మించిన నూతన సచివాలయం ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ఈనెల 30న సిఎం కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభం కానుంది. అదే రోజు నుంచి కొత్త సచివాలయంలో పాలన సాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంత్రి ప్రశాంత్‌రెడ్డి, డిజిపి అంజనీకుమార్, సిపి సివి ఆనంద్ పరిశీ లించారు. కాగా, ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు నూతన సచివాలయానికి చేరుకోనున్నారు. ప్రత్యేక పూజలఅనంతరం ఆరోఅంతస్తులోని తన చాంబర్‌లో కెసిఆర్ ఆశీనులు కానున్నారు. అనంతరం పలు ఫైళ్లపై కెసిఆర్ సంతకాలుచేసి పరిపాలనను ప్రారంభించనున్నారు. అయితే సిఎం కెసిఆర్ తన చైర్‌లో ఆశీనులయ్యేసమయంలో అక్కడకు మంత్రులు, ఇతరులు ఎవరూ రావొద్దని ఆదేశాలు జారీఅయ్యాయి. మధ్యాహ్నం 1.58గంటల నుంచి 2.04 గంటల మధ్య ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మంత్రులు, ఇతర అధికారులు తమ చాంబర్లలో ఆశీనులు కావాలని ఆదేశాలు జారీ అయ్యాయి.


టిహబ్‌తో ఒప్పందం కుదుర్చుకున్న వైఇఎ అధ్యక్షుడు రిషికేష్ అగర్వాల్ తదితరులు

### ఎకోసిస్టమ్‌లో స్టార్టప్- వైఇఎతో

# టిహబ్ ఒప్పందం

**హైదరాబాద్, ఏప్రిల్28 ప్రభాతవార్త:** యంగ్ ఎంటర్ ప్రెన్యూర్స్ అసోసియేషన్ (వైఇఎ) ఎకోసిస్టమ్‌లో పెట్టుబ డులు పెట్టి స్టార్టప్‌ను ప్రారంభించేందుకు రంగం సిద్దం చేసుకుంది. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం టి-హబ్‌లో జరిగిన కార్యక్రమంలో వైఇఎ ప్రెసిడెంట్ రిషికేష్ ఆగర్వాల్ ఆధ్వర్యంలో వైఇఎ టి-హబ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. టీహబ్ సిఇఒ శ్రీనివాస్‌రావు (ఎంఎస్‌ఆర్), వైఇఎ ప్రసిడెంట్ రిషికేష్ ఆగర్వాల్ కలిసి ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. టీ-హబ్‌తో కలసి పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందని రిషికేష్ అగర్వాల్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బోర్డు మెంబర్లు అక్షయ్ జైన్, మయాంక్ అగర్వాల్, కేతన్ అగర్వాల్, వీరేన్ అగర్వాల్, ధీరజ్ రెడ్డి, సుమధుర్ రావుతో పాటు పలువురు పాల్గొన్నారు. ఆస్టిర్ వెంచర్స్ వ్యవస్థాపకులు కిషోర్ గంజి, నార్త్ వెంచర్స్ వ్యవస్థాపకులు సిఇఒ సంజయ్ జెస్రానీతో కలసి పని చేయడం ఎంతో సంతృప్తి నిచ్చిందని బోర్డు మెంబర్లు సంతోషం వ్యక్తం చేశారు.

## వేతనాలు పెంపు

≫ చేయనున్నారు. ఇక ట్రాన్స్‌కోలో పనిచేసే ఆర్టిజన్లకు కన్వీనియన్స్ అలవెన్స్ కింద 1,000 రూపాయలు ఇవ్వనున్నారు. గ్రేడ్ త్రీ, గ్రేడ్ ఫోర్ ఆర్టిజన్లకు నెలకు 500 రూపాయల స్పెషల్ అలవెన్స్ ప్రకటించారు. ఈ విధంగా తాజాగా పే రివిజన్‌తో గ్రేడ్‌వన్ ఆర్టిజన్లకు 37,020 రూపాయలు, గ్రేడ్ 2 ఆర్టిజన్లకు 29,015 రూపాయలు, గ్రేడ్ 3 ఆర్టిజన్లకు 22,175 రూపాయలు చొప్పున వేతనాలు రానున్నాయి. మరోపక్క పెన్షనర్లకు పించను పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చారు.

# ప్రసంగాలపై తక్షణ చర్యలు

≫ కీలక కర్తవ్యమని, అదే వారికిప్రధానమని పేర్కొన్నారు. ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఇకపై ఇటు వంటిప్రసంగాలుచేసిన వ్యక్తులు సంస్థలు ఏ మతానికి సంబంధించిన వారైనా సరే వెంటనే ఎఫ్ఐఆర్‌లు నమోదుచేయాలని, రాష్ట్రస్థాయి నాయకులు క్షేత్రస్థాయిలో వీటిని కట్టుదిట్టంగా అమలయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టు షహీన్ అబ్దుల్లా దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించిన ధర్మాసం ఈ ఆదేశాలు జారీచేసింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌రాష్ట్రాల్లో వెల్లువెత్తిన విద్వేషప్రసంగాలపై కేసులు నమోదుచేసేటట్లు ఆదేశాలు జారీచేయాలని కోరుతూ జర్నలిస్టు పిటిషన్ దాఖలుచేసారు. 2022 అక్టోబరు 21వ తేదీ సుప్రీంకోర్టు జారీచేసిన ఉత్తర్వులను అమలు చేయాలని అబ్దుల్లా తన పిటిషన్‌లోకోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వచ్చేటట్లు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఎలాంటి ఫిర్యాదులు రాకపోయినా సరే విద్వేష ప్రసంగాలపై వెంటనే స్పందించాలని సూచిం చింది. ఈ ఉత్తర్వులు అమలుకు రాక పోవడంతో కేవలం ఈ మూడు రాష్ట్రాల్లోనేకాకుండా దేశంలో ఎక్కడ ఏ ప్రాంతంలో అయినా ఈ విద్వేషప్రసంగాలపై వెంటనే చర్యలుచేపట్టాలనికోరారు.

# ప్రారంభానికి రెడీ

≫ తదితరులు వున్నారు. ఈ సందర్భంగా సచివాలయం ప్రాంగణం మొత్తం డిజిపి కలియ తిరిగారు. ఆదివారం మధ్యాహ్నం సచివాలయం ప్రారంభోత్సవం జరగనున్నందున సభా వేదిక వద్ద భద్రత గురించి డిజిపి ఆరా తీశారు. దీంతో పాటు అనంతరం నిర్వహించే సభ, వివిఐపిల ప్రవేశం, పార్కింగ్ ఏర్పాట్లు, సచివాలయంలోకి వచ్చే అధికారులు, సిబ్బంది ప్రవేశ మార్గంలో బందో బస్తు తదితర అంశాలపైనా డిజిపి సిటీ కొత్వాల్ ఆనంద్ సహా ఇతర ఉన్నతాధికారులతో చర్చించడంతో పాటు వారికి కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా చేబట్టిన నూతన సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఎక్కడా ఎలాంటి తేడా రాకుండా జాగ్రత్తలు వహించాలని డిజిపి ఆదేశించారు.

**ట్రాఫిక్ ఆంక్షలు**

నూతన సచివాలయం ప్రారంభం సందర్భంగా ఆదివారం నాడు టాంక్‌బండ్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ ట్రాఫిక్ చీఫ్ సుదీర్ బాబు శుక్రవారంఆదేశాలు జారీచేశారు. ఆదివారం తెల్ల వారు జామున నాలుగు గంటలనుంచి రాత్రి ఎనిమిది గంటలవరకు ఆంక్షలుఅమల్లో వుంటాయి.

**వాహనాల మళ్లింపు వివరాలు**

- ఖైరతాబాద్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ మార్గ్, తెలుగుతల్లి వైపు వచ్చే వాహనాలను అనుమతించరు.
- సోమాజిగూడ ఎన్టీఆర్ మార్గ్, తెలుగు తల్లి వైపు వచ్చే వాహనాలను అనుమతించరు. ఈ మార్గం గుండా వచ్చే వాహనాలను లక్‌డికాపూల్ వైపు మళ్లిస్తారు.
- చింతల్‌బస్తీ నుంచి ఖైరతాబాద్ రైల్వే గేట్ మీదుగా నెక్లెస్ రోటరీ వైపు వచ్చే వాహనాలను లక్‌డికాపూల్ వైపు మళ్లిస్తారు.
- ఇక్బాల్ మినార్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా టాంక్‌బండ్, లిబర్టీవైపువచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లైఓవర్ మీదుగా మళ్లిస్తారు.
- ట్యాంక్‌బండ్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వైపు వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.
- బిఆర్‌కె భవన్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వైపు వెళ్లే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.
- ఖైరతాబాద్ బడా గణేష్ ప్రాంతం నుంచి నెక్లెస్ రోటరీ వైపు వచ్చే వాహనాలను మీరా టాకీస్ వైపు మళ్లిస్తారు.
- ఆదివారం ఎన్టీఆర్ గార్డెన్స్, ఎన్టీఆర్ ఘాట్, నెక్లెస్‌రోడ్, లుంబినీపార్క్‌లను మూసివేస్తారు.

**ఆర్టీసీ బస్సుల మళ్లింపు...ట్రాఫిక్ రద్దీ వుండే జంక్షన్ల వివరాలు**

అఫ్జల్‌గంజ్‌నుంచి ట్యాంక్‌బండ్‌వైపు వచ్చే బస్సులు తెలుగుతల్లి ఫ్లై ఓవర్, కట్టమైసమ్మ మీదుగా మళ్లిస్తారు. కాగా నూతన సచివాలయం ప్రారంభం రోజున ఖైరతాబాద్, ఓల్డ్ సైఫాబాద్, రవీంద్ర భారతి, మింట్ కాంపౌండ్, తెలుగుతల్లి, నెక్లెస్ రోటరీ, నల్లగుట్ట, కట్ట మైసమ్మ, ట్యాంక్‌బండ్, లిబర్టి జంక్షన్ల వద్ద ట్రాఫిక్ రద్దీ ఎక్కు వగా వుండే వీలుందని పోలీసులు అంచనా వేయసాగారు.

**పాస్‌లు కలిగిన వారికి సూచనలు**

కాగా నూతన సచివాలయం ప్రారంభోత్సవానికి వచ్చే వివిఐపిలు తమకు సర్కారు ఇచ్చిన పాసులను తమ కారు ఎడమవైపు అద్దానికి అతికించాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ కోరారు. ఇదే సమయంలో ట్రాఫిక్ పోలీసులతో సహకరించాలని ఆయన కోరారు. నూతన సచివాలయం ప్రారంభోత్సవానికి వచ్చే వారంతా పోలీసుల సూచనలను పాటించాలని, అత్యవసరం అయితే ట్రాఫిక్ హెల్ప్‌లైన్ 9010203626కు ఫోన్ చేయాలని కోరారు.


శుక్రవారం న్యూఢిల్లీలో రష్యా రక్షణ మంత్రి జనరల్ సెర్గీషోయ్‌గుతో భేటీ అయిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# ప్రజలకు మరింత చేరువగా టెక్నాలజీ

## 91 ఎఫ్‌ఎం ట్రాన్స్‌మీటర్ల ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** దేశ ప్రజలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత అందుబాటులోకి తెచ్చేందుకు టెక్నాలజీని మరింత చేరువచేసే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. శుక్రవారం దేశంలోని 18 రాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో 91 ఎఫ్‌ఎం రేడియో స్టేషన్లను వర్చువల్‌గా ప్రారంభించిన అరంతరం ఆయన మాట్లాడుతూ మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్‌ప్రసారం అవుతున్నందంటే తాను రేడియోద్వారానే ప్రజలకు చేరువ కాగలుగుతున్నట్లు చెప్పారు.

## ఇంకెంతకాలం విచారణ?

≫ ర్వులు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. కాగా దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన ఎజి ప్రసాద్ ఈ కేసులో కీలకంగా వున్న ఎఫ్ఎస్ఎల్ నివేదికలు ఇంకా పోలీసులకు అందలేదని తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు ఈ కేసు విచారణ ఇంకా ఎంత కాలం చేస్తారని ప్రశ్నించింది. ఈ కేసులో టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్, కార్యద ర్శిని విచారించి వారి వాంగ్మూలం తీసుకున్నా మని సిట్‌తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.

## డైరెక్టర్‌గా అశోక్ రెడ్డి

≫ హరీష్‌రావు దగ్గర ఓఎస్‌డీగా పనిచేస్తున్నారు. అలాగే సిసిఎల్ఎ కార్యదర్శిగా బి గోపి, సిసిఎల్ఎ ప్రత్యేక అధికారిగా ఆశిష్ సంగ్వాన్ బదిలీ చేసింది. కాగా ప్రస్తుతం పనిచేస్తున్న సిసిఎల్ఎ కార్యదర్శి కె హైమావతి, సిసిఎల్ఎ ప్రత్యేక అధికారి సత్యశారదను బదిలీ చేస్తూ వారిని సాధారణ పరిపాలన శాఖకు రిపోర్టు చేయాలని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి శుక్రవారం దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేశారు.

## మే 1 నుంచి జూన్ 2 వరకు హైకోర్టుకు వేసవి సెలవులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్28:** మే1 నుంచి జూన్ 2వ తేదీ వరకు హైకోర్టుకు వేసవి సెలవులు ప్రకటించారు. అత్యవసర కేసుల విచారణకు ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేశారు. ప్రతీ గురువారం కేసుల విచారణ ప్రత్యేక కోర్టు నిర్వహించనుంది. మే 4, 11, 18, 25, జూన్1వ తేదీన ప్రత్యేక కోర్టు నిర్వహించనున్నట్లు హైకోర్టు రిజిస్ట్రార్ ప్రకటించారు.

## వారం - వర్జ్యం

29-4-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
నవమి సా.04-50; ఆశ్లేష ఉ.11-37
వర్జ్యం రా.12-53 ల 02-39
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. ఖర్చులు అధికం. సహనం అలవరచుకోండి.

**వృషభం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభాలుంటాయి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అధికంగా ఖర్చు చేస్తారు. వ్యాపారులకు లాభం.

**సింహం:** దంపతుల మధ్య సఖ్యత ఏర్పడుతుంది. మిత్రులను కలుసుకుంటారు.

**కన్య:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి. అకారణంగా చింతిస్తారు.

**తుల:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో విజయం మీదే. కళాకారులకు సన్మాన యోగం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చు లధికం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** ఆర్థికంగా సంతృప్తికరం. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**కుంభం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**మీనం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 47 నియోజకవర్గాల్లో పాదయాత్ర చేస్తా

## అనుమతి ఇవ్వండి: మాణిక్‌రావ్ థాకరేకు జగ్గారెడ్డి లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్,సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి రాష్ట్రంలో పాదయాత్ర చేసేందుకు సన్నద్ధమయ్యారు. మెదక్ నుంచి పాదయాత్ర చేస్తానని, రాష్ట్రంలో 47 నియోజకవర్గాలలో తాను పాదయాత్ర చేస్తానని, తాను పాదయాత్ర చేసేందుకు అనుమతి ఇవ్వాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణిక్‌రావు థాక్రేకు లేఖ రాసారు. వర్కింగ్ ప్రసిడెంట్ హోదాలో రాష్ట్రంలో పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా రాష్ట్రంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు తనకు అనుమతి ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో మొత్తం 47 నియోజకవర్గాలలో పాదయాత్ర చేసేందుకు అనుమతి కావాలని కోరారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, హైదరాబాద్‌లోని 15 నియోజకవర్గాలు, ఉమ్మడి రంగారెడ్డిలోని ఎనిమిది నియోజక వర్గాలు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 15 నియోజకవర్గాలలో పాదయాత్ర చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క చేయని నియోజకవర్గాలలో తాను పాదయాత్ర చేస్తానని చెబుతున్నారు. ఠాక్రే తప్పకుండా పర్మిషన్ ఇస్తారని భావిస్తున్నట్లు తెలిపారు.

# సిసోడియాకు బెయిలు తిరస్కృతి

## ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. సిసోడియా దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం తిరస్కరించింది. సిసోడియాను సిబిఐ అధికారులు మనీలాండరింగ్ కేసులో గత ఫిబ్రవరి నెల 26వ తేదీన అరెస్టు చేయడం తెలిసిందే. మార్చి తొమ్మిదవ తేదీన ఈడీ అధికారు లు మళ్లీ అరెస్టు చేయడం విదితమే. అప్పటి నుంచి సిసోడియా పలుమార్లు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నా ప్రతీసారి కోర్టు నిరాకరించసాగింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ తయారీలో సిసోడియా కీలకంగా వున్నారని ఈ సందర్భంగా ఈడీ అధికారులు కోర్టులో వాదించారు. ఈ క్రమంలోనే ఆప్ నేతలకు సౌత్ గ్రూప్ నుంచి దండిగా డబ్బులు అందాయని, ఇందులో భాగంగా సిసోడియా సాక్ష్యాలను, ఆధారాలను ధ్వంసం చేశారని ఈడీ అధికారులు వాదించారు. దీని వల్ల సర్కారు ఖజానాకు 2600 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని వారు తెలిపారు. అయి తే ఈడీ అధికారుల వాదనలను సిసోడియా తరపు న్యాయవాది ఖండించారు. ఈడీ అధికారులు కావాలని కుట్ర పన్నారని ఆయన వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న రౌస్ అ వెన్యూ కోర్టు సిసోడియా బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# విద్యలో ఉపాధి అవకాశాలుండేలా చర్యలు

## మే 1న కొత్త కోర్సులపై సాంప్రదాయక వర్సిటీల విసిలతో సమావేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2023-24 విద్యా సంవత్సరంలో డిగ్రీ స్థాయిలో కొత్తగా స్కిల్ కోర్సులను ప్రారంభించనున్న నేపథ్యంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్(సీఆర్ఐఎస్‌పీ)తో సంయుక్తంగా శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నత విద్యలో పారిశ్రామిక నైపుణ్యాలు అనే అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి అధ్యక్షతన వర్క్‌షాప్ జరిగింది. సమావేశంలో విద్య శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, విశ్రాంత ఐఏఎస్‌లు ఆర్ సుబ్రమణ్యం, వివిఎస్ఎస్ సుబ్బా రావు, ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్ తోపాటు 8 సంస్థలకు చెందిన సీఈవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్య శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ ఇప్పటి వరకు పీజీ కోర్సును చేసిన వారే ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే వారని కానీ ఇప్పుడు యూజీ కోర్సులు పూర్తి చేసిన తరువాత పీజీ కోర్సులకు కూడా విదేశాలకు వెళుతున్నారని చెప్పా రు. విద్య పూరి కాకముందే ఉపాధి లభించేలా కోర్సులను రూపొందించాల్సిన అవ సరం ఉంద న్నారు. అ లాం టి కోర్సుల రూప కల్పనకు రాష్ట్ర ప్రభు త్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి రాష్ట్రంలో డిగ్రీ స్థాయి లోనే స్కిల్ కోర్సులను ప్రవేశపెట్టాలని భావిస్తున్నట్టు తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం

**ఫారం VII (పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)**

గెజిట్ నెం.14/2023 తేది: 29.03.2023

నెం. జి/1026/2022 తేది: 29.03.2023

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1)ను అనుసరించి)

తెలంగాణ ప్రభుత్వానికి/మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం/D-09 ఘణపూర్ బ్రాంచ్ కెనాల్ K.M. 0.000 to KM 0.500 కెనాల్ కొరకు భూమి ఎకరములు 4-00 గుంటలు వనపర్తి జిల్లాలో ఘణపూర్ మండలంలో గల సాపూర్ గ్రామము పరిమితిలో అవసర నిమిత్తం సేకరించినైనది.

పైన పేర్కొన్న ప్రాజెక్టు కోసం వనపర్తి జిల్లా ఘణపూర్ మండలంలో గల సాపూర్ గ్రామము మరియు ప్రామాణిక కొలత కంటే తక్కువ (ఎకరములు 4-00 గుంటలు) కొలిచే డివిజన్ భూమి, దీని వివరాల వివరణ ఈ క్రింది నమూనాలో కోసం ప్రతిపాదించబడినట్లు తెలియజేయబడింది.

షెడ్యూల్

| క్ర. సం. | సర్వే నెం. | పట్టా వర్గీకరణం | భూ వర్గీకరణం | భూసేకరణ క్రింద తీసుకోబడిన విస్తీర్ణం | పట్టాదారు పేరు/ అనుభవదారు పేరు | సరిహద్దులు ఉ | ద | తూ | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | 18 | పట్టా | మెట్ట | 0-13 | వాకిటి అంజనేయులు తండ్రి : వెంకటయ్య | | | | |
| 2 | 18 | పట్టా | మెట్ట | 0-09 | వాకిటి రాములు తండ్రి : వెంకటయ్య | 19 | 144 | 20 | 17 |
| 3 | 18 | పట్టా | మెట్ట | 0-14 1/2 | కేతవాత్ జిమిని భర్త : జగ్గియా | | | | |
| 4 | 18 | పట్టా | మెట్ట | 0-12 1/2 | బోయ సవారయ్య తండ్రి: జమ్మయ్య | | | | |
| 5 | 18 | పట్టా | మెట్ట | 0-23 | ముడావత్ కృష్ణ తండ్రి: గోప్య | | | | |
| 6 | 18 | పట్టా | మెట్ట | 0-20 | వాకిటి రాములు తండ్రి : మాసన్న | 19 | 144 | 20 | 17 |
| 7 | 18 | పట్టా | మెట్ట | 0-01 | కేతవాత్ సాలి భర్త : వాలియ | 19 | 144 | 20 | 17 |
| 8 | 18 | పట్టా | మెట్ట | 0-18 | రోడ్డు | 19 | 144 | 20 | 17 |
| 9 | 17 | పట్టా | మెట్ట | 0-07 | కేతవాత్ సాలి భర్త : వాలియ | 16 | 149 | 18 | 12 |
| 10 | 17 | పట్టా | మెట్ట | 0-15 | ఇస్లావత్ మోతి భర్త : శంకర్ | 16 | 149 | 18 | 12 |
| 11 | 17 | పట్టా | మెట్ట | 0-23 | కేతవాత్ వాల్యా తండ్రి : లచ్యా | 16 | 149 | 18 | 12 |
| 12 | 17 | పట్టా | మెట్ట | 0-02 | ఇస్లావత్ పుల్యా తండ్రి : సోమ్లా | 16 | 149 | 18 | 12 |
| 13 | 17 | పట్టా | మెట్ట | 0-02 | ఇస్లావత్ రెడ్యా తండ్రి : పుల్యా | 16 | 149 | 18 | 12 |
| | | | మొత్తం | 4-00 | | | | | |

| చెట్లు సర్వే నెం. | చెట్ల వివరములు | చెట్ల సంఖ్య | నిర్మాణములు సర్వే నెంబర్లు | వర్గము | విస్తీర్ణం |
|---|---|---|---|---|---|
| - | - | - | - | - | - |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

భూసేకరణ చట్టం 30/2013 సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 120 (జి.ఏ & ఎల్.ఎ) రెవిన్యూ శాఖ తెలంగాణ రాష్ట్రము తేది: 30.06.2016 ప్రకారం ఇండ్లు మరియు భూసేకరణ వలన నిర్వాసితులు కాబడిన కుటుంబాలకు పునరావాసము మరియు వారిని యథాస్థితికి తీసుకరావడానికి వారికి లబ్ది చేకూర్చడం జరుగుతుంది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూమిలలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టుకు నిర్మాణములకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ భీమా ప్రాజెక్ట్, ఆర్.ఎల్.ఐ.ఎస్.పి-2 పెబ్బేర్ గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, (భూ.సే.) ఆర్.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-2, పెబ్బేరు | సం/-సంయుక్త కలెక్టర్, వనపర్తి | సం/-జిల్లా కలెక్టరు వనపర్తి

DIPR R.O.NO: 115/LA/PP/Advt/Pub/2023-24



తెలంగాణ ప్రభుత్వం

**నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ**

**టెండరు ప్రకటన**

యాదాద్రి భువనగిరి జిల్లా బి.పోచంపల్లి మండల పరిధిలోని అలీనగర్ ఆయకట్టు పెద్దగూడెం గ్రామంనకు సంబంధించిన రూ.3.94 లక్షల విలువగల షట్టర్ల ఏర్పాటు పనులకు టెండర్ నోటీస్ నెం. 01/EE/ID.9/BNGR/2023-24, తేదీ: 27.04.2023 ద్వారా "G.O.59 ప్రకారం కేవలం SC వర్గము కాంట్రాక్టర్ల నుండి టెండర్ ఆహ్వానించడం జరిగినది. మిగితా వివరముల కొరకు www.tender.telangana.gov.in వెబ్‌సైటు నందు తేదీ: 01.05.2023 నుండి 3.00PM చూడగలరు.

సం/-.కార్యనిర్వాహక అభియంత, ఇరిగేషన్ డివిజన్ నెం.9, భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా.

DIPR.No.922-PP/CL/Advt/1/2023-24 తేదీ: 28.04.2023


# ఐపిఎల్ క్రికెట్‌పై జోరుగా బెట్టింగ్

- నలుగురు అరెస్టు.. పరారీలో ముగ్గురు
- 48 లక్షల విలువైన నగదు, కారు, లాప్‌టాప్‌లు,11 ఫోన్లు స్వాధీనం

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** నగరంలో నిర్వహించిన ఐపిఎల్ క్రికెట్‌పై పెద్దఎత్తున బెట్టింగ్‌లకు పాల్పడుతున్న నలుగురు యువకులను అదుపులోకి తీసుని వారివద్దనుండి సుమారు రు.లు.48లక్షల విలువైన నగదు, కారు, ఫోన్లు, లాప్‌టాప్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. షాపూర్‌నగర్‌లోని బాలానగర్ పోలీసు డిప్యుటీ కమిషనర్ కార్యాలయంలో డిసిపి శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నగరంలో ఇటీవల జరిగిన రాజస్థాన్ రాయల్స్, చెన్నయ్ సూపర్‌కింగ్స్ జట్లమధ్య క్రికెట్ నిర్వహించారు. ఇదేఅదనుగా భావించిన క్రికెట్ క్రీడాకారుల బలహీనతలను ఆసరాగా చేసుకునేందుకు ఏడుగురు యువకులు టీమ్‌గా ఏర్పడి బెట్టింగ్‌లకు పాల్పడ్డారు. ఆన్‌లైన్‌ద్వారా క్రికెట్ అభిమానులను ఒకకేంద్రంగా చేర్చి బెట్టింగ్‌లకు పాల్పడ్డారు. కూకట్‌పల్లి లోని క్రీతి మెన్షన్ అపార్ట్‌మెంట్ కేంద్రంగా చేసుకుని బెట్టింగ్‌ను పెద్దఎత్తున చేపట్టారు.

దీనిలో భాగంగా ఆపార్ట్‌మెంట్‌లో లైవ్‌బోర్డ్సు, రోటర్లు, ప్రింటర్లతో పాటు బెట్టింగ్‌కు సంబందించిన అన్ని ఏర్పాట్లను వారు నిర్వహించారు. మాదాపూర్ పోలీసు స్పెషల్ ఆపరేషన్‌టీమ్(ఎస్ఒటి) తోపాటు కూకట్‌పల్లి పోలీసు బృందాలు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటుచేసి ఈ ఐపిఎల్ క్రికెట్‌బెట్టింగ్‌టీమ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరివద్ద నుండి క్రికెట్ బెట్టింగ్‌లో ప్రధాన సబ్ బుక్కీగా వ్యవహరించిన హెచ్‌ఎంటి శాతవాహన నగర్ క్రిటి అపార్ట్‌మెంట్‌కు చెందిన కొండవీటి సురేంద్ర(27), బోర్డు ఆపరేటర్‌గా వ్యవహారిం చిన మక్కెన లక్ష్మణ్(24), లాప్‌టాప్ ఆపరేటం ొగా వ్యవహరించిన శేషగిరి రవిబాబు(36), ఆపరేటర్‌గా వ్యవహరించిన గుమ్మడిదల ఆంజనేయులు(46)లను అరెస్టుచేసి వారివద్ద నుండి రు.లు.30లక్షల ఆరువేల నగదుతోపాటు ఒక కారు, మూడు లాప్‌టాప్‌లు, 11 ఫోన్లను స్వాదీనం చేసుకున్నట్లు బాలానగర్ పోలీసు డిప్యుటీ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ప్రత్యేకశ్రద్ధ వహించిన కూకట్‌పల్లి సహాయ పోలీసు కమిషనర్ చంద్రశేఖర్‌తోపాటు ఎస్ఒటి మాదాపూర్, కూకట్‌పల్లి పోలీసులను డిసిపి శ్రీనివాసరావు అభినందించారు.



బెట్టింగ్‌రాయుళ్ల నుంచి స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు

### బెట్టింగ్‌ల డొక్కివరంపై టాస్క్‌ఫోర్స్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడులో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ స్థావరంపై శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి రూ.4,50,000 నగదు, 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ సీఐ నరేష్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇరుకోడు గ్రామంలో కొంత మంది వ్యక్తులు కలిసి ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నారని వచ్చిన నమ్మదిగిన సమాచారం మేరకు దాడి చేసినట్లు తెలిపారు. దాడిలో రూ.4,50,000 నగదు, 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

మెదక్ జిల్లా తూప్రాన్ దేవాత సాయితేజ, ఇరుకోడుకు చెందిన గౌరిశెట్టి వెంకటేష్, చిట్యాల అజయ్‌కుమార్, సిద్దిపేట ముర్షద్‌గడ్డకు చెందిన మహ్మద్ అజాస్, మహమ్మద్ ఇమ్రాన్, గాడిచెర్లపల్లికి చెందిన చిలువేరి వెంకటేష్ ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా గుర్రజకోట పరుశరాంగౌడ్, మారెడ్డి సాయిచందర్‌లు పరారీలో ఉన్నారని తెలిపారు. సీఐ నరేష్ మాట్లాడుతూ గ్రామాలలోని ఫామ్ హౌస్‌లు, ఇళ్లల్లో ఐపీఎల్ బెట్టింగ్, పేకాట, బహిరంగ ప్రదేశాలో జూదం ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే వెంటనే డయల్ 100, పోలీసే కమిషనరేట్ 8712667100 ద్వారా పోలీసులు సమాచారం అందించాలన్నారు. ఐపీఎల్ బెట్టింగ్, పేకాట, జూదం లాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమా లకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరిం చారు.కాగా బెట్టింగ్ దారుల నుంచి స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు, నిందితులను సిద్దిపేట రూరల్ పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ తెలిపారు.

## నూట యాభై కోట్ల జనాభా

# అనుసంధాన యత్నమే ఎఫ్‌ఎంల ఏర్పాటు

- 100 వాట్ల ఎఫ్‌ఎం ట్రాన్స్‌మీటర్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

**పెద్దపల్లి జిల్లా బ్యూరో/ గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఉన్న వైవిధ్య భరితమైన సంస్కృతులను, అపారమైన మేధో సంపదను, సాంకేతిక ప్రగతితో నూట యాభై కోట్ల జనాభాను అనుసంధానించే ప్రయత్నంలో భాగమే ఎఫ్‌ఎం ఏర్పాటు అని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ అందుబాటులోకి తేవడం తమ లక్ష్యమని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు.



శుక్రవారం రామగుండంలోని ఆల్ ఇండియా రేడియో కార్యాలయంలో ఏర్పాటు చేసిన 100 వాట్ల ఎఫ్‌ఎం ట్రాన్స్ మీటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారా యణ పాల్గొనగా, దేశ ప్రధాన మంత్రి న్యూ ఢిల్లీ నుంచి వర్చువల్ విధానంలో ఎఫ్‌ఎం ట్రాన్స్మిటర్‌ను ప్రారంభించారు. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమం కేంద్ర సమాచార ప్రసార శాఖ మాత్యులు అనురాగ్ సింగ్ ఠాకూర్ ప్రారంభ ఉపన్యాసంతో ప్రారంభమైంది.

రేడియోతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, రేడియోలో త్వరలో 100 మన్‌కీ బాత్ పూర్తి చేయబోతున్నానని, మన్‌కీ బాత్ కార్యక్రమం ద్వారా దేశంలో వివిధ అంశాలపై తన అభిప్రాయాలను ప్రజలతో పంచుకోవడం జరిగిందని సిఎం తెలిపారు. మన్ కి బాత్ కార్యక్రమం ద్వారా దేశంలో విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, స్వచ్ఛ భారత్ అభియాన్, బేటీ పడావో, బేటీ బచావో, హర్ ఘర్ తిరంగా వంటి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు రేడియో, మన్ కీ బాత్ చాలా కీలక పాత్ర పోషించిందని ప్రధాని తెలిపారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ రేడియో కార్యక్రమాలు మారుమూల ప్రాంతాల శ్రోతలకు కూడా చేర్చాలని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, ప్రసార భారతి వారు దేశ వ్యాప్తంగా 100 వాట్ల సామర్థ్యం గల 91 ఎఫ్‌ఎం ట్రాన్స్మిటర్‌లను ప్రారంభించిందని, మన తెలంగాణ రాష్ట్రంలో 4 రిలే కేంద్రాలు ఉన్నాయని అన్నారు. రామగుండం పరిసర ప్రాంతంలో గల దాదాపు 20 కిలోమీటర్ల పరిధిలో శ్రోతలు ఎఫ్‌ఎం బాండ్ 100.1 మెగా హెర్జ్ మీటర్లపై రిలే అయ్యే ప్రసారాలను స్పష్టంగా వినే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నూతన రేడియో రిలే కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా సిబ్బందికి, అధికారులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కమీషనర్ బి.సుమన్ రావు, మాజీ మ్మెల్యే సోమారపు సత్యనారాయణ, కార్పొరేటర్ కొలిపాక సుజాత, ఆకాశవాణి డైరెక్టర్ మణి మంజరీ దేవి, సిబ్బంది శ్రీనివాస్, రమణారెడ్డి, శివ శంకర్, నరేష్, రమణ, సోమయ్య, అనిల్, ప్రజాప్రతినిధులున్నారు.

# సుప్రీంకోర్టు ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తోన్న హైకోర్టు


## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం తెలంగాణ హైకోర్టు నిర్లక్ష్యం చేయడం విచారకరమని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి బాబాయ్ వైఎస్ వివేకానంద హ్యత కేసు విషయంలో ప్రధాన నిందితుడుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్‌రెడ్డి బెయిలుపై శుక్రవారం విచారణ జరగాల్సి ఉందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ హైకోర్టు గతం నుంచి సాగదీస్తున్న క్రమంలో మరోసారి జూన్‌కు వాయిదా వేయడంపై నారాయణ విచారం వ్యక్తం చేశారు. ఈ కేసు ఢిల్లీ వరకు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో వివేకానంద హత్య కేసు త్వరగా పూర్తి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశలు ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ హైకోర్టు వారం రోజులుగా సాగదీస్తూ మరోసారి వాయిదా వేయడం ప్రజానీకానికి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. అత్యున్నత న్యాయస్థానాలు కూడా మసి పూసుకోవడం ప్రజాస్వామ్యానికి నష్టం వాటిల్లుతుందన్నారు. న్యాయస్థానాలు ఈ కేసును సీరియస్‌గా తీసుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# ప్రపంచంలోనే హైదరాబాద్‌కు అగ్రస్థానం

## మంత్రి మల్లారెడ్డి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మేర్పడిన తర్వాత ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దేశంలోనే నంబర్ వన్ తీర్చిదిద్దుతున్నారని, పరిశ్రమ లు, కర్మాగారాలను ఆధునికపరుస్తూ కార్మికుల ఉపాధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, రానున్న రోజుల్లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రపంచంలోనే నంబర్ వన్ బిజినెస్ ప్లేస్ రూపొందు తుందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తెలంగాణ, నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ తెలంగాణ చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వైభవంగా జరిగిన వరల్డ్ వే ఫర్ సేఫ్టా అండ్ హెల్త్ ఎట్ వర్క్ (ప్రపంచ భద్రత ఆరోగ్య దినోత్స వం) కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి లేబర్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఫ్యాక్టరీస్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ రాజగోపాల్‌రావు, అధికారులు



సభలో ప్రసంగిస్తున్న మంత్రి మల్లారెడ్డి, రాజగోపాల్‌రావు, సదానందగౌడ్, శశికుమార్, పిఎస్.రెడ్డి తదితరులు

సదానందంగౌడ్, శశికుమార్, పి.ఎస్.రెడ్డి తదితరు లతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి ప్రపంచ భద్రత ఆరోగ్య దినోత్స వాన్ని లాంఛనంగా ప్రారం భించి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి తనదైన శైలిలో హావభా వాలను ప్రదర్శనతో విచ్చేసిన అశేష ప్రేక్షకులను ఆహ్లాదపరుస్తూ పరిశ్రమలు, కర్మాగారాలు ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, క్రమశిక్ష ణతో బాధ్యతాయుతంగా పనిచేస్తూ ముందుకెళితే విజయం తథ్యమని, ఇదే సమయంలో కార్మికుల భద్రత, ఆరోగ్యం చాలా ముఖ్యమనిసూచించారు. ఇటీవల కొందరు అధికారులు కర్మాగారాలను తూతు మంత్రంగా నామమాత్ర తనిఖీలు చేస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నా నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని మండిపడుతూ, అలాంటి వారిని ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. ఈ సందర్భంగా కర్మాగారాల్లో కార్మికుల ఆరోగ్య, భద్రత ప్రాధాన్యతను తెలియజేస్తూ జరిగిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు సందేశాత్మకంగా అందరినీ ఎంతగానో ఆకట్టుకొని ఆలోచింపజేశాయి.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం పబ్లిక్ నోటీసు**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ ఆఫీస్: ముంబై - పూణే రోడ్, అకుర్ది, పూణే – 411035**

**సంబంధిత ఋణగ్రహీతలకు మరియు సాధారణ పజలకు BFL ద్వారా తెలియజేయబడునది ఏమనగా, పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఋణం తీర్చవలసిన సమయానికి ఋణగ్రహీతలు ఆ ఋణానికి సంబంధించి తీర్చవలసిన ఋణాన్ని తీర్చకపోవడం వల్ల లేదా అవసరమైన మార్జిన్ అందించాలేకపోవడం వల్ల ఋణం తీసుకొనే సమయంలో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు "యథాతథంగా" వేలం వేయబడతాయి. బిడ్డర్‌లు ఈ కింది నిబంధనలకు కట్టుబడి ఉండాలని అభ్యర్థిస్తున్నాము:**

(a) ఈ పబ్లిక్ నోటీసు (లోన్, ఆభరణాలు, స్థూల బరువు, స్థలం, వేలం తేదీ) యొక్క పూర్తి వివరాలను యాక్సెస్ చేయడానికి ఈ పక్కన ఉన్న QR కోడ్‌ను స్కాన్ చేయండి

(b) ఈ పబ్లిక్ వేలానికి సంబంధించిన పూర్తి బిడ్డర్ నిబంధనలను, షరతులను ("T&CS") చదవడానికి, ఈ వెబ్‌లింక్‌ను యాక్సెస్ చేయండి - https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf;

(c) షరతులను అర్థం చేసుకోవడానికి వేలం తేదీకి ముందు లేదా ముందు ఫ్రండ్ ట్రాన్స్‌ఫర్ (NEFT/RTGS) ద్వారా 25,000/- ఆర్నెస్ట్ మనీ డిపాజిట్ పంపించాలి.

(d) ఉదయం 10 గంటలకు వేలం జరిగే వేదిక వద్ద స్వయంగా హాజరు కావాలి;

(e) వేలం జరిగే వేదిక వద్దకు చెల్లుబాటయ్యే ఐడి కార్డ్ లేదా పాన్ కార్డ్ తీసుకువెళ్ళాలి

నన్ను స్కాన్ చేయండి

**వేలం జరిగే వేదిక మరియు తేదీలో ఏదైనా మార్పు ఉంటే, వేలం క్రేందంలో తెలుస్తుంది. పైన పేర్కొన్న నిబంధనలకు మీ బిడ్ సమర్పణ డీమ్డ్ యాక్సెప్టెన్స్ గా పరిగణించబడుతుంది. పబ్లిక్ వేలం విక్రయాన్ని నిలిపివేసినా లేదా రద్దు చేసిన సందర్భంలో, BFL మే, ఋణగ్రహీత (లు) అక్కడే ఉన్న సందర్భంలో కూడా ఆభరణాలను వేలం ద్వారా విక్రయించే హక్కును కలిగి ఉంటుంది. ఏవైనా విచారణల కోసం, మీరు ఈ ఇమెయిల్ ID వద్ద మమ్మల్ని సంప్రదించవచ్చు – gold.auction@bajajfinserv.in**

ఆదిలాబాద్ (17-05-23): PV97GOL4177523, 4022966, 4114670, 3921388, 3915239, 4013726, 4090124, 4028535, 4044827, 4044754, 4039785, 3830210, 4022498, 3897595, 4031060, 4039545 ఆర్మూర్ GI (17-05-23): PB56GOL4135997, 4007592, 4123376, 4170951, 4068666, 3941537, 3941468 బాన్సువాడ (18-05-23): P55MGOL4096152, 4009580 భద్రాచలం (18-05-23): PX73GOL4037715 భోధన్ (18-05-23): P90HGOL4153617, 4193949, 4014257, 3831774, 4050999, 4037829, 4081677, 4043735, 4152799, 4047062, 4053032, 4044088, 4027711, 4007110, 4177313, 4187416, 4022463, 4185265, 4143701, 4171105, 4054302, 4114130, 4021904, 4059867, 4030812, 4007755 భోంగీర్ (18-05-23): P93HGOL4038915, 4143611, 4120750, 4043491, 4043030, 4010346 భూపాలపల్లి (18-05-23): PZ34GOL4055868, 4044508, 3964409 చౌటుప్పల్ (18-05-23): P56MGOL4193399, 4095250, 4051380, 4040178, 4128949, 4112600, 4144528 గద్వాల్ (18-05-23): P4J7GOL4138887, 3991257, 4028944, 4170634, 4052685 గజ్వేల్ (18-05-23): P99CGOL4151839, 4138643, 4038785, 3913290, 4104787, 3839827, 4027646 Haliya (18-05-23): P96UGOL4027598, 4044805, 4161448, 4021317, 4071168, 4159335, 4193413, 4159070, 4173830, 4152094, 4044413 ఇబ్రహీంపట్నం (18-05-23): P19WGOL4063135, 4060092, 4088006, 4051181 జగిత్యాల్ (18-05-23): PU61GOL3863250, 4070787, 4052292, 4003020 జనగాం (18-05-23): PZ29GOL4044842, 4078875 కాగజ్‌నగర్ (18-05-23): P71MGOL3830496, 4113859, 3854770, 4187591 కామారెడ్డి GL (19-05-23): P86QGOL4180792, 3863703, 4021105, 3870691, 4028865, 4068698, 4068769, 4068874, 4103371, 3906638, 4121282, 4129606, 4006628, 4135952, 4052374, 4098661, 4179425, 4080879, 4179364, 3927896, 4060351, 4028166, 4069702, 4046175, 4172837, 4083132, 4146771, 4051197, 4153572, 4082414, 4030740, 4180267, 4079554, 4053176, 4053119, 3900633, 4044990, 3833597, 4154146, 4136511, 4095271, 3963965, 4159233, 4010929, 4060367, 4087715, 3916416, 4136707, 4172272, 4091172, 4091305, 3921498, 3921262 కరీంనగర్ (19-05-23): P565GOL4111821, 4089268, 4187466, 4078289, 4079118 ఖమ్మం (19-05-23): P546GOL4016468, 4060756, 3899021, 4192802, 3941370, 4165384, 4086994, 4102787, 4088771, 3935807, 4036456, 4159197, 4082437, 4185884, 4087588, 4087118, 4088564, 4169865, 4086607, 4096426, 4169252, 4052314, 3913069, 4095632, 4060146, 4121231, 4087462, 4102748, 4185484 ఖమ్మం GI (19-05-23): PB54GOL4079825, 4095399, 4111903, 4007069, 4099259 కోరుట్ల (19-05-23): PV44GOL3830975 కోతగూడెం (19-05-23): P7B6GOL3941310, 4090751, 4027869, 4037622, 4060321, 4186354 మధిరా (19-05-23): P6K8GOL4097199, 3863769 మహబూబ్‌నగర్ (19-05-23): P551GOL4052043 మంచేరియాల్ (19-05-23): P544GOL4030902, 4096861, 4177515 మనుగురు (19-05-23): P21QGOL3901444, 4071572, 4089965, 4124597, 4095871 మెదక్ TL (19-05-23): P92HGOL4096339, 4096379, 4061517, 4102464, 4178333, 4088785, 4014111, 4129434 మిర్యాలగూడ (19-05-23): P7B7GOL4060355, 4062528, 4080329, 4104589 నాగర్‌కర్నూల్ (19-05-23): P21DGOL3943234, 3943122, 3956857, 4047473, 4103198, 3929511, 3993226, 4169574, 4096732, 4044995, 4121879, 4045196, 4087614, 4030675 నల్గొండ (19-05-23): P558GOL4105597, 4037525, 4112050, 4044530, 4002394, 4098520, 4014108, 4043824 నర్సంపేట (20-05-23): P23DGOL4153049, 4046913, 3953804, 4089195, 3942253, 3990546, 4147360, 4145723 నిర్మల్ (20-05-23): PU60GOL4080391, 4169746, 4027871, 4059776, 4047264, 4114805, 4096713 నిజామాబాద్ (20-05-23): P561GOL4080473, 4082477, 4154880, 4095804, 4079198, 4128504, 4062560, 4046272, 4154338, 3867343, 4028907, 4098177, 4177525, 4014155, 4184897 నిజామాబాద్ GL (20-05-23): PB94GOL4010986, 4067864, 4169149, 4053062, 4006458, 4129436, 4068258 పటాన్చెరు (20-05-23): PY29GOL4177199, 4088170, 4173203 పెద్దపల్లి (20-05-23): PZ33GOL4160082, 3882774, 4043675, 4146712, 4079495, 4063534, 4098703, 4028076, 4001074, 4090347 రామగుండం (20-05-23): P6W4GOL4038680, 4052224, 4170131, 3913627, 4036083, 4054124, 4129569, 3876779, 4114693, 4160574, 3907316, 4121022 సదాశివపేట (20-05-23): P91HGOL4060099, 4124589, 4052338, 4022836, 4044160, 4123711, 4160976, 4022238, 4169470, 4052749, 3963666 సహద్‌నగర్ (20-05-23): P22DGOL4053358, 4122338, 4032505, 4124611, 4144593, 3914075, 4120987 సంగారెడ్డి (20-05-23): P4D3GOL4186812, 4020455, 4122099, 3925924, 3958703, 3966889, 4143297, 3905685, 3974337, 4185807, 4096132, 4023105, 3831599, 4132385, 4097568, 4000432, 4039025, 4097405, 4067871, 4029407, 4002886, 3876703 సత్తుపల్లి (20-05-23): P94HGOL4082875, 3889560, 3974253, 4177772, 4079217, 4146480, 3901391, 4080363, 4080268, 4194042, 4171487, 4124935, 4123895, 4051792, 3889495, 4052997, 3839009, 3964410, 4023666, 4023730, 3722438, 3907028, 3902605, 3868921, 3902366, 3902276, 3925799, 3914908, 3901206, 3901000, 3900935, 3897275, 3903205, 3855395, 3898784 శంషాబాద్ (20-05-23): PY30GOL3837895, 4104553, 4063224, 4013784, 4021809, 4124278, 4105113 సిద్దిపేట (20-05-23): PU57GOL4060817, 3888222, 3941231, 4159373, 4010321, 3952425 వనపర్తి (22-05-23): PU55GOL4044303, 4136618, 4069201, 4151380 వరంగల్ (22-05-23): P592GOL4009144, 4044407, 4124578, 4102888, 4173014, 4052272, 4136597, 4143792, 4143798, 4021456 వరంగల్ GL (22-05-23): P04IGOL4132353, 4103995, 4103777, 4104087, 4136442, 4080298, 4146342, 4191743, 4032912, 3928455, 4112365 వరంగల్ GI Two (22-05-23): PB55GOL3938459, 4145095 యెల్లందు (22-05-23): P20QGOL4178550, 4010396

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

వార్త

పుస్తకాల కన్నా ప్రకృతి ఎక్కువ విషయాలను నేర్పుతుంది.

-జార్జి బెర్నార్డ్ షా

# ఆరోగ్యాన్ని కాటువేస్తున్న కల్తీపాలు!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగునీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసి పిల్లల నుండి వృద్ధులవరకు సేవించే పాలల్లోకల్తీ. అదీఇది అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగామారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లోకల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్న, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి కల్తీకి అవినాభావ సంబంధంఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలోకల్తీ జరుగుతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలున్నాయి. ఆ చట్టాలను అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ నిరోధించలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కల్తీ మానవజీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటిరసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను అమ్ముతున్నారు. అసలు స్వచ్ఛమైనపాలు లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాలకల్తీ ప్రజారోగ్యానికి సవాల్‌గా పరిణమిస్తున్నది. అయితే ప్రపంచ దేశాల్లో అక్కడక్కడ పాలల్లో కల్తీ బయటపడితే పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. చేసినవారిపై తిరుగులేని శిక్షలు వేస్తున్నారు. ప్రపంచ పాలవ్యాపారాన్నే శాసించే న్యూజిలాండ్ దేశపు ప్రధాన కంపెనీ విక్రయించే పాలపొడిలో గతంలో ఒకసారి డిసెండ్‌మైండ్ (డీసీడీ) అనే రసాయనికం కన్పించడంతో నివ్వెరపోయారు. ఆ దేశ ప్రభుత్వం ఆగమేఘాల మీద నష్టనివారణ చర్యలు తీసుకొని కొంతమేరకు నియంత్రించగలిగింది. భారతదేశానికి సంబంధించి ఎన్నోసార్లు కల్తీ పాలు బయటపడినా నిర్దిష్టమైన చర్యలులేవనే చెప్పొచ్చు. ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించేపాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహారభద్రత ప్రమాణ మండలి ఏనాడోవెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలునిర్వహిస్తే అధికశాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై ఏం చేస్తున్నారని పాలకులను నిగ్గుతీసి అడిగింది. ఈ దుర్ఘాతాలను నిలువరించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటిచర్యలు తీసుకుంటున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుసుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు కూడాఉన్నాయి. వాస్తవంగా చూస్తే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుతం లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ముప్పైశాతంపైగా లోటు ఉన్నట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేసేందుకు కల్తీపాలను మార్కెట్లోకి తెస్తున్నారు. ముఖ్యంగా హోటళ్లలో విక్రయించే పన్నీర్‌బటర్ మసాలా వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే భారీ ఎత్తున కల్తీపాలను కనుగొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కల్తీచేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు అధికారులకు చిక్కారు. ఒకపాల వ్యాపారిపై ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేస్తున్న కృత్రిమ పాలను కనుగొన్నారు. ఇక గ్రామాల నుంచి వచ్చేపాల అమ్మకందారులు ఎక్కడ పడితే అక్కడ ఏ నీళ్లఅంటే ఆ నీళ్ల పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంతటి ప్రభావం చూపుతుందో గుర్తించడం లేదు. పాలఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక అధికశాతం మంది రైతులు ఆ పాడిపశువులనుఅమ్ముకున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఎలా ఉందంటే గతంలో గ్రామాల నుంచి నగరాలకు పాలు వచ్చేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నగరాల నుంచే గ్రామాలకు ప్యాకెట్ పాలు వెళ్తున్నాయంటే పాల ఉత్పత్తి ఎంతగా పడిపోయిందో అర్థం చేసుకోవచ్చు. పాడిపశువుల నిర్వహణ ఆర్థికభారంగా మారి వాటిని వదిలించుకునే రైతులసంఖ్య పెరిగిపోతున్నది. గ్రామాల్లోని చిన్నపాటి డెయిరీలు మూతవేసే బాట పడుతున్నాయి. ఖర్చులకు తగినట్లుగా పాలధరగిట్టుబాటు కావడం లేదని రైతులు వాపోతున్నారు. పెద్ద డెయిరీల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఒకనాడుఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దేశవ్యాప్తంగా పేరున్న విజయ్‌డెయిరీ ఇప్పుడు ఏదో నామమాత్రంగా నడుస్తూ ఉనికిని కాపాడుకుంటున్నది. ఇప్పటికైనా పాలకులు పాడిరైతుల విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొని పాడిపరిశ్రమఅభివృద్ధికిచేయూతనివ్వాలి. ఇందులో నిర్లక్ష్యం చేస్తే ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం మరింత పెరిగి కల్తీ సామ్రాట్లు విజృంభించి ప్రజారోగ్యాన్ని కాటువేసే ప్రమాదముంది.

> అభివృద్ధి అస్థిరమైనది. ఒక సమస్యకు దొరికిన పరిష్కారం మరో సమస్యను మన ముందుకు తెస్తుంది.



మార్టిన్ లూథర్ కింగ్

> ప్రతి జీవరాశి తన ఆదాయానికి మించి జీవించాలన్న విశ్వవ్యాప్తమైన అంతర్గత తపనే ప్రగతికి మూలం.



శామ్యూల్ బట్లర్

## ప్రజావాక్కు

### అన్నదాతలను ఆదుకోవాలి

రాష్ట్రంలో మంగళవారం రాత్రి కురిసిన కుంభవృష్టి వర్షంతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల్లో కొన్ని వేల క్వింటాళ్ల ధాన్యం తడిసి ముద్దయింది. కల్లాల్లోని ధాన్యం వాన నీటిలో కొట్టుకుపోయింది. ఈఅకాల వర్షం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. కూరగాయలు, పండ్లు, తదితర పంటల కర్షకులకు వడగండ్ల వాన కన్నీటిని మిగిల్చింది. దాదాపు లక్షల ఎకరాల్లో నష్టంజరిగింది. ఇలాంటి తరుణంలో అన్నదాతకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కేటిఆర్ భరోసా ఇచ్చారు. నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ. 10వేల ఆర్థిక సాయం అందిస్తామని రైతులను మంత్రి హరీశ్‌రావు ఓదార్చారు. సర్కారు ఇచ్చిన మాట ప్రకారం నష్టపోయిన ప్రతి రైతుకు ఆర్థిక సాయం సరైన సమయంలో అందించాలి. పరిహారంతక్షణం వారిఖాతాల్లో జమయ్యేలా లేదా చేతికి అందేలా వ్యవసాయశాఖ చర్యలు తీసుకోవాలి. ఇందులో సర్వేలో పేరుతో జాప్యం జరగకుండా చూడాలి. ఏదేమైనా ప్రపంచానికి అన్నం పెట్టే అన్నదాతను ఆదుకొని ఆదరించాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేయాలి

ఉద్యోగులు, పింఛనుదారులు, పాత్రికేయుల ఆరోగ్య పథకాన్ని ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రత్యేక ట్రస్టులేకపోవడం వల్ల పర్యవేక్షణ లోపిస్తోంది. నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. తాము ఒక శాతం వరకూ వాటా చెల్లిస్తామనిచాన్నాళ్లుగా ఉద్యోగస్తులు ప్రభుత్వానికి విన్నవిస్తూ వస్తున్నారు. తాజా బడ్జెట్‌లో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ట్రస్టు నెలకొల్పాలని నిర్ణయించినట్లు తెలంగాణప్రభుత్వంప్రకటించింది. ఇందులో ఉద్యోగులను భాగస్వాములను చేసి విధి విధానాలను వెంటనే ఖరారు చేయాలి. అన్ని వ్యాధులకు నగదు రహిత చికిత్స వెంటనే అందించాలి.

- బాలాజీ, హనుమకొండ

### జనగణన సర్వే నిర్వహించాలి

దేశంలోబిసి జనగణన సర్వేనిర్వహించాలి. ఎవరికుల జనాభాలెక్కల ప్రకారం వారు హక్కులు పొందటమే ప్రజాస్వామి క సామాజిక న్యాయం. ఇది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన కూడా. దేశంలో బిసి జనాభా 70కోట్లు. మొత్తం జనాభాలో ఇది 56శాతం. 90ఏళ్ల నాటి డేటా ఆధారంగానేఇప్పటికీ అవే రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. దీంతో సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు నష్టపోతున్నాయి. ప్రభుత్వాలు వెంటనే సర్వే నిర్వహించాలి.

-ముడితనపల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

### నిర్బంధం తగదు!

రాష్ట్రంలో ముఖ్యమంత్రి సభలకు విద్యార్థులు, మహిళలను బలవంతంగా తరలిస్తున్నారు. మండువేసవిలో ఎండకు తట్టుకోలేక సభ ప్రారంభం కావడంతోనేవారు వెనుదిరగడం, మీడియాలో అవే ప్రసారం కావడం చూస్తున్నాం. ఇలా నిర్బంధంగా తరలించడం వల్ల సాధించిందేమిటి? ఎవరు ఆదేశిస్తున్నారు. ఒక సభ నిర్వహణకు కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు పెడుతున్నారు. ఇందులో కూడా భారీ అవినీతి చోటు చేసుకుంటుంది. అయినా సభకు తీసుకువచ్చిన జనానికి కనీసం మంచి నీరు కూడా ఇవ్వనిదుస్థితి. మరోవైపు సభజరుగుతున్న ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే ప్రజలకు అనేక ఆంక్షలు పెట్టి జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారు. ఏమి ఆశించి ఇలా చేస్తున్నారో పాలకులు సమీక్షించుకోవాలి. ఈ అపసవ్యపోకడలతో ప్రజావ్యతిరేకత మరింత పెరగడం తప్ప ప్రయోజనం శూన్యం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పరిష్కారం చూపాలి!

అయిదు సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి పేదల ఇళ్ల స్థలాల కోసం దఖలుపరిచిన భూమికి రైతులకు పరిహారం అందక ముఖ్యమంత్రికి మొర పెట్టుకుందామని రైతులు శ్రీ సత్యసాయి జిల్లాలో ముఖ్యమంత్రి కాన్వాయికి అడ్డుపడితే వారి మొర ఆలకించకుండా వెళ్లిపోయారు. కనీసం ఆ తర్వాత అయినా జిల్లా కలెక్టర్‌కు సమస్యపరిష్కరించమని అయినాఆదేశించవచ్చు. అదీ జరగలేదు. ప్రజల వద్దకు పాలన అంటారు. ప్రజలే మీ వద్దకు వస్తే మొహంచాటేస్తారా! ఒక్క అమరావతి రైతులేకాదు, రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. రైతులంతా సంఘటితం అయితేనే పాలకులు దిగి వస్తారు. అప్పుడే తమ సమస్యలకు న్యాయబద్ధ పరిష్కారం దొరుకుతుంది.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

### మిషన్ వాత్సల్య గడువు పెంచాలి

కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకం గడువు ఏప్రిల్ 30వ తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గడువును పెంచాల్సిన అవసరం ఉంది. ఈ పథకం కోసం దరకాస్తులు చేసుకోవాలంటే విద్యార్థుల స్టడీకి సంబంధించిన బోనోఫైడ్ సర్టిఫికేట్ అవసరం ఉంది. కానీ విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడం జరిగింది. బ్యాంకు అకౌంటు ఎస్సీ, ఎస్టీ బిసి వికలాంగులు సంబంధిత సర్టిఫికెట్ల కోసం కుల, ఆదాయం, నివాసం, ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ దరఖాస్తుదారులు ప్రతిరోజు తిరిగినా సకాలంలో పనులు జరగడం లేదు. కావున మిషన్ వాత్సల్య పథకం గడువును పెంచాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

# రైతు బతుకుతో రాజకీయ క్రీడలెన్నాళ్లు?

**అకాల వర్షాలు గోరు చుట్టుపై రోకటి పోటులా తయారయ్యాయి. ఈ నష్టాల ఊబినుండి రైతన్నలను కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలి. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మానవుడి జీవనానికి ఆహారం తప్పనిసరి. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన ఆహారం ఆ రైతుల 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనం కోసం ప్రవేశపెట్టే పథకాలు సరే, కానీ వ్యవసాయరంగాన్ని ఈ సంక్షోభం నుండి శాశ్వతంగా గట్టెక్కించే పథకాలకు రూపకల్పన చేయాలి.**

దామెర్ల సాయిబాబ

'ఉత్తమ్ ఖేతి, మధ్యం వ్యాపారి, అధమ్ ఉద్యోగ్' అన్నారు వెనుకటికి పెద్దలు. ఒక కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉంటే అందులో ఉత్తముడైన వాడిని వ్యవసాయంలోకి, మధ్యమంగా ఉన్నవాడిని వ్యాపారంలోకి, అధమంగా ఈ రెండూ పనులు చేతకాని వాడిని ఉద్యోగానికి పంపాలని పాతకాలంలో పెద్దలు భావించేవారు. అలాగే చేసేవారు. కానీ ఈనాటి పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారిపోయాయి. ఏ అవకాశం లేక, జీవనోపాధికి మరోదారిలేక విధిలేని పరిస్థితుల్లోనే వ్యవసాయంలో మిగిలిపోతున్నారు. స్వాతంత్య్రం సాధించి ఏడున్నర దశాబ్దాలు దాటినా రైతుల జీవనం రోజురోజుకు దినదినగండంగా మారిపోతున్నది. వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతున్నది. రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి పంతంపూని వరుణుడు దెబ్బ మీదదెబ్బ కొడుతున్నట్లుగా ఉంది. లేకపోతే ఫిబ్రవరి, మార్చిల్లో వర్షాలు ఏమిటి? అకాల వర్షాలతో వేల కోట్ల రూపాయల పంటలు దెబ్బతినడం ఏమిటి? కలియుగం అంటే ఇదే కాబోలు. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువులు, వాటిని బట్టికాలాలు, అందుకనుగుణంగా సాగుచేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని విధివిధానాలు రూపొందించుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న వ్యవసాయ ప్రణాళికలు కూడా వీటికి తగ్గట్టుగా తయారుచేసేవే. రైతులు తమ అనుభవాలను బట్టి ఏయే పంటలు ఎప్పుడెప్పుడు వేయాలో ముందే ప్రణాళికలు వేసుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుల జీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇటీవల కాలంలో ఫిబ్రవరి నెలలోనే వర్షాలు ఆరంభంకావడం రైతాంగానికి సరికొత్త అనుభవాన్ని కలిగిస్తున్నాయి. గతవారం రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలు, వడగండ్లతో కోట్లాది రూపాయల విలువైన అన్నదాతల కష్టం వర్షార్పణం అయింది. రైతులు రాత్రనక పగలనక నెలలతరబడి శ్రమించి పండించిన పంట చేతికి అందకుండాపోయింది. పొలాల్లో వరి పంట నీటమునిగి కొందరు, పంట నూర్పిడి పూర్తి చేసుకొని మార్కెట్లో అమ్ముకోవడానికి తీసుకొచ్చిన మరికొందరు వడ్లు తడిసి ముద్దయి నీటిపాలైపోతే ఆ రైతుల వేదన వర్ణనాతీతంగా ఉంది. వాస్తవంగా ఫిబ్రవరిలో పూతదశలోనే పడిన వర్షాలకు చాలావరకు పూతరాలిపోయింది. ఇప్పుడు ఈ వడగండ్ల వానలతో కాయలే కాదు కొన్ని ప్రాంతాల్లో ఆకులుకూడా లేకుండా చెట్లు మిగిలాయి. మొత్తం మీద మరో వారం పదిరోజుల్లో చేతికి అందివస్తుందన్న పంటలు అకాల వర్షాలతో తుడిచిపెట్టుకుపోవడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో అంతుచిక్కక ఆందోళనతో కుదేలైపోతున్నారు. ఇంకొకపక్క తెలంగాణ ముఖ్యమంత్రి రైతుల పట్ల ఎంతో ఆవేదనతో స్పందించారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా చేయాల్సిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేలరూపాయలు నష్టపరిహారాన్ని ప్రకటించారు. మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు ఆయాప్రాంతాల్లో పర్యటించి నష్టపోయిన అన్నదాతలను ఓదార్చుతున్నారు. అండగా ఉంటాం, ధైర్యం కోల్పోవద్దని ఓదార్చుతున్నారు. ఎవరు ఎన్ని మాటలు చెప్పినా రైతులకు నమ్మకం కలగడం లేదు. ఇక ఎంతమంది మంత్రులు వచ్చినా ఎన్ని బృందాలు వచ్చినా చూసిపోయేవారే తప్ప తమను ఆదుకునేవారు లేరని నష్టాలబారిన పడిన రైతులు వాపోతున్నారు. గతంలో ఎన్నోసార్లు ఇలాంటి అనుభవాలు ఎదురైనాయంటున్నారు. కొన్ని సందర్భాల్లో సహాయం అందించినా నష్టాలు కొండంత ఉంటే ఇచ్చేది గోరంత అనేది వారివాదన. ఎన్ని రాయితీలిస్తున్నట్లు ప్రకటించినా మరెంతో చేస్తున్నామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. రాజకీయాలకు అతీతంగా పాలకులతోపాటు అందరు నేతలు ఆలోచించాల్సిన విషయమిది. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు పథకం కొంతలో కొంత రైతులకు ఊరట కలిగిస్తుంది. అప్పులఊబిలో కూరుకుపోయిన రైతులకు పెట్టుబడి కింద ఇస్తున్న ఆర్థిక సహాయంఅంతో ఇంతో చేయూతనిస్తున్నది. రైతులకునేరుగా అందే ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టాల్సిన అవసరంఉంది. వరదలు, కరవులు లాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు బాధితులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్ల రూపాయలు కేటాయిస్తున్నా అందులో అవేవీ రైతులకు నేరుగా చేయూతనివ్వడం లేదు.

### ఒక్క మాట

ఉపాధిహామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో ఏమో కానీ రైతుల పాలిటి శాపంగా పరిణమిస్తున్నది. కూలీల కొరత తీవ్రరూపం దాల్చింది. కూలీలు దొరకక, దొరికినా వారు డిమాండ్ చేసిన రేట్లు చెల్లించలేక 'కాడి కిందపెట్టిన రైతులెందరో ఉన్నారు. ఎవరు అడగని జనాకర్షణ పథకాలు ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్నాయి. ఇందుకు కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఆ పథకాలు కావాలని ఎవరూ అడగలేదు. ఉద్యమించలేదు. ప్రభుత్వాలే తమంతటతామే ప్రకటించి అమలు చేస్తున్నారు. ఏమి ఆశించి ఈ పథకాలు ప్రవేశపెడుతున్నారో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. దానిపై చర్చించాల్సిన అవసరం కూడా లేదు. రైతుల విషయంలో ఆ శ్రద్ధ చూపకపోవడం దురదృష్టకరం. కేంద్ర, రాష్ట్ర పాలకులు మరింత సానుభూతితో ఆలోచించాలి. ముఖ్యంగా కేంద్రపెద్దలు రైతుల విషయంలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని విమర్శలు మూటకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పిడికెడు మంది లక్ష్మీపుత్రుల విషయంలో చూపే ఆసక్తి, శ్రద్ధలో పదోవంతు కూడా కోట్లాది మంది రైతుల విషయంలో చూపలేకపోవడం బాధాకరం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన కేంద్ర పెద్దలు ఐదేళ్లు దాటిపోయినా రెట్టింపు సంగతి దేవుడెరుగు ఎరువులు, క్రిమిసంహారక మందులతోపాటు డీజిల్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి పెట్టుబడి రెండింతలు పెంచారు. మరొకపక్క వ్యవసాయానికి మూలమైన నకిలీ, నాసిరకం విత్తనాల సరఫరాను నిరోధించేందుకు, పటిష్టమైన చట్టం తీసుకురావాలనే రైతుల విజ్ఞప్తులను ఏనాడో అటకెక్కించారు. మొత్తం మీద ప్రకృతి చేస్తున్న బీభత్సం, తోటి మానవుడు చేస్తున్న దగా కారణంగానే రైతులకు ఈపరిస్థితులు దాపురిస్తున్నాయనేది నిర్వివాదం. ప్రభుత్వ వైఫల్యాలను స్వామినాథన్ కమిషన్ ఏనాడో ఎండకట్టింది. నిజమైన భారతదేశంగ్రామాల్లోనే ఉన్నదని గ్రామస్వరాజ్యం సాధించిన రోజే నిజమైన స్వాతంత్య్రఫలాలు అందినట్లు అవుతుందని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారమన్న వాస్తవాన్ని గ్రహించి మన ఆర్థిక విధానాల రూపకల్పనచేస్తేనే వాస్తవికమైన ఆర్థికాభివృద్ధిని చూడగలుగుతాం. వ్యవసాయరంగంపై చిన్నచూపు చూడడంవల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. పొరుగునున్న చైనా, తైవాన్, జపాన్, కొరియా లాంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కొత్త వంగడాలతో దిగుబడులు పెంచుకుంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకొంటూ పురోభివృద్ధి దిశలో దూసుకుపోతుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను పాడుపెట్టి రెండు మూడు దశాబ్దాల నాటి కాలం చెల్లిన వంగడాలతో కాలం గడుపుతున్నాం. మారిన, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలు లేవు. ఎరువులు, పురుగుమందుల వాడకంలో మెలుకువలు కనిపెట్టలేదు, కనిపెట్టినా అధికశాతం రైతులకు వాటి పట్ల అవగాహన కల్పించడంలేదు. మార్కెటింగ్ వ్యవస్థ ఆధునీకరణలేదు. అవసరం మేరకు గోడౌన్లు లేవు, శీతలగిడ్డంగులు లేవు. ఏ సమయంలో ఏ పంటకు ఏ ధర వస్తుందో ముందుగా చెప్పే యంత్రాగం లేదు. ఇక పంటల బీమాపథకం ఎంత అస్తవ్యస్తంగా ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇలాంటి ఎన్నోలోపాలతో మన దేశంలో వ్యవసాయ రంగం కుదేలైపోతున్నది. ఇలా ఎన్నో సమస్యలతో సతమతమౌతున్న అన్నదాతలకు ఈ అకాల వర్షాలు గోరు చుట్టుపై రోకటి పోటులా తయారయ్యాయి. ఈ నష్టాల ఊబినుండి రైతన్నలను కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలి. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మానవుడి జీవనానికి ఆహారం తప్పనిసరి. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన ఆహారం ఆ రైతుల 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనం కోసం ప్రవేశపెట్టే పథకాలు సరే, కానీ వ్యవసాయరంగాన్ని ఈ సంక్షోభం నుండి శాశ్వతంగా గట్టెక్కించే పథకాలకు రూపకల్పన చేయాలి. ఆ కోణంలో ఎన్నో మాటలు, హామీలు ఎంతోకాలంగా ఇస్తున్నారు. కానీ అవి ఆచరణ రూపం ఎప్పుడు దాలుస్తాయో ఏమో. ఆరున్నర దశాబ్దాల క్రితం ప్రముఖ సినీకవి కొసరాజు 'కల్లాకపటం కాననివాడా లోకంపోకడ తెలియనివాడా... అంటూ రైతులను ఉద్దేశించి పాటరాస్తూ పల్లెటూళ్లల్లో చెల్లనివాళ్ళ, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు, ప్రజాసేవయని అరిచేవాళ్ల ఓట్లు గుంజి నిన్ను మరిచేవాళ్లు. పదవులు స్థిరమని భ్రమిసేవాళ్ల నీవేదిక్కని ఒత్తురు పదవోయ్ రోజులు మారాయి అంటూ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆ స్థితి వచ్చేరోజు, ఆరోజులు మారే రోజు ఆ కవి కల నిజమయ్యే రోజు ఎప్పుడు వస్తుందో ఏమో? ●

# కేంద్ర విధానాలతో కుంటుపడుతున్న పారిశ్రామిక రంగం!

మోటె చిరంజీవి


కరోనా సంక్షోభం ముగిసి రెండేళ్లు అవుతున్నా గాని దేశంలో పారిశ్రామిక రంగం అభి వృద్ధికి నోచుకోలేక బలహీనంగా నడుస్తున్నది. 2021 అక్టోబరుతో చూస్తే 2022 అక్టోబరులో పారిశ్రా మికోత్పత్తి సూచి మైనస్ నాలుగు శాతంలోకి జారుకోవడమే ఇందుకు నిదర్శనం. నిజానికి పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడడానికి కరోనా లాక్‌డౌన్ కారణం అని అనుకోవడానికి వీలు లేదు. ఎందుకంటే తెలంగాణరాష్ట్రం పారిశ్రామిక విధానంలో ముందుకు సాగుతున్నది. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకుగాను తెలంగాణ ప్రభుత్వం టిఎస్ ఐపాస్‌ను ఏర్పాటుచేసి యువ వ్యాపారులను ప్రోత్సహిస్తుంది. 2011-2012 నుంచి 2019-2020 మధ్య పారిశ్రామికోత్పత్తి సూచి ప్రకారం సగటు వార్షిక పెరుగుదల 3.2శాతం. ఇది గత సంవత్సరాలతో పోలిస్తే చాలా తక్కువ అని చెప్పొచ్చు. 1956 ఆధారిత సూచి ప్రకారం పారిశ్రామికోత్పత్తి యేటా ఏడు శాతం కంటే ఎక్కువగా ఉండడం గమనార్హం. ఇక 2004-2005 నుండి 2014-2015 మధ్య కూడా సగటు వార్షిక వృద్ధి రేటు 5.87శాతం నమోదయింది. కానీ ఇటీవల కాలంలో పారిశ్రామిక వృద్ధిరేటు చాలా కుంటుపడిందని, దీనికే కేంద్రంలోని బిజెపి ఆర్థిక విధానాలే కారణంగా చెప్పవచ్చని ఆర్థిక రంగ నిపు ణులు చెబుతున్నారు. పారిశ్రామిక మందగమనానికి ఆదాయ పంపిణీలో పెరుగుతున్న అసమానత చిన్న, మధ్యతరగతి తయారీ సంస్థల నిర్వీర్యం, ఎగుమతులు క్షీణించి దిగుమతులు పెరగడం కారణాలుగా చెప్పవచ్చు. పెరుగుతున్న ఆర్థిక అసమానతల వల్ల మధ్యతరగతి ప్రజల్లో కొనుగోలు శక్తి రోజురోజుకు క్షీణించడం ముఖ్యకారణంగా తెలుస్తుంది. పారిశ్రామిక ఉత్పత్తిని విశ్లేషిస్తే మూలధన వస్తువులు వినియోగ వస్తువులుగా చెప్పుకోవచ్చు. రెండు కేటగిరిల్లో వినియోగ వస్తువుల సూచిక 2011-2012 సగటు కంటే గణనీయంగా తగ్గింది. అలాగే ఎక్కువగా దిగుమతులపై ఆధారపడుతూ ఉండడం కూడా పరిస్థితులను దిగజార్చుతున్నది. ఇక నిర్మాణ ఉత్పత్తి, సేవా రంగాలు కూడా మంద గిస్తుండడంతో లక్షలమంది ఉద్యోగాలను కోల్పోతున్నారు. 2020 మార్చి నాటికి కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగాల సంఖ్య సుమారు 40 లక్షలు ఉంటే అందులో ఎనిమిది లక్షలకు పైగా ఖాళీలే. అంటే ప్రతి వెయ్యిమంది అర్హులైన జనాభాకు 16మంది మాత్రమే ప్రభుత్వరంగంలో పనిచేస్తున్నారు. 85కోట్ల శ్రామిక వర్గంలో 93 శాతం ఉద్యోగులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. 2016లో నోట్ల రద్దు కూడా ఒక పెద్ద సమస్యగా చెప్పవచ్చు. మోడీ సర్కారు నిర్ణయం సమాజంలో పెద్ద అలజడిని రేపింది. నోట్లరద్దుతో చిన్న, మధ్య తరగతి వ్యాపారులు కుదేలవుతున్నారు. అలాగే జిఎస్టీ కూడా దెబ్బ తీసింది. మరోవైపు బడా వ్యాపారులు దీన్నే అదునుగా చేసుకొని విపరీతంగా లాభం గడిస్తున్నారు. నరేంద్రమోడీ దేశంలో పారిశ్రామికాభివృద్ధి కోసం మేకిన్‌ఇండియా అంటూ అట్టహాసంగా ప్రకటించి నిర్దేశించుకున్న లక్ష్యాలు మాత్రం ఉత్తమాటలే అయ్యాయి. పాలకుల విధానాలే కారణం అన్న విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నప్పుడు ఆశ్రిత పక్షపాతంతో కొంత మంది కార్పొరేట్లకు పన్ను రాయితీలు, ఉద్దీపనలు, రుణమాఫీలు కల్పించడంతో ప్రభుత్వ ఖజానా ఖాళీ అయింది తప్ప దేశ ఆర్థిక వ్యవస్థ మాత్రం పుంజుకోలేదు. దీంతో ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా నిధులు సేకరించాలన్న తపనలో పదోవంతు జిడిపి బలోపేతం చేయాలని కేంద్రానికి ఉన్నా భారత్ వృద్ధిపథంలో నడిచేది అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మొత్తానికి లక్షలకోట్ల రూపాయల విలువైన జాతిసంపాదన అమ్మేస్తూ దేశాన్ని పేదరికంలోకి నడుపుతున్నారని అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ హయాంలో గడిచిన 8 ఏళ్లలో దేశంలో ఏడు లక్షల 84వేల 841 రిజిస్టర్డ్ కంపెనీలు మూతపడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ సమాచారం కేంద్ర ప్రభుత్వంలో భాగమైన పెట్టుబడులు ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ నివేదిక బయటపెట్టింది. మరోవైపు గడచిన ఎనిమిది ఏళ్లలో నిత్యావసర ధరలు ఏకంగా 300శాతం పెరిగాయి. దీంతో పేద, మధ్యతరగతి వర్గాలపై పెనుభారం పడింది. గృహోపకరణలు ఇతరత్రా వస్తువుల కొనుగోలు తగ్గడంతో డిమాండ్ క్షీణించి పారిశ్రామిక అభివృద్ధి ఇదే ప్రధానమైనదని పరిశ్రమల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ●

# ఆధిపత్యపోరులో సతమతమవుతున్న సూడాన్



పిన్నింటి బాలాజీరావు


సూడాన్‌లో సైన్యం, పారామిలటరీ బలగాలమధ్య జరుగుతున్న పోరు ఉధృతంగా సాగుతోంది. సుడాన్‌లో అంతర్యుద్ధంతో ప్రపంచమే ప్రమాదంలోకి వెళ్లే పరిస్థితులు దాపురించాయి. సాయుధ బలగాలు సెంట్రల్ పబ్లిక్ ల్యాబ్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఆ ల్యాబ్‌లో పోలియో, మీజిల్స్ సహా ఎన్నో రకరకాల వ్యాధులకు సంబంధించిన నమూనాలున్నాయి. జరగకూడనిది ఏదైనా జరిగి బయటకు లీక్ అయితే జీవ వినాశనానికి దారితీసే ప్రమాదం పొంచి ఉంది. ఈ ఘర్షణల్లో మృతుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఆహారం, నీరు, నిత్యావసరాలు కరవై ప్రజలు అలమటిస్తున్నారు. ప్రాణభయంతో ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. సూడాన్‌లో ఎక్కడ చూసినా బీతావాతా దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఆర్మీ, పారామిలిటరీ మధ్య జరుగుతున్న ఫైటింగ్‌లో వందలాది సాధారణ పౌరులు మరణించారు. చాలామంది మృతదేహాలు రోడ్లపైనే పడి ఉన్నాయి. కొద్ది రోజులుగా సూడాన్‌లో తుపాకుల మోత మోగుతోంది. రెండు వర్గాలుగా విడిపోయిన సైనిక కమాండర్లు అధికారం కోసం ఒకరి మీద మరొకరు దాడులు చేసుకుంటున్నారు. ఏప్రిల్15న తాజా ఘర్షణలు మొదలయ్యాయి. దేశ రాజధాని ఖార్తుమ్‌తోపాటు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు ప్రారంభమయ్యాయి. సూడాన్ సాధారణ మిలిటరీ, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ అని పిలిచే పారామిలిటరీ బలగాల మధ్య ఆధిపత్యం కోసం పోరాటం నడుస్తోంది. 2021లో సూడాన్ సైన్యం తిరుగుబాటు చేసింది. నాటి నుంచి అక్కడ సైనిక ప్రభుత్వమే పాలన సాగిస్తోంది. సూడాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్ కనుసన్నలలో మిలిటరీ కౌన్సిల్ నడుస్తోంది. సూడాన్‌కు ఒకరకంగా ఆయనే దేశాధినేత. ఇప్పుడు సైన్యంలోని మరొక టాప్ కమాండర్ జనరల్ మొహమ్మద్ హమ్దాన్ దాగలూ తిరుగుబాటు చేశారు. ఆయనను అందరూ హమేటీ అని పిలుస్తుంటారు. దేశంలో అత్యంత బలమైనదిగా చెప్పే ఆర్ఎస్ఎఫ్ బలగాలకు ఆయన నాయకత్వం వహిస్తున్నారు. ఇప్పుడు జనరల్ అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్, హమేటీల మధ్య ఆధిపత్యపోరు మొదలైంది. సూడాన్ ఆరోగ్యవ్యవస్థ దెబ్బ తింటోందని ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది. సూడాన్ నుండి



భారీగా వలసలు పెరిగే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. వేలాది మంది సరిహద్దు దేశాలైన చాడ్, సౌత్ సూడాన్‌లకు వలసపోతున్నట్లు పేర్కొంది. ఇప్పటికే 20వేలమంది సూడాన్ పౌరులు సరిహద్దుల్లోని చాడ్‌కు శరణార్థులుగా వెళ్లినట్లు తెలిపిన ఐరాస సూడాన్‌లోని నాలుగువేల మంది సౌత్ సూడాన్ ప్రజలు తిరిగి తమ స్వదేశం వెళ్లినట్టు వివరించింది. ఈ సంఖ్యభారీగా పెరుగుతుందని తెలిపింది. ఇప్పటివరకు సూడాన్‌లో 8 లక్షల మంది సౌత్ సూడాన్ ప్రజలు ఉన్నట్లు ఐరాస వెల్లడించింది. ఈ క్రమంలో సౌత్ సూడాన్ నుంచి వెళ్లి సూడాన్‌లో బతుకుతున్న తమ పౌరులను స్వదేశం తీసుకొచ్చేందుకు ఆ దేశం ప్రణాళికలు రచిస్తోందని ఐరాస పేర్కొంది. సూడాన్ దేశం గురించి ఇప్పుడు ప్రపంచమంతా మాట్లాడుకుంటోంది. సూడాన్ అనేది ఆఫ్రికా ఖండంలోని ఒకదేశం. ఈజిప్టుకు దక్షిణాన ఉండే ఈ దేశం జనాభా సుమారు 4.79 కోట్లు. ప్రపంచంలోని అతిపెద్ద దేశాల్లో సూడాన్ కూడా ఒకటి. సూడాన్‌లో మెజార్టీ ప్రజలు ముస్లింలే. ఆ దేశంలోని 4.60 కోట్లమంది ఏడాదికి సగటున రూ. 61వేలు మాత్రమే సంపాదిస్తారు. అంటే సగటు రోజువారీ సంపాదన రూ.167. యుద్ధం పేరు వింటేనే చాలు ప్రపంచ దేశాలు ఉలిక్కి పడుతున్నాయి. 1914 నాటి మొదటి ప్రపంచ యుద్ధం మొదలు నేటివరకు జరిగిన, జరుగుతున్న యుద్ధాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయి. జీవన భృతి కోసం సూడాన్ దేశానికి వెళ్లిన భారతీయులు చాలా మంది ఆ దేశంలో చిక్కుపడి ఉన్నారు. వారి క్షేమాన్ని గూర్చి ఇక్కడ వేల కుటుంబాలు బెంబేలు పడుతున్నాయి. స్వదేశానికి ప్రాణాలతో తిరిగి వెళతామా అని ఒకటే భయం. అలాంటి స్వదేశ వాసులకు అండగా ఉంటున్నాయి భారతీయ సైనిక దళాలు. ఆ దేశంలో చిక్కుకున్న భారతీయులను ప్రత్యేక విమానాలు, రక్షణ శాఖకు చెందిన నౌకల ద్వారా స్వదేశానికి తరలిస్తున్న భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పేరు ఆపరేషన్ కావేరి. సూడాన్ నుంచి సురక్షితంగా బయటపడ్డ భారతీయులు అక్కడ తమకు ఎదురైన అనుభవాలను మీడియాతో పంచుకున్నారు. సూడాన్‌లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. కట్టుబట్టలతో దేశాన్ని వీడామని, మళ్లీ ఆ దేశానికి వెళ్లే ప్రసక్తే లేదని కూడా తేల్చి చెప్పారు. ఇరుగు పొరుగు ఇళ్లపై బాంబుదాడులు, గాల్లో మిసైళ్లు ఎగురుతున్న దృశ్యాలు, గన్నుతో బెదిరిస్తూ అమాయకులను దోపిడీ చేస్తున్న ఘటనలను ప్రత్యక్షంగా చూశామని చెప్పొకొచ్చారు. సూడాన్‌లోని భారతీయులందరూ దాదాపుగా తమకు ఇవే అనుభవాలు ఎదురైనట్టు చెప్పుకొచ్చారు. అక్కడ సుమారు నాలుగువేల మంది భారతీయులు ఉంటారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు 1100 మంది భారతీయులను కేంద్రం తరలించింది. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మణిపూర్‌లో సిఎం సభా వేదికకు నిప్పు పెట్టిన ఆదివాసీ సంఘం



**ఇంఫాల్,ఏప్రిల్ 28:** మణిపూర్‌లో నిరసనకారులు ముఖ్యమంత్రి పాల్గొనాల్సిన కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన సభా వేదికను దహనం చేశారు. శుక్రవారం చురాచాంద్‌పూర్‌లో సిఎం బీరెన్‌సింగ్ పర్యటించాల్సి ఉండగా..గురువారం రాత్రి అక్కడి సభా వేదికకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. దాంతో, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆ ప్రాంతంలో పోలీసులు నిషేధాజ్ఞలు విధించారు. జనం గుమికూడకుండా 144 సెక్షన్ విధించారు. ఇంటర్‌నెట్ సేవల్ని నిలిపివేశారు. బిజెపి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చిత్తడి నేలలతోపాటు రిజర్వ్ రక్షిత అటవీప్రాంతాలపై సర్వే నిర్వహించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆదివాసీ గిరిజన నాయకుల వేదిక అనే సంస్థ ఈ ఘటనలకు పాల్పడిందని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రార్థనా స్థలాలను కూల్చివేస్తోందని గిరిజన నేతలు ఆరోపించారు. శుక్రవారం సిఎం బీరెన్‌సింగ్..చురాచాంద్‌పూర్ జిల్లాలో కొత్తగా నిర్మించిన జిమ్, క్రీడావసతి కేంద్రాన్ని ప్రారంభించాల్సి ఉంది. అందుకోసం ఏర్పాటు చేసిన సభావేదికతోపాటు క్రీడావసతి కోసం తెచ్చిన క్రీడా పరికరాలు, ఇతర వస్తువులను గిరిజనులు ధ్వంసం చేసి, నిప్పంటించారు. ఈ ఘటన గురించి తెలియగానే పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను చెదరగొట్టారు. భారీగా భద్రతా బలగాలను మోహరించారు.

# జార్ఖండ్ రాజ్‌భవన్‌లో మన్‌కీబాత్ వీక్షణకు ఏర్పాట్లు



## వంద మంది విభిన్న రంగాల అతిథులకు ఆహ్వానం

**రాంచి, ఏప్రిల్ 28:** ప్రధాని నరేంద్రమోడీ నెలవారీ నిర్వహిస్తున్న మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమానికి 100 మంది అతిథులతో వీక్షించే ఏర్పాట్లుచేసినట్లు జార్ఖండ్ రాజభవన్ వర్గాలు తెలిపాయి. ప్రధానిమోడీ ఆరోజు ఇచ్చే మన్‌కీ బాత్ ప్రసంగం వీక్షించేందుకు వందమంది ప్రత్యేక అతిథులను కూడా ఆహ్వానించారు. వీరిలో పద్మా అవార్డీలు, క్రీడాకారులు, ఉపకులపతులు, పౌర సమాజానికి చెందిన పలువురిని ఆహ్వానించినట్లు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. మోడీ కీలక ప్రసంగం వినేందుకు వీలుగా రాజ్‌భవన్ దర్బార్ హాలులో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. 2014 అక్టోబరు మూడవ తేదీ మొట్టమొదటి మన్‌కీబాత్ ప్రసారం అయిన సంగతి తెలిసిందే. వందవ ఎపిసోడ్‌ను వీక్షించేందుకు అన్ని ఏర్పాట్లు చేసామని ప్రముఖులందరి సమక్షంలో వందవ ఎపిసోడ్ వీక్షించనున్నట్లు గవర్నర్ సిపిరాధా కృష్ణన్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటుచేస్తున్నారు. ప్రధాని ప్రసంగం ముగిసిన తర్వాత ఆహూతులందరికీ విందును కూడా ఏర్పాటు చేసారు. పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 81 నియోజక వర్గాల్లో ప్రతి చోటా కనీసం 100 మంది వ్యక్తులతో వంద కేంద్రాల్లో మన్‌కీబాత్ వీక్షించే కార్యక్రమాలు ఏర్పాటుచేసారు. పార్టీ నాయకులు కూడా ప్రధాని ప్రసంగం వినాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రతి పోలింగ్ బూత్‌నుంచి బిజెపి నేతలు ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించారు. బిజెపి నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, మన్‌కీబాత్ యాప్‌పై తాముచేసిన కార్యక్రమాల వివరాలను అప్‌లోడ్ చేయాలని కోరారు. గత ఏడాది నవంబరు 27వ తేదీ ప్రసారం అయిన మన్‌కీబాత్‌లో జార్ఖండ్‌కు చెందిన లైబ్రరీమాన్‌గా పిలుచుకునే సంజయ్ కచ్చప్‌ను ప్రస్తావించారు. మారుమూల ప్రాంతాల వారికిసైతం విద్యాబోధన మద్దతు అందించారని, జార్ఖండ్‌లోని కోల్హన్ డివిజన్‌లోని 18 ప్రాంతాల్లో 18 లైబ్రరీలు సొంతంగా ఏర్పాటుచేసారని ప్రధాని ప్రస్తావించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి రామేశ్వర్ ఓరాన్ కచ్చప్‌ను సత్కరించి లైబ్రరీమాన్‌గా టైటిల్ అందించారు.

# బీహార్ జెడియు నేత దారుణ హత్య

**పాట్నా, ఏప్రిల్ 28:** బీహార్‌లోని జెడియు సీనియర్‌నాయకుడు కైలాష్‌మహతో హత్యకు గురయ్యారు. ద్విచక్రవాహనంపై వచ్చిన గుర్తు తెలియని దుండగులు ముందురోజు రాత్రి పొద్దు పోయాక ఆయన్ను కాల్చిచంపేసారు. కటిహార్ జిల్లాలోని బరారీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయన ఇంటికి సమీపంలో ఈ సంఘటన జరిగింది. 70 ఏళ్ల కైలాష్‌పై దుండగులు అతిసమీపంనుంచి పలుమార్లు కాల్పులుజరిపారు. ఆయన పొట్ట తలలోకి తూటాలు చొచ్చుకుపోయాయి. భూతగాదాయే ఈ ఘటనకు కారణమని తెలుస్తోంది. తన ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, భద్రత కల్పించాలని కైలాష్ కొన్ని రోజులుగా అధికారులకు ఫిర్యాదులుచేసాడు. అంతలోనే ఈ హత్యజరగడం గమనార్హం. 70 ఏళ్ల జెడియునేత గత కొంతకాలంగా ప్రాణహాని హెచ్చరికలు అందుకుంటున్నాడు. దీనితో పోలీసుల దృష్టికి సైతం తీసుకెళ్లాడు. కైలాష్ హత్యపై కేసునమోదుచేసామని, నిందితులను పట్టుకుంటామని కటిహార్ ఎస్‌డిపిఒ ఓంప్రకాష్ తెలిపారు. నిందితులు ఆయనపై నాలుగైదు రౌండ్లు కాల్పులుజరిపినట్లు చెప్పారు.

# గ్యాంగ్‌స్టర్ రాజకీయ నేత ముక్తార్ అన్సారికి ఐటి నోటీసు



**లక్నో,ఏప్రిల్ 28:** ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం గ్యాంగ్‌స్టర్లపై ఉక్కుపాదం వేస్తున్నతరుణంలో వారిన ఆర్థిక మూలాలను మొత్తం కూడా ధ్వంసంచేస్తోంది. అక్రమంగా కూడబెట్టిన సంపదపై ఫోకస్‌పెట్టిన యుపి ప్రభుత్వానికి తోడు ఇపుడు ఆదాయపు పన్నుశాఖ కూడా గాంగ్‌స్టర్ రాజకీయ నాయకుడు ముక్తార్ అన్సారీకి నోటీసులు జారీచేసింది. ప్రస్తుతం ముక్తార్ బందా జైలులో ఉంటే జైలుకుతీసుకువెళ్లి మరీ నోటీసులు అందచేసారు. 0.207 హెక్టార్ల భూమి 12కోట్లకు ముక్తార్ అన్సారి కొనుగోలుచేసారు. గణేశ్‌దత్ మిశ్రాపేరిట రిజిస్ట్రేషన్‌చేసారు. ఈ మిశ్రా అన్సారి కంపెనీలో ఉద్యోగిగా ఉన్నాడు. ఐటిశాఖ ఇందుకు సంబంధించి నోటీసులు జారీచేస్తూ మిశ్రాతో ఉన్న సంబంధాలను స్పష్టంచేయాలని కోరింది. 23కిపైగా బినామీ ఆస్తులు ముక్తార్ అన్సారికి చెందిన వాటిని ఐటిశాఖ గుర్తించింది. మౌజా కపూర్పుర్ ప్రాంతంలో ఈ ఆస్తిని రిజిస్టరుచేసినట్లు తేలింది. రికార్డులు స్కానింగ్‌ద్వారా అధికారులు ఈ భూమి వివరాలను గుర్తించారు. మిశ్రాపేరిట అన్సారి సుప్సా, గీతాలయంనుంచి ఈ భూమిని 3.71 కోట్లకు కొనుగోలుచేసినట్లు ఉంది. అన్సారి భార్య అఫ్సన్ అన్సారిపేరిట ఉన్న నిర్మాణ కంపెనీపైనా ఐటిశాఖ ఫోకస్‌పెట్టింది. అన్సారి మామకు 1500 వాటాలు ఉన్నట్లు తేలింది. జెమ్‌షెడ్‌రాజకు 3425 షేర్లు, ఆయన కుమారుడు అబ్బాస్ అన్సారికి 19,170 షేర్లు ఉన్నట్లు వెల్లడించింది. కంపెనీ ఇప్పటివరకూ 1.06 కోట్ల రూపాయల రుణాన్ని మిశ్రాపేరిట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రుణం తీసుకుంది. 90 లక్షల విలువైన స్థిరాస్థిని తనఖాకిందచూపించారు. వీటన్నింటికీ కూడా అన్సారికి పంపించి వివరాలుకోరినట్లు ఐటి అధికారులుత ఎలిపారు. అన్సారి ఆతడి భార్యపైనా కేసులు నమోదఅయిన తర్వాత ఐటిశాఖ కూడా దర్యాప్తును ముమ్మరంచేసింది. మనీలాండరింగ్ చట్టంపరిధిలో 2021లోనే అన్సారి, భార్యలపై కేసులునమోదయ్యాయి. మిశ్రాపేరిట అన్సారి అనేకస్థిరాస్తులను కొనుగోలుచేసారు. సుమారు 290 కోట్ల విలువైన ఆస్తులను యుపి ప్రభుత్వం స్వాధీనంచేసుకుంది. అలాగే 282 కోట్ల విలువైన అన్సారి స్థిరాస్తులను కూడా పోలీసులు ఖాళీచేయించారు.

# రూ.360 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు స్వాధీనం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు తాజాగా 360 కోట్లరూపాయల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఒకగ్రూపు కంపెనీల నుంచి స్వాధీనంచేసుకున్నారు. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న చెట్టినాడ్‌గ్రూప్‌పై నిర్వహించిన దాడుల అనంతరం ఈమొత్తాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తేలింది. రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న టాన్‌జెడ్‌కోపైనా ఇడి అధికారులు దాడులునిర్వహించారు. ఈనెల 24 తేదీ పది ప్రాంతాల్లో సోదాలు దాడులు నిర్వహించారు. తమిళనాడు విద్యుత్‌పంపిణీసంస్థ ఆధ్వర్యంలోజరిగిన మోసం కుంభకోణానికి సంబంధించి ఈ సోదాలునిర్వహించారు. విశాఖపట్నం పోర్టునుంచి బొగ్గురవాణాకు సంబంధించి అధికమొత్తాలు చెల్లించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు వందలకోట్ల నష్టం వాటిల్లిందని ఫిర్యాదులు అందాయి. ఇడి కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసులునమోదుచేసారు. తమిళనాడు డైరెక్టరేట్ విజిలెన్స్ అవినీతినిరోధక శాఖపరిధిలో ఈ సోదాలునిర్వహించారు. చెట్టినాడ్ గ్రూపునకు అనుబంధంగా ఉన్న సౌత్ ఇండియా కార్పొరేషన్ కార్యాలయాల్లోను, టాన్‌జెడ్‌కో మాజీ డైరెక్టర్, టాన్‌జెడ్కో ఇతర అధికారులు, మరికొందరు కీలక అధికారులపైనా దాడులునిర్వహించారు. మద్రాస్‌లోని వెస్టన్ ఏజెన్సీస్ కార్యాలయంలోకూడా ఈ సోదాలు నిర్వహించారు. 360 కోట్ల విలువైన డిపాజిట్లను సౌత్ ఇండియా కార్పొరేషన్‌నుంచి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వరంగ సంస్థఅయిన టాన్‌జెడ్కోలోని కొందరు అధికారులు కుమ్మక్కు కావడం వల్లన 2001: 2019మధ్యకాలంలో టాన్‌జెడ్కోకు విపరీత నష్టాలు సంభవించాయని ఇడి అధికారులు తేల్చారు.

ప్రాథమికంగా ఆరునెలలపాటు బిడ్లను కేటాయించారని, తర్వాత 19 ఏళ్ల పాటు పొడిగించారని, సంబంధిత పార్టీల ఇన్వెక్షన్ ఉత్తర్వులు తెప్పుకోవడంతో టెండరును పొడిగిస్తూ వెళ్లారని తేలింది. 100 ఏళ్లనాటి చెట్టినాడ్‌గ్రూప్ విభిన్నరంగాల్లో విస్తరించింది. సిమెంట్ ఉత్పత్తి, లాజిస్టిక్స్, నిర్మాణరంగాల్లో బలీయంగా ఉంది. ఆదాయపు పన్నుశాఖ కూడా కంపెనీగ్రూప్ కార్యాలయాల్లో సోదాలునిర్వహించి 700 కోట్ల రూపాయలమేర పన్ను ఎగవేత పాల్పడినట్లు గుర్తించింది. సిబిడిటి విభాగంకూడా ఇందుకు సంబంధించి జరిపిన ఐటి సోదాల్లో 23 కోట్లరూపాయలు స్వాధీనంచేసుకుంది.

# సూరజ్ పంచోలి నిర్దోషి: సిబిఐ కోర్టు తీర్పు



**ముంబై, ఏప్రిల్ 28:** 2013 జూన్‌లో సంచలనం సృష్టించిన బాలీవుడ్ నటి జియా ఖాన్ మృతి కేసులో ముంబై సిబిఐ ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. నటుడు సూరజ్ పంచోలీ దోషిగా నిరూపించే సాక్ష్యాలు లభ్యం కాకపోవడంతో కోర్టు అతన్ని నిర్దోషిగా ప్రకటించింది. అంతకుముందు సూరజ్ తన ఇంటి నుంచి కోర్టుకు బయలుదేరుతున్న సమయంలో మీడియాతో మాట్లాడలేదు. చాలా ముభావంగా కనిపించారు. తల్లి జరీనా వహాబ్‌తో సూరజ్ కోర్టుకు బయలుదేరి వెళ్లాడు. సూరజ్ పంచోలీ కడిగిన ముత్యంలా బయటపడతారని అతని కుటుంబసభ్యులు చెప్పారు. 2013 జూన్ 3వ తేదీన బాలీవుడ్ నటి జియాఖాన్ ముంబైలోని తన నివాసంలో ఆత్మహత్య చేసుకుంది. అయితే తాను రాసిన లేఖ ఆధారంగా జియా ఖాన్ ఆత్మహత్యకు సూరజ్ పంచోలీ కారణమని పేర్కొంటూ సెక్షన్ 306 కింద అరెస్టు చేయడం జరిగింది. జియా ఖాన్ రాసినట్లుగా చెబుతున్న లేఖను పోలీసులు జూన్ 10వ తేదీన స్వాధీనం చేసుకున్నారు. నటులు ఆదిత్య పంచోలీ జరీనా వహాబ్‌ల కుమారుడైన సూరజ్ పంచోలీ మృతురాలు జియాఖాన్‌తో సంబంధం నెరిపేవాడు. జియా ఖాన్ మృతికి కారణం ప్రియుడు సూరజ్ పంజోలీ అని జియా తల్లి రబియా ఖాన్ ఆరోపించారు. 2013 అక్టోబరులో సిబిఐ విచారణ కోరుతూ బాంబే హైకోర్టును ఆశ్రయించింది. అంతేకాకుండా తన కూతురిది ఆత్మహత్యకాదని హత్యని ఆమె ఆరోపించారు. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు జులై 2014లో మహారాష్ట్ర పోలీసుల నుంచి కేసు సిబిఐకి బదలీ అయింది. తన కూతురు జియా ఖాన్ సూరజ్‌తో రిలేషన్‌షిప్‌లో ఉండేదని చెప్పింది. 2012 నుంచే సూరజ్ జియా ఖాన్‌లు డేటింగ్‌లో ఉండేవారని చెప్పుకొచ్చింది.

# తమిళనాడులో అర్ధరాత్రి బిజెపి నేత హత్య



**చెన్నై, ఏప్రిల్ 28:** తమిళనాడులో దారుణ ఘటన చోటు చేసుకుంది. సినీ ఫక్కీలో బిజెపి నేత దారుణ హత్యకు గురయ్యాడు. రాజకీయ ప్రత్యర్థులు కారుపై నాటు బాంబులతో దాడిచేసి నడిరోడ్డుపైనే హత్య చేశారు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. కాగా ఈ హత్య ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారింది. వివరాల్లో వెళితే, బిజెపి నేత పిపిజి శంకర్, శ్రీపెరంబుదూరు పక్కనున్న వరకపురం పంచాయతీ కౌన్సిల్ అధ్యక్షుడిగా, బిజెపి ఎస్సీ, ఎస్టీ విభాగం రాష్ట్ర కోశాధికారిగా పనిచేస్తున్నారు. అయితే పార్టీ విధులు ముగించుకుని శంకర్ గురువారం రాత్రి చెన్నై నుంచి కారులో బెంగళూరు జాతీయ రహదారి మీదుగా తన ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో శంకర్, పూనమలీ సమీపంలోని నజరత్‌పేట జంక్షన్ వద్దకు కారు రాగానే ఓ ముఠా కారుపై నాటు బాంబు విసిరింది. దీంతో శంకర్ కారు దిగి పరుగు తీశాడు. దీంతో ప్రత్యర్థి ముఠా శంకరను వెంబడించింది. అనంతరం శంకర్‌ను వారు దారుణంగా హత్యచేశారు. ఇక ఈ హత్య సమాచార అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. శంకర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. సిసిటివిలో రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే శంకర్ హత్యకు ఎన్నికల సమయంలో జరిగిన గొడవలేకారణమా? లేరియల్‌ఎస్టేట్‌కు సంబంధించిన వ్యవహారమే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



# బిజెపిలో చేరిన బీహార్ జెడియు మాజీనేత అలోక్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** జెడియు మాజీ నేత అజయ్ అలోక్ శుక్రవారం రైల్వేమంత్రి అశ్వినివైష్ణవ్ సమక్షంలో బిజెపిలో చేరారు. బిజెపిలోకి రావడం తన కుటుంబంలోకి చేరినట్లుగానే భావిస్తున్నట్లు అలోక్ చెప్పాడు. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో దేశంలో ఇపుడు మోడి మిషన్ అమలవుతోందని, బిజెపి సిద్ధాంతాలను తాను బలంగా నమ్ముతున్నానని అందువల్లనే తాను బిజెపిలోకి వచ్చినట్లు తెలిపారు. బీహార్ అధికార పార్టీ జెడియు అలోక్‌పై బహిష్కరణ వేటువేసింది. పార్టీ మాజీ అద్యక్షుడు ఆర్సీపిసింగ్‌కు అత్యంత సన్నిహితంగా వెళుతున్నాడన్న భావనతో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ అలోక్‌పై వేటువేసారు. అలోక్ మంచి విశ్లేషఖులని ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరమని చెపుతూ ఆయన్ను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శాంతిభద్రతలపై రాజీపడిన నితీష్‌కుమార్ తాను రూపకల్పన చేసిన సొంత పార్టీకి ఆయనే తూట్లు పొడుచుకుంటున్నారని ఆయన అన్నారు. శాంతి భద్రతలు, అవినీతి, మతపరమైన విద్వేషాలపరంగా రాజీపడిపోతున్నారని ఎద్దేవాచేసారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 7517, మృతులు 28 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,32,344

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7517 కేసులు నమోదయ్యాయి. మృతి 28 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,32,344కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,47,024మంది కోలుకోగా 53,852మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,468 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,64,380కి చేరగా, 80,10,995మంది వరకు కోలుకున్నారు. 1,48,511మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,92,022కి చేరింది. అందులో 68,07,602మంది కోలుకున్నారు. 71, 800మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,85,838కి చేరింది. అందులో 40,43,869 మంది కోలుకున్నారు. 40,345మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,07,657కి చేరింది. అందులో 35,66,279మంది కోలుకున్నారు. 38,066 మంది మరణించారు.

# ఇంటర్‌లో 90% మార్కులు లేవని ఇల్లు అద్దెకివ్వనన్న ఓనర్

**బెంగళూరు, ఏప్రిల్ 28:** బెంగళూరులో అద్దె ఇళ్లల్లో ఉండే వారి కష్టాల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే! బాధితులు తమ వెతలను నిత్యం నెట్టింట్లో పంచుకుంటూ ఉంటారు. ఇలాంటి ఓ ఘటన ప్రస్తుతం వైరల్‌గా మారింది. తన బంధువుకు ఇంటర్‌లో 90శాతానికిపైగా మార్కులు రాని కారణంగా ఇంటి యజమాని అద్దెకు ఫ్లాట్ ఇవ్వలేదంటూ ఓ వ్యక్తి పెట్టిన పోస్టుపై ప్రస్తుతం పెద్ద చర్చనే జరుగుతోంది. ఇందుకు సంబంధించి తన బంధువు, ఇళ్ల బ్రోకర్‌తో జరిపిన వాట్సాప్ సంభాషణ షేర్ చేశాడు. తన కజిన్ ఓ ఫ్లాట్ యజమానిని సంప్రదించినట్లు అతడు పేర్కొన్నాడు. ఆ తర్వాత ఫ్లాట్ యజమాని కోరిక మేరకు లింక్డ్ఇన్ ప్రొఫైల్, జాబ్ జాయినింగ్ లెటర్, విద్యార్హతలు, పాన్, ఆధార్ కార్డులతో పాటూ తన గురించి వివరిస్తూ ఓ 300పదాల వ్యాసం కూడా తన బంధువు రాసి పంపించాడని తెలిపాడు. రెండు రోజుల తర్వాత మధ్యవర్తి నుంచి తన కజిన్‌కు మేసేజ్ వచ్చిందని పేర్కొన్నాడు. ఫ్లాట్ యజమాని ఇల్లు అద్దెకు ఇవ్వనన్నాడని మధ్యవర్తి తన బంధువుతో చెప్పినట్లు వెల్లడించాడు. ఇంటర్‌లో 90శాతం మార్కులు రాకపోవడంతోనే ఫ్లాట్ అద్దెకు ఇవ్వనని యజమాని చెప్పినట్లు మధ్యవర్తి పేర్కొనడంతో తన బంధువుకు దిమ్మతిరిగినంత పనైందని వాపోయాడు.

# యోగి ప్రభుత్వాన్ని స్టేటస్ రిపోర్ట్ కోరిన సుప్రీం




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** గ్యాంగ్‌స్టర్, సమాజ్‌వాదీ పార్టీ లోక్‌సభ మాజీ సభ్యుడు అతిక్ అహ్మద్, ఆయన సోదరుడు అష్రాఫ్ అహ్మద్ దారుణ హత్యోదంతంపై దేశ అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకుంది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజక వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. శుక్రవారం నుంచి విచారణ మొదలుపెట్టింది. దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన ఈ జంట హత్యలపై సమగ్రంగా విచారణ చేపట్టనుంది. సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్ విశాల్ తివారీ ఈ పిల్‌ను దాఖలుచేసిన విషయం విదితమే. ఇటీవలే అతిక్ అహ్మద్ కుమారుడు అసద్‌ను ఉత్తరప్రదేశ్ పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. అతని అంత్యక్రియల్లో పాల్గొనడానికి వచ్చిన అతిక్ అహ్మద్, అష్రాఫ్ అహ్మద్‌పై ముగ్గురు వ్యక్తులు ప్రయాగ్ రాజ్‌లోని ఓ ఆసుపత్రి వద్ద అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ప్రయాగ్‌రాజ్‌లో చోటు చేసుకున్న ఈ హత్యోదంతం ఉత్తరప్రదేశ్‌లో శాంతిభద్రతల వైఫల్యాన్ని చాటుతోందంటూ అడ్వొకేట్ విశాల్ తివారీ వ్యాఖ్యానించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర్యంగా పనిచేసే ఓ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఈ కమిటీ ఏర్పాటు కావాలని కోరారు. విచారణ సందర్భంగా విశాల్ తివారీ తన వాదనలను వినిపించారు. 2017 నుంచి ఇప్పటి వరకు ఉత్తరప్రదేశ్‌లో 183 ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయని, అందులో ఫేక్ ఎన్‌కౌంటర్లే అధికంగా ఉన్నాయని విశాల్ తివారీ తెలిపారు. వాటన్నింటిపైనా సిబిఐ అధికారులు కూడా జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వొకేట్ ముకుల్ రోహత్గీ తన వాదనలను వినిపించారు. వాదనల సందర్భంగా సుప్రీంకోర్టు కీలక ప్రశ్నలను లేవనెత్తింది. వాటన్నింటికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సమాధానాలను ఇవ్వాలని ఆదేశించింది. అతిక్ అహ్మద్-అష్రాఫ్ అహ్మద్‌లను తరలించడానికి వినియోగించిన పోలీసు వాహనాన్ని నేరుగా ఆసుపత్రిలోకి ఎందుకు తీసుకెళ్లలేదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని విచారించింది. ఆసుపత్రి ఆవరణ బయట వాహనాన్ని నిలిపివేసి అక్కడి నుంచి వారిని ఎందుకు లోనికి నడిపించుకుంటూ తీసుకెళ్లాల్సి వచ్చిందో వివరించాలని యోగి ప్రభుత్వాన్ని ఆదేశించింది ధర్మాసనం. పోలీసులు వారిని అలా తీసుకెళ్లడం వల్లే నిందితులు వారిపై కాల్పులు జరిపినట్లు భావించాల్సి వస్తోందని వ్యాఖ్యానించింది. దీనిపై ఓ సమగ్రమైన స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పించాలని సూచించింది. అసద్ ఎన్‌కౌంటర్‌పైనా అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. గతంలో వికాస్ దూబే ఎన్‌కౌంటర్‌పై ఏర్పాటు చేసిన జస్టిస్ బిఎస్ చౌహాన్ కమిటీ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించింది. దీనికి ముకుల్ రోహత్గీ సమాధానాలను ఇచ్చారు. దీనిపై విచారణను జరిపించడానికి ప్రత్యేకంగా కమిషన్‌ను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుందని అన్నారు.

# వివాదాల కేంద్ర బిందువు రెజ్లింగ్‌సమాఖ్యచీఫ్


## నిస్సత్తువ జీవితంకంటే చనిపోవడమే మేలు

## తొలిసారి వీడియో విడుదల చేసిన బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్

**లక్నో, ఏప్రిల్ 28:** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ ఎంపి బ్రిజ్ భూషణ్‌శరణ్‌సింగ్‌పై కేసునమోదుచేయాలన్న డిమాండ్‌తో నిరవధిక ఆందోళనచేసిన రెజ్లర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఎట్టకేలకు ఢిల్లీపోలీసులు చీఫ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని స్పష్టంచేసారు. ఈ మేరకు శుక్రవారం సుప్రీం బెంచ్‌కు అఫిడవిట్ దాఖలు చేసారు. ఆరు సార్లు ఎంపి అయిన 66 ఏళ్ల



బ్రిజ్‌భూషణ్‌శరణ్ సింగ్ తరచూ వివాదాల్లోనే కొనసాగారు. ఒక రెజ్లర్‌ను వేదికపైనే కొట్టిన సంగతి తెలిసిందే. తన స్నేహితుడి హత్యను కెమేరాసాక్షిగా వెల్లడించి మరోసారి వివాదాల్లో ఇరుక్కున్న శరణ్‌సింగ్ ఇపుడు తాజాగా రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌గా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. సమాఖ్యకు గడచిన 12 ఏళ్లుగా చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ఏసియా సమాఖ్యకు ఉపాధ్యక్షుడుగా కూడా ఉన్నారు. లోక్‌సభలో కైసర్‌గంజ్ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బ్రిజ్‌భూషణ్‌ను అందరూ శక్తిశాలి అని పిలుచుకుంటారు. యువకునిగా ఎక్కువకాలం అయోధ్యలోని అఖాడాల్లోనే గడిపాడు. ఐదుసార్లు బిజెపి ఎంపిగా ఎన్నికయ్యాడు. 2009లో ఎస్‌పి అభ్యర్థిగా కూడా ఎన్నికయ్యాడు. గతంలో గోండా, బలరామ్‌పూర్‌లనుంచి ఎన్నికయితే ఇపుడు కైసర్‌గంజ్ నుంచి ఎన్నికయ్యారు. హిందూత్వ సిద్ధాంతాలను బలంగా నమ్మే శరణ్‌సింగ్ ఆర్‌ఎస్‌ఎస్, విహెచ్‌పిలతో మంచి సంబంధాలున్న వ్యక్తి. 1989లో అయోధ్యమసీదు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. కర్‌సేవకునిగా చెప్పుకునే బ్రిజ్‌భూషణ్ బాబ్రీ మసీదు ఉద్యమంలోకూడా పాల్గొన్నాడు. ఎల్‌కె అద్వానీ, ఎంఎంజోషి, ఉమాభారతి, కల్యాణ్ సింగ్‌లతో పాటు బ్రిజ్‌భూషణ్‌పేరు కుడా ఆనాడు పోలీసులు నమోదు చేసారు. అదేసమయంలో దావూద్ ఇబ్రహిం గ్యాంగ్ సభ్యులకు సహకరించాడన్న ఆరోపణలున్నాయి. అరుణ్‌గావ్లి అనుచరుడి కాల్చివేతలో నిందితుడిగా కూడా ఉన్నాడు. సుభాష్ ఠాకూర్, జయేంద్ర ఠాకూర్, పరేశ్‌దేశాయ్‌లు అరుణ్‌గావ్లి హత్యకేసులో నిందితుడు. టాడా చట్టం కింద కూడా డికంపెనీతో లింకులున్నాయని కేసులునమోదయ్యాయి. ప్రస్తుతం ఆయనపై హత్యాయత్నం, దాడులు, దోపిడీ కేసులున్నాయి. సుమారు 50కిపైగా విద్యాసంస్థలు నడుపుతున్నాడు. ఫార్మసీ, లా, వ్యవసాయం ఇతర కోర్సులు ఆయన సంస్థల్లో అభ్యసిస్తున్న విద్యార్థులు లక్షమందికిపైగా ఉన్నారు. ప్రతి ఏటా పలువురు విద్యార్థులకు ఫీజులు రాయితీ కూడా ఇస్తుంటాడని తేలింది. ఆతని కుమారుడు ప్రతీక్‌భూషణ్ గోండానుంచి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెజ్లింగ్ సమాఖ్యలో పెద్దకుమారుడు కరణ్‌సింగ్ పాలకవర్గసభ్యుడు



# పవార్, ఉద్ధవ్‌కు షాక్!

## పరిశ్రమల మంత్రి ఉదయ్ సమంత్ సంచలన వ్యాఖ్యలు

**ముంబై, ఏప్రిల్ 28:** మహారాష్ట్రలో మరోసారి పొలిటికల్ వాతావరణం వేడెక్కింది. షిండే వర్గం శివసేన ఎమ్మెల్యే, పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమంత్ సంచలన కామెంట్స్ చేశారు. ఉద్ధవ్ వర్గం శివసేన, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)కి చెందిన 33 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని బాంబు పేల్చారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు పొలిటికల్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వివరాల్లోకి వెళితే, మాజీ సిఎం ఉద్ధవ్ ఠాక్రే గ్రూప్‌లో ఉన్న 13 మంది ఎమ్మెల్యేలు, 20 మంది ఎన్సీపీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు షిండే గ్రూప్‌తో టచ్‌లో ఉన్నారని మంత్రి ఉదయ్ సమంత్ పేర్కొన్నారు. అలాగే మహాబలేశ్వర్‌లోని సిఎం షిండేతో మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే రహస్యంగా సమావేశమయ్యారని అన్నారు. కాగా ఉదయ్ సమంత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎమ్మెల్యేలు ఏక్‌నాథ్ షిండేతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. సిఎంకు మద్దతు తెలిపేందుకు రెడీగా ఉన్నారని స్పష్టం చేశారు. దీంతో ఆయన వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ వర్గం అప్రమత్తమైనట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, ఖర్ఘర్ ఘటన తర్వాత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను ఆ పదవి నుంచి తప్పిస్తారనే చర్చలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. కాగా షిండే వ్యవహార శైలి వల్ల బిజెపి మంత్రులు, నాయకుల్లో ఆగ్రహం పెరుగుతోందని, సిఎం పలు ఫైళ్లను క్లియర్ చేయడం లేదని తెలిసింది. బిజెపి రాష్ట్ర నేతలు హైకమాండ్‌కు సమాచారం అందించినప్పటికీ, కర్ణాటక ఎన్నికల వరకు వేచి ఉండాలని రాష్ట్ర నాయకత్వానికి చెప్పినట్లు వర్గాలు తెలిపాయి.

ఇదే సమయంలో ఎన్సీపి నేత అజిత్ పవార్, బిజెపి నేతలతో టచ్‌లోకి వచ్చినట్లు కూడా తెలుస్తోంది. దీంతో అజిత్ పవార్ మహారాష్ట్రకు కాబోయే ముఖ్యమంత్రి అని ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో అజిత్ పవార్ స్పందించి తన చివరి శ్వాస వరకు ఎన్సీపిలోనే ఉంటానని స్పష్టం చేశారు.

# ఢిల్లీ విమానాశ్రయంలో బాంబు కలకలం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బాంబు ఉందంటూ ఓ యువకుడు పోలీసులకు తప్పుడు సమాచారం ఇవ్వడం కలకలం రేపింది. మొదట బాంబు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే తనిఖీలు చేపట్టారు. చివరికి అదంతా బూటకని తేలడంతో వారు కంగుతిన్నారు. పోలీసుల కథనం ప్రకారం, ఇందిరా గాంధీ విమానాశ్రయంలో బాంబు పెట్టారు..వెంటనే అప్రమత్తం కావాలి అని ఓ యువకుడు పోలీసులకు కాల్ చేసి చెప్పాడు. దీంతో తక్షణమే ప్రత్యేక బృందాలు ఎయిర్‌పోర్టుకు చేరుకొన్నాయి. బాంబు కోసం గాలింపు చేపట్టాయి. అయినా బాంబు జాడ లభించలేదు. దీంతో అధికారులు సదరు యువకుడికి తిరిగి ఫోన్ చేశారు. కానీ అప్పటికే ఆ యువకుడు ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేశాడు. దీంతో ఇదంతా బూటకమని తేలింది. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు అతని ఫోన్ లొకేషన్ తెలుసుకొన్నారు. అతను ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాపూర్ చెందిన 20యేళ్ల జాకీర్‌గా పోలీసులు గుర్తించారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 68.69 కోట్లకు చేరిన వైరస్ కేసులు

## 68.62 లక్షలకు పెరిగిన కరోనా మృతులు

**జెనీవా, ఏప్రిల్ 28:** ప్రపంచదేశాల్లోకరోనా రోజురోజుకూ కొత్త కేసులతో బెంబేలెత్తిస్తోంది. చిన్నదేశాల్లో అయితే మరింతగా ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.69 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.62 లక్షలమందిచనిపోయారు. మరో 39,355 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.87 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకి రాగా 20.50 లక్షలమంది చనిపోయారు. మరో 6419 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.61 కోట్లమందికికరోనాసోకి 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6558 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.15లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.64 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.44 లక్షలమంది చనిపోయారు. మరో 15,593 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,148 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,58,623 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2,58,717మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,745 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.41కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 27,125 మందిచనిపోయారు. రికవరీలు 1.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,58,054 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు ప్రకటించిన హెల్త్‌బులిటెన్ల వివరాలు స్పష్టంచేస్తున్నాయి.

## తెలంగాణ సంపదను కెసిఆర్ కుటుంబం దోచుకుంటోంది!

### సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తెలంగాణ తెచ్చుకుంది ప్రజలకోసం మాత్రమేనని కానీ తెలంగాణలోని సంపదను కేసీఆర్ కుటుంబం దోచుకుంటుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో సీఎల్పీనేత భట్టివిక్రమార్క పాల్గొన్నారు. ఈసందర్భంగా కల్లుగీత కార్మికులు మాటూరి కిరణ్, తీగల గిరి మాట్లాడుతూ బెల్టుషాపులు, చీఫ్‌లిక్కర్ తెచ్చి ప్రభుత్వం మా పొట్టకొడుతుందని, తమ బతుకులు ఆగమవుతున్నాయని, తినేందుకు తిండికూడా సంపాదించుకోలేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం సీఎల్పీ నేత భట్టివిక్రమార్క మాట్లాడుతూ పాదయాత్ర చేస్తున్న తమకు గ్రామప్రజలు పెద్దఎత్తున వచ్చి సాదరంగా ఆహ్వానం పలికారని, ఈ ప్రేమాభిమానాలను ఎప్పటికి గుర్తుంచుకుంటామన్నారు. దశాబ్దాల పోరాటాల తరువాత తెచ్చుకున్న తెలంగాణలో అందరికి అన్ని వస్తాయనుకున్నాం కానీ ఎవ్వరికి ఏమీ రావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, తెచ్చుకున్న తెలంగానలో నీళ్ల రావడంలేదని, నిధులు ప్రభుత్వ పెద్దలే దోచుకుంటున్నారని, ఆత్మగౌరవం లేకుండా పోయిందని, భూమిని పంచడ లేదని, నిరుపేదల జీవితాల్లో ఏమార్పు రావడంలేదని, మిగులుబడ్జెట్‌తో తెచుకున్న రాష్ట్రం అప్పుల పాలైందన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో ఆంధ్రవారు మనకు ఏమీ రాకుండా అడ్డుకుంటున్నారని, తెలంగాణ తెచ్చుకున్నా రాష్ట్రంలో మన పాలకులే మన ప్రజలకు ఏమీ రాకుండా ఇప్పుడు అడ్డుకుంటున్నారని ఆరోపించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్లు

## కారులో తరలిస్తున్న 230 కిలోల గంజాయి స్వాధీనం

### ఇద్దరు నిందితుల అరెస్టు

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లా లంబసింగి ప్రాంతం నుంచి గుట్టుచప్పుడు కాకుండా రాజమండ్రికి చెందిన కోమలి రామకృష్ణ అనే వ్యక్తి కారులో 230 కిలోల గంజాయిని తీసుకువచ్చి షాబాద్ మండలం ఐతాబాద్ గ్రామం వద్ద ధూళ్‌పేట్‌కు చెందిన సూర్యారాజ్‌సింగ్‌కు సరఫరా చేస్తున్న సమయంలో షాబాద్ పోలీసులు, రాజేంద్రనగర్ ఎస్‌ఓటీ పోలీసులు కలిసి వారిద్దరిని పట్టుకున్నారు. డిసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజేంద్రనగర్ డిసిపి ఆర్.జగదీశ్వర్‌రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రాజమండ్రికి చెందిన కోమలి రామకృష్ణ నగరంలోని నిజాంపేట్‌లో ఉంటూ టెన్నీస్ కోచ్‌గా పని చేసేవాడు. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో కోమలి రామకృష్ణ గంజాయిని సరఫరా చేయటం మొదలు పెట్టాడు. రెండున్నర సంవత్సరాలు క్రితం విజయవాడలో గంజాయి సరఫరా చేస్తున్న సమయంలో కంచిచర్ల పోలీసులకు రామకృష్ణ పట్టుబడ్డాడు. కొన్ని రోజులు గంజాయిని సరఫరా చేయటం మాని వేశాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా లంబసింగికి చెందిన కృష్ణ అనే వ్యక్తితో కలిసి అతని ద్వారా ధూల్‌పేట్‌కు చెందిన సూర్యారాజ్‌సింగ్‌కు గంజాయిని సరఫరా చేయటానికి రామకృష్ణ ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ నేపథ్యంలోనే కోమలి రామకృష్ణ తన బంధువులకు చెందిన ఐ 20 కారులో 230 కిలోల గంజాయిని తీసుకుని నగరానికి వచ్చాడు. షాబాద్ మండలం ఐతాబాద్ గ్రామం వద్ద తాను కారులో తీసుకువచ్చిన గంజాయిని ధూల్‌పేట్‌కు చెందిన సూర్యారాజ్ సింగ్‌కు అందజేస్తున్న సమయంలో పోలీసులు ఇద్దరినీ పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 230 కిలోల గంజాయి, ఎనిమిదిన్నర లక్షల నగదు, ఐ 20 కారు, ద్విచక్ర వాహనంతో పాటు మూడు మొబైల్ సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న లంబసింగికి చెందిన కృష్ణ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ విలేకర్ల సమావేశంలో డిసిపి జగదీశ్వర్‌రెడ్డి, అడిషనల్ డిసిపి రష్మీ పెరుమాళ్, ఎస్‌ఓటీ డిసిపి ఎంఎ రషీద్, చేవెళ్ల ఏసిపి ఎస్.ప్రభాకర్, షాబాద్ సిఐ జి.గురువయ్య, ఎస్‌ఓటీ రాజేంద్రనగర్ సిఐ వెంకట్‌రెడ్డితో పాటు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## 30న పరీక్షలను రీ షెడ్యూల్ చేయాలి

### టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఏప్రిల్ 30వ తేదీన ఒకేరోజు నాలుగు శాఖల కొలువులకు పరీక్షలు అనడం అవివేకం అని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఈ ప్రభుత్వంలో నోటిఫికేషన్లు రావడమే గగనంగా మారిందన్నారు. లక్షలాది మంది ఉద్యోగార్థులకు ఇది శాపంగా మారిందన్నారు. ఈ నాలుగు పోటీ పరీక్షల నిర్వహణ తేదీలను రీ షెడ్యూల్ చేయాలని, అందరికి అన్ని పరీఒలకు హాజరు అయ్యే వెసులు బాటు కల్పించాలని, ఈ విషయంలో సిఎం కెసిఆర్ జోక్యం చేసుకోవాలన్నారు.

## సిఎం కెసిఆర్ రైతు వ్యతిరేకి

### వైఎస్సార్‌టిపి పిఎసి సభ్యుడు పిట్టా రాంరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌రైతు పక్షపాతి కాదని, రైతు వ్యతిరేకి అంటూ వైఎస్సాఆర్‌టిపి పిఎసి సభ్యులు పిట్టా రాంరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అకాల వర్షాలకు రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత నెల మార్చి 23న సిఎం కెసిఆర్ రూ.10వేలు ఇస్తామని హామి ఇచ్చాడని, ఇంటికి వెళ్లేలోపు అకౌంట్‌లో పడతాయని చెప్పారన్నారు. నెల రోజులు దాటిని ఒక్క రూపాయి పడటం లేదన్నారు.

రూ.10వేలు ఇస్తామని చెప్పి పంగనామాలు పెట్టారన్నారు. రెండున్న లక్షల ఎకరాలు కాదు, లక్ష ఎకరాలు అంటున్నారు. కనీసం ఒక్క ఎకరానికి సహాయం ఇచ్చింది లేదన్నారు. రాష్ట్రంలో రైతులు ఆవేదనలో ఉన్నారన్నారు. ఆప్ కి బార్ కిసాన్ సర్కార్ అని చెప్పే కెసిఆర్ రైతులను నట్టేట ముంచారన్నారు. రాష్ట్రంలో వైఎస్ షర్మిల మూడు రోజులు పాటు పర్యటన చేయనున్నారని, పంట నష్టపోయిన రైతులను కలుస్తారన్నారు. ఈ నెల 29న ఉమ్మడి వరంగల్ జిల్లా, 30న ఉమ్మడి ఖమ్మం, మే 1న పాలేరు నియోజకవర్గంలో పర్యటన చేస్తారన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు 46

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 28:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 46 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,562పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5732 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,88,047మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,101 మంది కోలుకోగా (99.47శాతం) శుక్రవారం 55 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 350కు చేరింది. శుక్రవారం జిహెచ్‌ఎంసి పరిధిలో 18 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# అవినీతి ఎమ్మెల్యేల జాబితాను సిఎం బహిర్గతం చేయాలి

### ● టిపిసిసి అధికార ప్రతినిధి మానవతారాయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** అవినీతి పరుల ఎమ్మెల్యేల జాబితాను సిఎం కెసిఆర్ బహిర్గతం చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి మానవతా రాయ్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దళితబంధుపై బిఆర్ఎస్ బందిపోట్లు దాడి చేస్తున్నాయన్నారు. దళితబంధు లబ్దిదారుల నుంచి లక్షలు వసూలుచేస్తున్నారని సిఎం కెసిఆర్ స్వయంగా ఒప్పుకున్నారన్నారు. తమ ఎమ్మెల్యేలు అవినీతి చేస్తుంటే గుడ్డిగా కళ్లు మూసుకుని సిఎం కెసిఆర్ కాపాడుతున్నారన్నారు. అవినీతి పరుల ఎమ్మెల్యేల జాబితాను సిఎం బహిర్గతం చేయాలన్నారు. బిఆర్ఎస్ దోపిడికి అంతే లేకుండా పోయిందన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలో కెసిఆర్, మద్యం కమిషన్‌లతో కవిత, భూ కుంభకోణంలో కెటిఆర్ దోచుకుంటే, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అంతా అందిన కాడికి దోచుకుంటున్నారు.

సొంత పిల్లలు తప్పు చేసినా జైలుకు పంపుతూ అన్న కెసిఆర్, ఇప్పుడు తన ఎమ్మెల్యేలు అవినీతి చేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. దళితబంధులో అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు, ఏసిబి, సిబిఐకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. టిపిసిసి జనరల్ సెక్రటరీ చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ దళితబంధులో తన ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. మేము కొండలను మింగితే, మీరు గుట్టలను మింగండని కెసిఆర్ స్వయంగా తన ఎమ్మెల్యేలకు చెప్పున్నారన్నారు. దళితబంధు అవినీతిలో ఎమ్మెల్యేలు, అధికారులు కుమ్మక్కై వాటాలు పంచుకున్నారన్నారు.

**అవినీతి చిట్టా ఉంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?: వైఎస్ షర్మిల**

అవినీతి చిట్టా ఉంటే వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం ట్వీట్ చేశారు. తప్పు చేస్తే నా బిడ్డ అయినా, కొడుకైనా వదిలిపెట్టేది లేదు, జైలుకు పంపడే అన్న కెసిఆర్, ఇప్పుడు నీ ఎమ్మెల్యేలు అవినీతి చేస్తున్నారని ఒప్పుకున్నారని, మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. దళిత బంధులో రూ.మూడు లక్షలు లంచం తీసుకుంటున్నారని, వాళ్ల చిట్టా ఉందని చెప్పున్న మరి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. పార్టీ నుంచి ఎందుకు బహిష్కరించడం లేదన్నారు. ఎవరో అనామకుడు ఫిర్యాదు చేస్తే ఆలోచించకుండా మంత్రిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారని, మరి అవినీతి ఎమ్మెల్యేలను ఎందుకు బహిష్కరించడం లేదన్నారు. మీ ఎమ్మెల్యేలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు కర్ర కాల్చి వాతపెడతారన్నారు.

## ఉపాధ్యాయులకు కుటుంబ సంక్షేమ నిధి

**కొత్త పథకాన్ని ప్రారంభించనున్న టిఎస్ యుటిఎఫ్**

**మే 2న నల్గొండలో ప్రారంభించనున్న నేతలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** అకాల మరణం చెందుతున్న ఉపాధ్యాయుల కుటుం బాలను ఆదుకోవడం కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) సరికొత్త పథకాన్ని ప్రారంభిం చనుంది. అర్ధాంతరంగా మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించి స్వాంతన చేకూర్చాలనే ఉద్దేశంతో కుటుంబ సంక్షేమ నిధి(ఎఫ్‌డబ్ల్యూఎఫ్) పథకానికి శ్రీకారం చుట్టింది. నల్గొండ జిల్లా టీఎస్ యూటీఎఫ్ కార్యాలయం కేంద్రంగా సంఘ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో ఈ పథకం అమలు జరగనుంది. ఈ పథకాన్ని మే 2న నల్గొండలో ప్రారంభించనున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ఒక్కరి కోసం అందరూ.. అందరి కోసం ప్రతి ఒక్కరూ అనే నినాధంతో పరస్పర సంఘీబావం ప్రాతిపదికన జూన్ 30లోపు ఈ పథకంలో చేరి.. జులై 1 తరువాత నుంచి మరణించిన టీఎస్ యూటీఎఫ్ సభ్యుల కుటుంబాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందజేయనున్నట్టు తెలిపారు. కనీసంగా 5వేల మందిని ఇందులో సభ్యులుగా చేర్పించి.. ప్రతి ఒక్కరి నుంచి రూ. 100 చొప్పున విరాళం వసూలు చేసి మరణించిన ఉపాధ్యాయుడి కుటుంబానికి 15 రోజుల్లో రూ. 5 లక్షలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఈ పథకం నిర్వహణ కోసం జనరల్ కౌన్సిల్, కార్యవర్గం, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అనే మూడు దొంతరల పాలకవర్గం ఎన్నుకోబడు తుందన్నారు. పూర్తిస్థాయి పాలకవర్గం ఏర్పడే వారకు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీనే ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యవర్గంగా రాష్ట్ర ఆఫీస్ బేరర్లుగా వ్యవహరిస్తారని చావ రవి తెలిపారు. ప్రస్తుతం సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో నిర్ణయం మేరకు చావ రవి ఛైర్మన్‌గా, వైస్ ఛైర్మన్‌గా కె జంగయ్య, కార్యదర్శిగా ఎం రాజశేఖర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా టి లక్ష్మారెడ్డి, కోశాధికారిగా జి నాగమణి వ్యవహరిస్తారని తెలిపారు.

## అధ్వాన్నంగా రైతుల పరిస్థితి వెంటనే వారిని ఆదుకోవాలి

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతుల పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని, వెంటనే వారిని ఆదుకోవాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా వడగళ్ల వర్షాలతో పంటలు, పండ్ల తోటలు భారీగా దెబ్బతిన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున నాలుగు బృందాలు వడగళ్ల వర్షాలు పడిన ప్రాంతాలను పర్యటించి నష్టం వివరాలు, గ్రామాలలో పంటల కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తారన్నారు. రాష్ట్రంలో ఇంత జరుగుతుంటే కెసిఆర్ ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ మినిమం గవర్నెన్స్, మాక్సిమమ్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి మాట్లాడుతూ గత 50 సంవత్సరాలలో ఎన్నడూ ఇలాంటి విపత్కర పరిస్థితి లేదన్నారు. ఎండకాలంలో అప్పుడప్పుడు వడగళ్ల వర్షాలు పడేవి కాదని, కానీ ఒకే సీజన్‌లో ఈ విధంగా పదేపదే భారీ వడగళ్ల వర్షాలు పడటం చూడలేదన్నారు. ముఖ్యమంత్రి స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశానికి ఒక్కసారి కూడా పోలేదన్నారు.

వడగళ్ల వర్షాలకు, భారీ వర్షాలకు ప్రకృతి వైపరిత్యాలకు గత ఖరీఫ్ సీజన్‌లో ఈ రబీ సీజనల్‌లో తెలంగాణలో పంటలు తీవ్రంగా నష్టపోయి రైతులు దిగాలు పడ్డారన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో వ్యవసాయం అత్యవసర పరిస్థితి అగ్రికల్చర్ ఎమర్జెన్సీ వెంటనే ప్రకటించి రైతులను అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వడగళ్ల వర్షాలకు దెబ్బతిన్న వరి పంటకు రూ.20వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పండ్లు, కూరగాయలకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వడగళ్ల వర్షాలు పడుతుంటే కెసిఆర్ మహారాష్ట్రలో పార్టీ పనిలో బిజిగా ఉన్నారన్నారు. రైతులను ఆదుకోవాలన్న ధ్యాస లేదన్నారు.

# తెలుగుభాష ఔన్నత్యంపై సమాలోచన సదస్సు

### తెలుగు విశ్వవిద్యాలయంలో వైభవంగా సాగుతున్న ఎన్టీరామారావు శతజయంతి ఉత్సవాలు

**హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో గత మూడు రోజులుగా వైభవంగా జరుగుతున్న డా. నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల్లో శుక్రవారం మూడవరోజు విశ్వ విద్యాలయంలోని సమావేశ మందిరంలో విశ్వవిద్యాలయ భాషాభివృద్ధి పీఠం ఆధ్వర్యంలో తెలుగుభాషా ఔన్నత్యంపై సమాలోచన సదస్సు ఎంతో ఆసక్తికరంగా, ఉపయుక్తం జరిగింది. ఆచార్య జి.ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య టి.కిషన్‌రావు, విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ భట్టురమేష్ హాజరయ్యారు. సదస్సులో భాషాభివృద్ధిలో పత్రికల పాత్ర అనే అంశంపై సీనియర్ సంపాదకుడు డా. కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పత్రికలకు భాషే ఇంధనమని, ప్రాంతీయ భాషల అభివృద్ధితోనే పత్రికలు వర్ధిల్లుతాయని స్పష్టం చేశారు. తొలినాళ్లలో పత్రికల ద్వారా నార్ల వెంకటేశ్వరరావు, గోరాశాస్త్రి తదితరులు తెలుగుభాషకు చేసిన కృషి అనితరసాధ్యమన్నారు. నేటికీ తమిళ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రాంతీయ భాషాభిమానం తెలుగురాష్ట్రాల్లో ఎన్టీరామారావు తర్వాత కనసాగడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు. భాష ఔన్నత్యం అంశంపై ఆచార్య వెన్నెలకంటి ప్రకాశం ప్రసంగిస్తూ భాషలన్నీ మానవ సంపర్క సాధనాలేనని, అన్నింటికీ భాషే ఆధారంగా నిలుస్తుందని, మనిషి మనుగడకు, కల్పనాశక్తికి భాషేమూలమని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ఆచార్య పి.వారిజారాణి తెలుగు చలనచిత్రాలలో ఎన్టీఆర్ భాషా ప్రయోగాలనే అంశంపై మాట్లాడుతూ ఎన్టీరామారావుని దృష్టిలో పెట్టుకొని సినీరచయితలు సినిమాకు ఎంతో సందర్భోచితంగా సంభాషణలు, గీతాలను వ్రాసేవారని, తద్వారా ఆయన నటనా కౌశలం ప్రేక్షకుల మదిని అమితంగా దోచుకునేదని పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధిలో భాషా ప్రాధాన్యతపై ఆచార్య గారపాటి ఉమామహేశ్వరి మాట్లాడుతూ జాతీయ స్థూల ఉత్పత్తిలో 85శాతం వరకు మాతృభాషల ద్వారానే సమకూరుతుందని అభిప్రాయపడ్డారు. భాషలన్నీ గొప్పవేనని, వాటిని వాడుకుంటేనే విస్తృతమవుతాయని, వాడకం తగ్గితే ఆర్థికాభివృద్ధి కుంచించుకుపోతుందని స్పష్టం చేశారు. తెలుగు విశ్వవిద్యాలయ విశ్రాంతాచార్యులు ఆచార్య వడ్లా సుబ్రహ్మణ్యం తెలుగు భాషకు ఎన్టీఆర్ చేసిన సేవ అనే అంశంపై ప్రసంగిస్తూ తెలుగు భాషాభిమానులలో డా. నందమూరి తారక రామారావు అగ్రగణ్యుడు, హిమశిఖరం లాంటివారని కొనియాడుతూ ఆయనతో ఉన్న అనుబంధం, జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సదస్సుకు తెలుగు విశ్వవిద్యాలయ భాషాభివృద్ధి పీఠాధిపతి డా. వై.రెడ్డిశ్యామల సమన్వయకర్తగా వ్యవహరించారు.



సదస్సులో పాల్గొన్న వక్తలు

**తెలంగాణ రచయితల పుస్తకాల ముద్రణకు విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయం**

తెలంగాణ తెలుగు రచయితలకు తమ రచనలను ముద్రించుకోవడానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయం అందజేస్తుందని రిజిస్ట్రార్ తెలిపారు. తెలుగుభాష, సాహిత్యం, కళలు, చరిత్ర, సంస్కృతికి సంబంధించిన సృజనాత్మక, పరిశోధనాత్మక, విమర్శ నాత్మక రచనల్లిన ఆర్థిక సహాయం కోసం పంపవచ్చాన్నారు. రచయితలు తమ దరఖాస్తును పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని విస్తరణ సేవావిభాగం నుండి లేదా విశ్వ విద్యాలయం వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తెలుగుయూనివర్సిటీ.ఏసి.ఇన్ నుండి పొంద వచ్చునని, దరఖాస్తును పూర్తిచేసి ఏదేని ముద్రణా సంస్థ నుండి పొందిన ఒక కొటేషన్‌ను తీసుకొని దరఖాస్తుకు జతపరచాలని సూచించారు. దరఖాస్తును 31-05-2023 తేదీలోగా ఇన్‌చార్జ్, విస్తరణ సేవావిభాగం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్ పక్కన, హైదరాబాద్-500004 చిరునామాకు పంపాలని విశ్వవిద్యాలయం కోరింది.

## మే 2న రాజీవ్ స్వగృహ ప్లాట్లకు లాటరీ: హెచ్‌ఎండిఎ

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** రాజీవ్ స్వగృహ బండ్లగూడ, పోచారంలలో మిగిలిన ప్లాట్లకు సంబంధించిన లాటరీని మే 2వ తేదీన తీయనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు టోకెన్ మొత్తాన్ని చెల్లించిన వారు మాత్రమే అర్హులు. వచ్చిన దరఖాస్తులను అన్నింటికి సంబంధించి మే 2వ తేదిన ఉదయం 11గంటలకు లాటరీ నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. మరింత సమాచారం కోసం వెబ్‌సైట్‌లో చూడవచ్చునన్నారు.

## ఔటర్ రింగ్ రోడ్డు టోల్ లీజు భారీ కుంభకోణం

### బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఔటర్ రింగ్‌రోడ్డు టోల్ లీజు ఒక భారీ కుంభకోణం అని బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 158 కిలోమీటర్ల హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై టోల్ వసూలుకు 30 సంవత్సరాల సుదర్ఘీ కాలం పాటు ఐఆర్‌వి ఇన్‌ఫ్రా లిమిటెడ్ కంపెనీకి లీజులు ఇవ్వడం అన్యాయం అని, అక్రమం అని, ఇది చట్ట విరుద్ధం అన్నారు. 30 సంవత్సరాల లీజు మొత్తం రూ.7380 కోట్లు ఒకే సారి వసూలు చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకోవాలని ప్రయత్నించడం దుర్మార్గం అన్నారు. ఒక పక్క గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వం ఓఆర్ఆర్ నిర్వహణను గాలికి వదిలేసి, లీజు డబ్బులు మాత్రం ఒకేసారి వసూలు చేసుకోవడంలో ఏ మాత్రం ఔచిత్యం లేదన్నారు. లీజు డబ్బులను దశల వారీగా వసూలు చేసినట్లైయితే, ఇంకా ఎక్కువ సొమ్మును రాబట్టుకునే సదుపాయం ఉండడంతో పాటు భవిష్యత్తులో మౌలిక వసతులను రోడ్డును ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తు ఆదాయం కూడా ఇప్పుడే వసూలు చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఎక్కడిది అని ప్రశ్నించారు. ఓఆర్ఆర్ ప్రధాన రహదారితో పాటు సర్వీసు రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. లైటింగ్ చాలా ప్రాంతాలలో లేదన్నారు.

# పంట నష్టం తెలుసుకునేందుకు నాలుగు బృందాల నియామకం

**కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్**


**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వడగళ్లతో నష్టపోయిన పంటల వివరాలు తెలుసుకుని రైతులను పరామర్శించేందుకు సీనియర్ కాంగ్రెస్ నాయకులతో నాలుగు బృందాలను టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నియమించారని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. క్షేత్రస్థాయిలో వెళ్లి రైతులతో మాట్లాడి, ప్రత్యక్షంగా పరిస్థితులు పరిశీలించి, పంట నష్టం వివరాలు, పంటల కొనుగోల్లు, జరుగుతున్న ఆలస్యం, తదితర అంశాలపై నివేదికలు ఇవ్వాలని సూచించారన్నారు.

బృందం 1లో మెదక్, రంగారెడ్డి జిల్లాలకు ఛైర్మన్‌గా గడ్డ ప్రసాద్‌కుమార్, సభ్యులుగా రామోహన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి బృందం 2లో కరీంనగర్, ఖమ్మం జిల్లాలు ఛైర్మన్‌గా బలరాం నాయక్, సభ్యులుగా కొండా సురేఖబృందం 3లో నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు ఛైర్మన్‌గా జీవన్‌రెడ్డి, సభ్యులుగా పుష్పలీల, సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని, బృందం 4లోల వరంగల్ జిల్లా ఛైర్మన్‌గా అనిల్‌కుమార్, సభ్యులుగా పద్మావతిరెడ్డి, రాములు నాయక్‌లు ఉన్నారు.

కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డిలు కమిటీలను సమన్వయం చేస్తారన్నారు. నాలుగు బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడి, ప్రత్యక్షంగా పరిస్థితులను పరిశీలించి, పంట నష్టం వివరాలు, పంటల కొనుగోల్లు, జరుగుతున్న ఆలస్యం తదితర అంశాలపై నివేదిక ఇవ్వాలన్నారు. నష్టం వివరాలు అంచనా వేశాక, పంట కొనుగోలు, ప్రభుత్వం నిర్లక్ష్యం తదితర అంశాలపై సమావేశమై ప్రభుత్వానికి నివేదిక, డిమాండ్‌లు ఇవ్వనున్నారు.

## చారకొండ తహసీల్దార్ కార్యాలయంలో ఎసిబి దాడులు

**అచ్చంపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** చారకొండ తహసీల్దార్ కార్యాలయంలో బాధితుల ఫిర్యాదు మేరకు శుక్రవారం ఎసిబి డిఎస్పీ శ్రీకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. చారకొండ మండలం శేరిఅప్పారెడ్డిపల్లిలో సర్వే నెం.120, 121, 122 లలో మొత్తం 12 ఎకరాల భూమి 12 మందికి విక్రయించారు. గత ఫిబ్రవరి 7న 7 స్లాట్లు బుక్ చేసుకొని తహసీల్దార్ కార్యా లయానికి వస్తే ఫిబ్రవరి 7వ తేదీ నుంచి ఫిబ్రవరి 14 వరకు బుకింగ్ స్లాట్లకు రిజిస్ట్రేషన్లు చేయకుండా తహసీల్దార్ నాగమని, ధరణి ఆపరేటర్ రాజులు ఇబ్బందులకు గురిచేశారు.



స్వాధీనం చేసుకున్న నగదు

ఒక్కో దస్తావేజుకు రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో ఈ నెల 13న 4 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. వాటికి సంబంధించి రూ.1లక్ష ఇవ్వాలని సూచించారు. 10 రోజుల వరకు దస్తావేజులు సదరు వ్యక్తులు ఇవ్వకపోవడంతో అతను చేసేదేమి లేక మహబూబ్‌నగర్‌లోని ఎసిబి కార్యాలయంలో సంప్రదించాడు. ఏసీబీ అధికారుల సూచన మేరకు 75వేలు ఇవ్వాలని సూచించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1.30 తహసీల్దార్, ఆపరేటర్ రాజులను సంప్రదించి డబ్బులు తీసుకొచ్చానని సూచించడంతో బయట వీఆర్ఎ భర్త వెంకటయ్యకు ఇవ్వాలని చెప్పడంతో అతనికి డబ్బులు ఇస్తుంటే ఎసిబి డీఎస్పీ శ్రీకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో దాడులు చేసి పట్టుకున్నారు. తహసీల్దార్ నాగమణి, ధరణి ఆపరేటర్ రాజు, వెంకటయ్యలను అదుపులోకి తీసుకున్నామని, శనివారం నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని ఆయన పేర్కొన్నారు.

# దళితబంధు కాజేసిన నాయకులపై చర్యలు తీసుకోవాలి



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

### ● సిఎం కెసిఆర్ మాటలు నీటి మూటలు
### ● కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** దళితబంధు కాజేసిన నాయకులపై సిఎం కెసిఆర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇంధిరాభవన్‌లో శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. దళిత సమాజం తలదించుకునేలా కేవలం ఆరోపణలకే, ఎటువంటి ఆధారాలు లేకున్నా ఉపముఖ్యమంత్రి పదవి నుండి తాటికొండ రాజయ్యను సిఎం కెసిఆర్ తొలగించా రన్నారు. దళిత బంధు పథకంలో ఒక్కొక్కరి నుండి రూ.2 లక్షల నుండి 3 లక్షల వరకు వసూలు చేస్తున్నారని, ఆధారాలు ఉన్నాయని స్వయంగా సిఎం కెసిఆర్ చెబుతున్నా అవినీతిపరులు, కమీషన్లకు కక్కుర్తి పడిన ప్రజాప్రతినిధులపై ఎందుకు చర్యలు చేపట్టడం లేదని నిలదీశారు. సిఎం కెసిఆర్ దళిత బంధు పథకాన్ని నీరుగార్చుతున్నారని ఆయన విమర్శించారు. అవినీతి పరులపై సిఎం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

కల్యాణలక్ష్మి లబ్ధిదారులందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. దళితుల సంక్షేమం కోసం కేటాయించిన నిధులు సైతం వెచ్చించకపోతే ప్రయోజనం ఏముందని, ఎన్ని లక్షల బడ్జెట్ ప్రవేశపెడితే ఎం లాభమని అన్నారు. నిరుద్యోగ ఖాళీలు భర్తీచేస్తే వేతనాలు చెల్లించే స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం లేదని అన్నారు. దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడిన ప్రజాప్రతినిధులు ఏ స్థాయిలో ఉన్నా చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధర రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో దారుణం

### లాడ్జి మూడో అంతస్తు నుంచి వాచ్‌మన్‌ను తోసేసిన డాన్సర్లు

### ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాధితుడు మృతి

### నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్‌లోని ఇందిరానగర్‌లోని రాఘవ గెస్ట్‌హౌజ్ లాడ్జిలో దారుణం చోటుచేసుకుంది. మద్యంమత్తులో నలుగురు డ్యాన్సర్లు వాచ్‌మన్‌ను మూడోఫ్లోర్ నుంచి తోసేసారు. తీవ్రంగా గాయపడిన వాచ్‌మన్ యాదగిరి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ నెల 20న షూటింగ్ నిమిత్తం చెన్నై నుంచి వచ్చిన నలుగురు డ్యాన్సర్లు రాఘవ గెస్ట్‌హౌజ్ లాడ్జిలో రూం బుక్ చేసుకుని ఉంటున్నారు. అయితే గురువారం అర్థరాత్రి నలుగురు డ్యాన్సర్లు మద్యం మత్తులో హోటల్ సిబ్బందితో గొడవకు దిగారు. దీంతో సిబ్బంది విషయాన్ని వాచ్‌మన్ యాదగిరికి తెలియజేశారు. యాదగిరి వచ్చి వారిని సముదాయించే ప్రయత్నం చేశాడు. అయినా వినని డ్యాన్సర్లు వాచ్‌మన్‌తో వాగ్వాదానికి దిగారు. ఇదే క్రమంలో డ్యాన్సర్లు యాదగిరిని మూడో ఫ్లోర్ నుంచి నెట్టివేశారు. ఈ ఘటనలో హాస్పిటల్లో చికిత్స పొందుతూ యాదగిరి మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న బంజారాహిల్స్ పోలీసులు మణికంఠ, దిన అనే ఇద్దరు డ్యాన్సర్లను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు నరేష్, నాగరాజు పరారీలో ఉన్నట్లు తెలుస్తున్నది. యాదగిరి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని మృతుడు యాదగిరి కుటుంబసభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## దేశానికి కీర్తి తెచ్చిన ఒలింపిక్ ఛాంపియన్‌లకు మద్దతుగా నిలుద్దాం

### క్రీడాకారులకు మంత్రి కెటిఆర్ పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్28:** రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రజ్ భూషణ్‌పై వచ్చిన లైంగిక దాడి ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. వారికి న్యాయం జరిగేదాకా వారికి సపోర్ట్‌గా నిలబడాలని క్రీడాకారులు, యువతీ, యువకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం ఓ ట్వీట్‌లో మంత్రి కెటిఆర్ ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఈ ఒలింపిక్ ఛాంపియన్లు మన దేశానికి కీర్తిని తీసుకొచ్చినప్పుడు మనం సంబరాలు చేసుకున్నాం. ఇప్పుడు న్యాయం కోసం పోరాడుతున్నప్పుడు వారితో పాటు నిలబడి మన సంఘీభావాన్ని తెలియజేద్దాం అంటూ ట్వీట్ చేశారు. రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్‌పై వచ్చిన తీవ్రమైన లైంగిక వేధింపుల ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి న్యాయం చేయాలని, అంత దాకా వారికి తెలంగాణ సపోర్టుగా నిలుస్తుందని, తన మద్దతు ఉంటుందని మంత్రి కెటిఆర్ తెలిపారు.

## లైబ్రేరియన్స్ పరీక్షకు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ కమిషనరేట్, టెక్నికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని లైబ్రేరియన్స్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పరీక్షకు వారం రోజుల ముందు నుంచి హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. మే నెల 17న ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షను నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. పరీక్ష షెడ్యూల్‌లో ఎటువంటి మార్పు లేదని స్పష్టం చేశారు. పరీక్షను సీబీఆర్టీ పద్ధతిలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## దళిత బంధులో అవినీతి

### సిఎం వ్యాఖ్యలను హైకోర్టు సుమోటోగా తీసుకోవాలి

### ఎసిబి డిజి సిఎం కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వాలి: బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు



శుక్రవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై సిఎం కెసిఆర్ మాట్లాడాలని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతి చిట్టా ఉందని, దళిత బంధులో ప్రజాప్రతినిధులు మూడు లక్షల నుంచి ఐదు లక్షల వరకు తీసుకుంటున్నారని సిఎం కెసిఆర్ స్వయంగా చెప్పారని, దీన్ని హైకోర్టు సుమోటోగా తీసుకోవాలన్నారు. అంతేకాకుండా సిఎం కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వాలన్నారు. దళితబంధులో అవినీతి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా, తప్పు చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలను కెసిఆర్ వెనకేసుకొస్తున్నారన్నారు. దళితబంధులో జరుగుతున్న అవినీతిపై సిఎం కెసిఆర్ హైకోర్టుకు లేఖ రాయాలన్నారు. లేకపోతే ఏసిబి డిజికి అవినీతి చిట్టా వివరాలివ్వాలన్నారు. ఈ రెండు జరగకపోతే ఏసిబి డిజి సుమోటోగా కేసు నమోదు చేసి సిఎం కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వంలో అవినీతి జరుగుతుందని తెలిసినా ఎటువంటి చర్యలు తీసుకోని కెసిఆర్ ముఖ్యమంత్రి సీటులో కూర్చునే అర్హత లేదన్నారు. ఉద్యోగ పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను ప్రభుత్వం అమ్ముకుంటుందని రఘునందన్‌రావు ఆరోపించారు.

## రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** సాంకేతిక కారణాలతో తెలంగాణ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం ఏర్పడింది. సర్వర్ డౌన్ కావడంతో రిజిస్ట్రేషన్ సేవలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. పలువురు రిజిస్ట్రేషన్ చేసేందుకు గంటల తరబడి ఎదురు చూశారు. ఒక్కో రిజిస్ట్రేషన్‌కు గంటల కొద్ది సమయం పడుతుండటంతో స్లాట్ బుక్ చేసుకున్న వారికి తిప్పలు తప్పడం లేదు. కాగా గత రెండు మూడు రోజులుగా తరచూ ఇదే పరిస్థితి ఏర్పడిందని పలువురు చెబుతున్నారు.

# మద్దతు ధరలకు పంటల కొనుగోళ్లు

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి




**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** తెలంగాణలో పంటలకు మద్దతు ధర ఇచ్చి కొనుగోళ్లు చేస్తున్నట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. వ్యవసాయానికి తాము అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన సదస్సులో మాట్లాడుతూ అత్యధిక మండికి ఉపాధి కల్పించే ఈ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. అందుకే సాగునీరు, కరెంటు, రైతు బంధు, రైతు బీమాతో భరోసా ఇస్తున్నామని వెల్లడించారు. రైతుల ఆదాయం రెట్టింపు సంగతి పక్కనపెడితే సాగు పెట్టుబడి రెట్టింపు అయ్యిందన్నారు. పంటల మార్కెటింగ్ ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. వ్యవసాయం బలోపేతం అయితే దేనిమీద ఆధారపడిన వారు వారి కాళ్ల మీద వాళ్లు నిలబడతారన్న విశ్వాసంతో ప్రణాళికాబద్ధంగా వెళుతున్నామన్నారు. తాము తీసుకున్న చర్యల కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల్లో తెలంగాణ అగ్రభాగాన నిలబడిందని పేర్కొన్నారు. ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను పెంచడం వల్ల రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు. తెలంగాణలో యాసంగిలో వేరుశెనగ సాగుకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఇస్తున్నామని తెలిపారు. అఫ్లాటాక్సిన్ రహిత తెలంగాణ వేరుశెనగకు మంచి డిమాండ్ ఉందని చెప్పారు. మత్స్య, జీవాల పెంపకం ప్రోత్సాహంతో తెలంగాణలో గణనీయంగా వాటి ఉత్పత్తి పెరిగిందని పేర్కొన్నారు. ఈ సదస్సులో ఉద్యాన విశ్వవిద్యాలయం విసి నీరజాప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎల్ చరిత్రలోనే లక్నో సూపర్ జెయింట్స్ సూపర్ విక్టరీ

### ఐదు వికెట్ల నష్టానికి 257 పరుగుల భారీ స్కోరు

### 56 పరుగుల తేడాతో పంజాబ్ జట్టు ఓటమి




**మొహాలి, ఏప్రిల్ 28 :** ఐపిఎల్ 2023సీజన్‌లో 38వ మ్యాచ్‌లో పంజాబ్‌కింగ్స్ బౌలర్లు బెంబేలెత్తిపోయే విధంగా లక్నో బ్యాటర్లు చెలరేగిపోయారు. నిర్ణీత 20 ఓవర్లలో ఐదు ఇకెట్ల నష్టానికి 257 భారీ స్కోరుచేసి పంజాబ్‌కింగ్స్‌కు 258 పరుగుల లక్ష్యం విధించారు. ఐపిఎల్ టోర్నీ చరిత్రలోనే లక్నోసూపర్‌జెయింట్స్ రెండో అత్యధిక స్కోరును నమోదుచేసింది. టీమ్‌లో ఇద్దరు బ్యాటర్లు అర్ధసెంచరీలు నమోదుచేయగా మరో ఇద్దరుకూడా మెరుగైన స్కోరును అందుకున్నారు. దాంతో పంజాబ్‌కింగ్స్ ముందు ఊహించనంత భారీ స్కోరు లక్ష్యంగా నిలిచింది. తర్వాత బ్యాటింగ్‌కకు వచ్చిన శిఖర్‌ధావన్ కెప్టెన్సీలోని పంజాబ్‌కింగ్స్ చివరికంటూ పోరాడినా భారీ తేడాతోనే ఓటమి చవిచూసింది. 20 ఓవర్లలో 201 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనితో 56 పరుగుల తేడాతో లక్నో సూపర్‌జెయింట్స్ విక్టరీ సాధించింది.

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన లక్నోసూపర్‌జెయింట్స్ జట్టులో మార్కస్ స్టొయినిస్ 40 బంతుల్లో ఆరుఫోర్లు, ఐదు సిక్స్‌లతో 72 పరుగులుచేసి అర్ధసెంచరీ నమోదుచేసాడు. అలాగే కైల్ మేయర్స్ 24 బంతుల్లో ఏడు ఫోర్లు, నాలుగు సిక్స్‌లు 54 పరుగులుచేసి రెండో అర్ధసెంచరీ నమోదుచేసాడు. నికొలస్‌పూరన్ 19 బంతుల్లో ఏడుఫోర్లు, ఒకసిక్స్‌తో 45 పరుగులుచేయడంలో అప్పటికే స్కోరు 150వరకూ చేరింది. వీరితోపాటు ఆయుష్ బదోని 24 బంతుల్లోమూడు ఫోర్లు, మూడు సిక్స్‌లతో 43పరుగులుచేసి విధ్వంసకర రీతిలో హిట్టింగ్‌చేసారు. ఈ నలుగురు దెబ్బకు పంజాబ్‌కింగ్స్ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. కగిసో రబాడ రెండు వికెట్లుతీస్తే అర్షదీప్‌సింగ్; శామ్‌కరన్, లివింగ్‌స్టోన్ చెరొక వికెట్‌తీసారు. టాస్‌గెలిచిన పంజాబ్‌కెప్టెన్ శిఖర్‌ధావన్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దాంతో కైల్‌మేయర్స్‌తోకలిసి లక్నో ఇన్నింగ్స్ ప్రారంభించిన కెఎల్‌రాహుల్ తొమ్మిది బంతుల్లో ఒకఫోర్, ఒక సిక్స్‌తో 12 బంతులకు మొదటిలోనే ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన బదొనితోకలిసి కైల్‌మేయర్స్ సిక్సర్లమోత మోగించాడు. మేయర్స్‌ని రబాడ ఔట్‌చేయగా బదోనిని లివింగ్‌స్టోన్ బోల్తాకొట్టించాడు. కానీ తర్వాత వచ్చిన స్టొయినిస్ మరింత ప్రమాదకర హిట్టింగ్‌చేసాడు. ఆతనికి జోడీగా స్లాగ్ ఓవర్లలో నికొలస్‌పూరన్ కూడా బౌండరీలమోత మోగించడంతో లక్నో టీమ్ స్కోరుబోర్డు పరుగులుతీసింది. 16 ఏళ్ల ఐపిఎల్ చరిత్రలో ఇది రెండో అత్యధికస్కోరు. 2013లో పూణెవారియర్స్‌పై అప్పట్లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్ 263 పరుగులుచేసింది. తర్వాత ఈరోజులక్నోటీమ్ మళ్లీ 257 పరుగులుచేసింది. మళ్లీమూడోస్థానంలో బెంగళూరుటీమ్ 248 పరుగులతో ఉంది. 2016లో గుజరాత్ లయన్స్‌పై ఆర్సీబీ ఈస్కోరు నమోదుచేసింది.

# కృషి, పట్టుదల, ధైర్యం పోతపోసిన ఎన్టీఆర్

### ఎన్టీఆర్ శతజయంతి అంకురార్పణ సభలో ప్రముఖనటుడు రజనీకాంత్

### చంద్రబాబు విజన్ ఉన్న నేత అంటూ ప్రశంసలు

### ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్



శుక్రవారం విజయవాడలో ఎన్టీఆర్ ప్రసంగాల పుస్తకాలను ఆవిష్కరించిన రజనీకాంత్. చిత్రంలో చంద్రబాబునాయుడు, బాలకృష్ణ, అచ్చెన్నాయుడు తదితరులు

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ అంటేనే కృషి, పట్టుదలకు,మొక్కవోని ధైర్యానికి నిదర్శనమని దక్షిణాది సూపర్ స్టార్ రజనీకాంత్ శ్లాఘించారు.రాజకీయాల్లో ఆయన చరిత్రను సృష్టించిన మహానేతని అభివర్ణించారు.తనకు రాజకీ యాల గురించి మాట్లాడాలనే కోరిక ఉందన్నారు. అయితే అందుకు తన అనుభవం,మనస్సు అంగీక రించడంలేదన్నారు. ప్రజల మధ్య నిలిచి పనిచేసే నాయకులు శాశ్వతం ప్రజల హృదయాల్లో నిలిచి పోతారన్నారు.అందుకు ఎన్టీఆర్ తార్కాణమన్నారు. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల అంకుర్పారణ సభ విజయవాడలో ప్రారంభమైంది.శుక్రవారం రాత్రి నగర శివారుల్లోని పోరంకిలోని అనుమోలు గార్డెన్స్‌లో జరిగిన సభ కు ప్రఖ్యాతటీవీ యాంకర్ సుమ కనకాల సమన్వ యకర్తగా వ్యవహారించగా దక్షణాది సూపర్ స్టార్ రజనీకాంత్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎన్టీ ఆర్ కుమారుడు నందమూరి బాలకృష్ణ.టీడీపీ అధి నేత,ఏపీ శాసనసభలో విపక్షనేత చంద్రబాబు ఆయ న సతీమణి లోకేశ్వరి ఇతర కుటుంబసభ్యులు హాజ రయ్యారు.వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ప్రతి మకు నివాళిని అర్పించారు.ఎన్టీఆర్ చారిత్రక ప్రసం గాలపై రెండుపుస్తకాలను శతజయంతి కమిటీ ప్రచురించింది. ఎన్టీఆర్ అసెంబ్లీలో చేసిన ప్రసంగాలు ఒక పుస్తకంగా, ఆయన ప్రజలను చైతన్య పరుస్తూ చేసిన ప్రసంగాలతో మరో పుస్తకాన్ని తీసుకుని వచ్చారు.ఈ రెండు పుస్తకాలను సూపర్ స్టార్ రజనీకాంత్ ఆవిష్కరిం చారు.తొలి ప్రతిని బాలకృష్ణకు,మలి ప్రతిని చంద్రబాబుకు అందజేసారు.ఈ సందర్భంగా రజ నీకాంత్ మాట్లాడుతూ దేశం గర్వించదగిన మహా నేత ఎన్టీఆర్ అన్నారు.ఆయన నటజీవితంలోను, రాజకీయ జీవితంలోను అద్భుతాలను సాధించా రన్నారు.ప్రజలచేత నటుడుగా నిజమైన కథనా యకునిగా అన్పించుకున్న ఎన్టీఆర్ రాజకీయాల్లో, పరిపాలనా రంగంలో తీసుకుని వచ్చిన మార్పులు అపూర్వమైన్నారు.ఎన్టీఆర్ వంటి మహానీయుడు, యుగపురుషుని శతజయంతి ఉత్సవాల అంకు ర్పాణ సభలకు తనను ముఖ్య అతిధిగా తనను ఆహ్వానించిన నందమూరి బాలకృష్ణకు, చంద్రబాబు నాయుడికి ఇతర కుటుంబసభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్‌పై ఉన్న అభి మానంతో ఈ సభకు భారీగా అభిమానులు రావడం సంతోషంగా ఉందన్నారు.ఇంత పెద్దసభను చూస్తుంటే రాజకీయం గురించి మాట్లాడాలని ఉం దన్నారు.అయితే అనుభవం వద్దని ఆపుతోం దన్నారు. ఇటువంటి పెద్దవేడుకల్లో తాను తెలుగు మాట్లాడి చాలా రోజులందన్నారు.ఏదైనా తప్పుగా మాట్లా డితే క్షమించాలన్నారు. ఎలామాట్లాడాలో జ్ఞానం చెబుతుందన్నారు.ఎంత సేపు మాట్లాడా లనేది సభ చెబుతుందన్నారు.ఏం మాట్లాడకూడదో అనుభవం చెబుతుందన్నారు. రాజకీయాలకు సం బంధించి చెవిటి కప్ప పిట్టకథను ఆయన చెప్పారు. పేదల పక్షనా నిలిచిన ఎన్టీఆర్ వారి సంక్షేమానికి అనేకపథకాలను అమలు చేసారన్నారు. ఒడిదు దుకుల్లోను ఆయన నిల్రదొక్కుని అనేక విజ యాలను సాధించారన్నారు.కృష్టిపట్టుదల ఆయన లో ఉందన్నారు.ఎన్టీఆర్ పాతాళ భైరవి తనకు ప్రేరణ అన్నారు.అందుకే భైరవి అనేచిత్రం తొలి దశలో నటించాన్నారు.శ్రీకృష్ణ పాండవీయలో ఎన్టీఆర్ దుర్యోధన పాత్ర తనను ప్రభావితం చేసిం దన్నారు. చంద్రబాబుతో తనకు మూడు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు.తన మిత్రుడు మోహన్ బాబు ఆయనను పరిచయం చేస్తూ భవిష్యత్తులో మంచి నేతగా చంద్రబాబుగా ఎదుగుతారని చెప్పా డన్నారు.తాము భావించినట్లుగానే ఆయన జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అవగాహనతో రాణించగల సమర్డుడన్నారు.



## సూడాన్ నుంచి స్వదేశానికి

### 31 మంది తెలంగాణ వాసుల రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 28:** కలహాలతో అట్టుడుకుతున్న సుడాన్‌లో చిక్కుకున్న 31 మంది తెలంగాణ వాసులు ఇప్పటి వరకు స్వదేశానికి చేరుకున్నారని శుక్రవారం అధికార వర్గాలు తెలిపాయి. సుడాన్ నుంచి భారతీయులను తరలించే ఆపరేషన్ కావేరీలో భాగంగా 17 మంది ఢిల్లీలోని పాలం ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగినట్లు సమాచారం. వీరికి తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ స్వాగతం పలికారు.

అంతేగాక గురువారం మరో 14 మంది ముంబాయి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఢిల్లీలో ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ కౌంటర్లను ఏర్పాటు చేయడం ద్వారా చాలా మందిని హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాలకు పంపించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కూడా కొంతమందికి తాత్కాలిక వసతి కల్పించారు.

## బతుకైనా, చావైనా నీతోనే..

### భర్త చితిపైకి చేరి భార్య రోదన

### సతీసహగమనానికి యత్నం

### మిన్నంటిన ఆర్తనాదాలు

**చర్ల, ప్రభాతవార్త :** చావైనా బ్రతుకైనా నీతోనే .. నువ్వు లేని జీవితం నాకొద్దు నీతో పాటు నన్ను తీసుకుని వెళ్లు .. నన్ను ఆపకండి చనిపోనియండి అంటూ భర్త చితిపై భార్య పడుకుని రోధిస్తూ ఉన్న తీరు పలువురిని కలిచివేసింది. ఈ హృదయ విధారకరమైన గుండాల ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా నీరం గ్రామంలో జరిగింది. వివరాలలోకి వెళితే .. దంతెవాడ జిల్లా అరాన్ పూర్‌లో డీఆర్జీ జవాన్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని మావోయి స్టులు ఐఈడీ బాంబ్ అమర్చి పేల్చిన ఘటనలో 10 మంది జవాన్లు ఓ డ్రైవర్ మృతిచెందారు. ఈ మృతుల్లో బీజాపూర్ జిల్లా నీరం గ్రామానికి చెందిన జవాన్ లఖ్ము ఉన్నారు. దంతెవాడలో అధికారిక లాంఛనాలతో మృతులకు నివాళ్లు అర్పించిన సీఎం భూపేశ్ బఘేల్ వారి త్యాగాలు వృధా కానివ్వం అన్నారు. అనంతరం జవాన్లు మృతదేహాలను వారి వారి స్వగ్రామాలకు పంపించారు. జవాన్ మృతదేహాన్ని చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అనంతరం లఖ్ము మృతదేహాన్ని కుటుంబసభ్యులు అంత్యక్రియలు జరిపందుకు పూను కున్నారు. భర్త అంతిమ యాత్రలో పాల్గొన్న భార్య తూలే మద్కామి భర్త నుండి దూరం అవ్వడాన్ని జీర్ణించుకోలేక పోయింది. ఒక్కసారిగా అతని చితిపై పడుకుని భర్తతో పాటు నేను చనిపోతానని ఇద్దరికి కలిపి పరిలోకానికి పంపించాలని వేడుకుంది. భర్త చితిపై భార్య పడుకుని ఏడుస్తున్న తీరు అక్కడ వారిని మరింత శోభకు గురిచేసింది. దీంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆమెను వాదించారు. అయినా వినకపోవ డంతో పిల్లల కోసం అయినా జీవించాలని కోరడంతో ఆమె శాం తించారు. జవాన్ లఖ్ముకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.



## వారం రోజుల్లో ఇళ్ల పట్టాల పంపిణీకి చర్యలు

### మంత్రివర్గ ఉపసంఘం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్28:** ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేసి... వారం రోజుల్లో పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ,పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీపై మంత్రివర్గ ఉపసంఘం బిఆర్కెఆర్ భవన్‌లో సమావేశమై చర్చించింది. మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రరావు,శ్రీనివాస్‌గౌడ్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి,ఇళ్ల పట్టాల పంపిణీకి సిద్ధం చేయాలని ఉపసంఘం అధికారులకు స్పష్టం చేసింది. కలెక్టర్లు రోజువారీ సమీక్ష నిర్వహించి ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రులు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టాలు అందేలా చూడాలన్న ఉపసంఘం... దరఖాస్తు చేసుకున్న పేదలకు హక్కులు కల్పించి,వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న సిఎం కెసిఆర్ ఆకాంక్షకు అనుగుణంగా పనిచేయాలని తెలిపింది. పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ అంశంపైనా సబ్ కమిటీ చర్చించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు... ఏ జిల్లాల్లో ఎన్ని పట్టాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో గుర్తించి, జాబితాను సిద్ధం చేయాలని సిసిఎల్‌ను ఆదేశించింది.

## రాష్ట్రంలో 2025 నాటికి

### 3 వేలకుపైగా విద్యుత్ చార్జింగ్ కేంద్రాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణలో 2025 సంవత్సరం నాటికి రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ (రెడ్కో) ఆధ్వర్యంలో 3 వేల విద్యుత్ చార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు కానున్నాయి. ఇప్పటి వరకూ ఎక్కువగా హైదరాబాద్‌లోనే విద్యుత్ చార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు అవుతుండగా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ వీటిని ఏర్పాటు చేసేందుకు రోడ్ మ్యాప్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో కేవలం హైదరాబాద్‌లోనే దాదాపు 500 చార్జింగ్ కేంద్రాలను ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది. అయితే హైదరాబాద్‌లో విద్యుత్ వాహనాలు పెరుగుతుండటంతో అందుకు అనుగుణంగా మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని ప్రతీ మారుమూల ప్రాంతాల్లోనూ చార్జింగ్ కేంద్రలకు వసతులు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటోంది.

## హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో

### పిహెచ్‌డి అడ్మిషన్లకు మే 1 నుంచి దరఖాస్తులు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం దరఖాస్తులను ఆహ్వానించారు. దరఖాస్తులను మే 1 నుంచి 25 వరకు స్వీకరించనున్నట్టు యూనివర్సిటీ ప్రకటించింది. దరఖాస్తులను కేవలం ఆన్‌లైన్‌లోనే స్వీకరించనున్నట్టు స్పష్టం చేసింది. పీహెచ్‌డీ అడ్మిషన్లను ఆల్ ఇండియా ఎంట్రన్స్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నారు. నెట్, జేఆర్‌ఎఫ్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మే 1 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జూన్ 10 నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని యూనివర్సిటీ అధికారులు ప్రకటించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్లను ఆల్ ఇండియా పీహెచ్‌డీ ఎంట్రన్స్ ఎగ్జామ్‌లో వచ్చిన మార్కుల ఆధారంగానే అడ్మిషన్లను చేపట్టనున్నారు. పూర్తి వివరాలు యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు వర్సిటీ అధికారులు తెలిపారు.

# రికార్డు స్థాయిలో 5.16 ఎల్ఎంటిల ధాన్యం కొనుగోళ్లు


- గత యేడాది ఇదే రోజున కేవలం 1.90 ఎల్ఎంటిలు మాత్రమే
- రెండున్నర రెట్లు అధికంగా ఈ యాసంగి ధాన్యం కొనుగోళ్లు
- రోజుకు 90వేల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యం సేకరణ
- యాసంగి ధాన్యం సేకరణపై మంత్రి గంగుల కమలాకర్ ఉన్నత స్థాయి సమీక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** యాసంగి ధాన్యం కొనుగోళ్లు గత యేడాది ఇదే సమయాని కంటే రెట్టింపును మించి కొనుగోళ్లు జరిగాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుళ కమలాకర్ అన్నారు. ప్రకృతి వైపరిత్యాలతో అల్లాడుతున్న రైతన్నలకు పూర్తిస్థాయిలో అండగా ఉండాలని అధికార యంత్రాగానికి దిశానిర్దేశనం చేశారు. శుక్రవారం మంత్రుల క్వార్టర్స్‌లో పౌరసరఫరాల కమిషనర్ అనిల్‌కుమార్, సంస్థ జిఎం రాజారెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో ఇదే అంశంపై ఉన్నతస్థాయి సమీక్షా నిర్వహించారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, యాసంగిలో అకాల వర్షాలతో నష్టపోయిన అన్నదాతలను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంత ధాన్యం వచ్చినా కొనుగోలుకు వీలుగా భారీగా 7142 కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే వీటిలో నాలుగు వేలకు పైగా ప్రారంభించి, గత యేడాది ఇదే రోజు 1.90లక్షల మెట్రిక్ టన్నుల కంటే రెండున్నరరెట్లు అధికంగా 5.16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామన్నారు. కొనుగోలు కేంద్రాలలో వర్షాల నుంచి రక్షణగా 100లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సరిపడ 145163 టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడీ క్లీనర్లు సైతం 6055, వెయింగ్ మిషన్లు 12671 ఇతరత్రా మౌలిక సదుపాయాలను సైతం కల్పించామన్నారు. ఈ సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద వెళ్లి చేయాల్సింది రాజకీయం కాదని, రైతులకు భరోసా కల్పించి కేంద్రం నుంచి బాయిల్డ్ రైస్‌కు సానుకూలంగా నిర్ణయం ఇప్పించాలని ప్రతిపక్షాలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం సేకరణలో నిర్దేవించిన కనీస నాణ్యత నప్రమాణాల మేరకు సేకరించవలసి వస్తుందని, అయినప్పటికీ అకాల వర్షాలతో తడిసిన ధాన్యం విషయంలో కేంద్రం సహకరించకున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. వీటిని రైతులు ఆరబోసి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చునన్నారు.



శుక్రవారం మంత్రుల క్వార్టర్స్‌లో పౌర సరఫరాల కమిషనర్ అనిల్‌కుమార్, సంస్థ జిఎం రాజారెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా నిర్వహిస్తున్న మంత్రి గంగుల కమలాకర్‌రావు

# సైంధవ్ నుంచి మరో అప్‌డేట్




విక్టరీ వెంకటేష్, 75వ ల్యాండ్ మార్క్ మూవీ సైంధవ్...కు టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయన పల్లి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు.. ఇందులో కొంతమంది ప్రముఖ నటీనటులు కీలకపాత్ర ల్లో నటించనున్నారు. ఈ కీలకపాత్రల కోసం దర్శకుడు పెర్ఫామెన్స్ ను ఎంపిక చేసుకున్నారు.. బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిక్ ఈచిత్రంతో టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు.. మనోజ్ఞ పాత్రలో శ్రద్ధా శ్రీనాధ్ ఫిమేల్ లీడ్‌గా నటిస్తోంది.. ఇటీవలే రుహానిశర్మ పాత్రను డాక్టర్ రేణుగా పరిచయం చేశారు.. శుక్రవారం ఈసినిమాలో మరో కీలకపాత్రను పరిచయం చేశారు. బ్యూటి ఫుల్ అండ్ టాలెంటెడ్ ఆ ండ్రియా జెర్మియా ఈచిత్రంలో జాస్మిన్ పాత్రలో నటిస్తున్నారు.. బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్‌లో చేతిలో తుపాకీతో ఇంటెన్స్ లుక్‌తో కన్పించింది.. ఆండ్రియా, పోస్టర్‌లో స్పోర్ట్స్ బైక్‌ను కూడ గమనించవచ్చు... ప్రధాన తారాగణంగా పాల్గొంటున్న సైంధవ్ షూటింగ్ ప్రస్తుతం వైజాగ్‌లో జరుగుతోంది.. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేస్తు న్నారు... సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తు న్నారు.. ఇతర నటీనటుల వివరాలను త్వరలో తెలియజేయ నున్నామని తెలిపారు.. ఈచిత్రాన్ని పాన్‌ఇండియా చిత్రంగా అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది..




# హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ గా 'మెన్ టూ'

నరేష్ అగస్త్య, బ్రహ్మాజీ, హర్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, కౌశిక్ ఘంటసాల రియా సుమాన్, ప్రియాంక శర్మ తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్న చిత్రం మెన్ టూ... లాన్ త్రెస్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శ్రీకాంత్‌రెడ్డి దర్శకత్వంలో మౌర్య సిద్ధవరం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్నిమే 26న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈసందర్భంగా నిర్మాత మౌర్య సిద్ధవరం మాట్లాడారు.. మెన్‌టూ అనే ఫుల్ ఫన్ రైడర్‌లా ఉంటుందన్నారు. ఆడియెన్స్‌కు




ఎంటర్‌టైన్‌మెంట్ పరంగా ఫుల్ మీల్స్ లాంటి సినిమా మంచి టీం చేసిన ప్రయత్నం ప్రేక్షకులను ఆకట్టుకుంటందన్నారు. సినిమాను మే 26న థియేటర్లలో విడుదలకానుందని తెలిపారు.. చిత్ర దర్శకుడు శ్రీకాంత్ .జి.రెడ్డి మాట్లాడుతూ, మెన్స్ టూ.. సినిమాతోఎవరినో బాధపెట్టాలనే ఉద్దేశ్యం లేదన్నారు. ఓ విషయానిన ఓ కోణంలోనే కాకుండా మరో కోణంలో కూడ చూడాలని చెబుతూ ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్‌గా మెన్ టూను రూపొందిస్తున్నామని అన్నారు. మే 26న భారీగా సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.



# ఖుషీ నుంచి సమంత బర్త్‌డే స్పెషల్ పోస్టర్

టాలెంటెడ్ అండ్ బ్యూటిఫుల్ యాక్ట్రెస్ సమంత... వైవిధ్యమైన చిత్రాలతో దూసుకుపోతోంది.. విమెన్ సెంట్రిక్ మూవీస్‌తోనూ ఆకట్టుకుంటుంది.. రీసెంట్‌గా వచ్చిన యశోధ, శాకుంతలం చిత్రాల్లోని నటనతో మెప్పించింది.. త్వరలో తను ఖుషీ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. గత ఏడాది రావాల్సి న సినిమా సమంత అనారోగ్య సమస్యల వల్ల ఆలస్యమైంది.విజయ్ దేవర కొండ హీరోగా నటిస్తున్న ఈచిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా సమంత బర్త్‌డే సందర్భంగా ఖుషీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేసింది .. చూడగానే ఆకుట్టకునేలా ఉన్న ఈ స్టిల్‌లో సమంత ఐడి కార్డు వేసుకుని ఏదో సాఫ్ట్‌వేర్ ఆఫీసులోకి వెళుతున్నట్టుగా ఉంది..తన లుక్ బర్త్‌డే మూడ్‌కు తగ్గట్టుగా చాలా జాయ్‌ఫుల్‌గా కన్పిస్తోంది.. ఈ సందర్భంగా తనకు విజయ్ దేవరకొండతో పాటు పలువురు సినీ ప్రముఖులు బర్త్‌డే విషెస్ తెలుపుతూ పోస్టర్‌ను అభినందిస్తు న్నారు.. ప్రస్తుతం చివరి షెడ్యూల్ చిత్రీకరణ జరుపుకుంటున్న ఖుషీ చిత్రానిన ఈ ఏడాది సెప్టెంబర్1న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

# 'ఉగ్రం' వపర్‌ఫుల్ టైటిల్ సాంగ్

నాంది చిత్రంతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరినరేష్, విజయ్ కనకమేడల మరో యూనిక్, ఇంటెన్స్ మూవీ ఉగ్రంతో వస్తున్నారు.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ ఉగ్రంపై అంచనాలను పెంచేసింది.. అల్లరి నరేష్,విజయ్ కనకమేడల, మరో పెద్ద హిట్ అందించనున్నారని ప్రమోషనల్ కంటెంట్ భరోసా ఇచ్చింది.. శుక్రవారం ఉగ్రం టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు.. శ్రీచరణ్ పాకాల ఈ టైటిల్ సాంగ్ ట్రాక్‌ను హైలీ పవర్‌ఫుల్ నెంబర్‌గా కంపోజ్ చేశారు.. గూస్



బంప్స్ తెప్పించే ఎమోషన్‌తో ఈ పాటను స్కోర్ చేసి స్వయంగా ఆలపించారు. చైతన్య ప్రసాద్ ఈ పాటకు పవర్‌ఫుల్ లిరిక్స్ అందించారు. టైటిల్ ట్రాక్ నరేష్ ఉగ్రరూపాన్ని ప్రజెంట్ చేసింది.. పాటలో కన్పించిన విజువల్స్ ఇంటెన్స్, గ్రిప్సింగ్ స్టన్నింగ్‌గా ఉన్నాయి... ఉగ్రం చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి , హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. వేసవి కానుకగా మే5న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.



# ఎంతటి వారైనా సరే ఫిదా అవ్వాల్సిందే!

రష్మిక మందన్నా .. ఫ్యాన్స్ పెరుగుతున్న కొద్దీ అమ్మడు అందాల ఆరబోత ఓ రేంజ్‌లో ఉంటోంది.. బాలీవుడ్ భామలకు ఏమాత్రం తగ్గకుండా తన గ్లామర్‌ను ప్రదర్శిస్తోంది.. దక్షిణాది నుంచి బాలీవుడ్‌కు వెళ్లిన ఈ బ్యూటీ గ్లామర్ విషయంలో తగ్గేదేలే..అన్నట్టుగా ఉంటుందనే కామెంట్లు విన్పిస్తున్నాయి..తాజాగా ఈ భామ ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలను షేర్ చేసింది. అందులో అదరిపోయేరీతిలో తెగ రచ్చచేస్తున్నాయి.. క్రీమ్ కలర్‌షార్ట్ వేసుకుని కుర్రకారు గుండెల్లో హీటు పుట్టించేలా ఉన్నాయని అంటున్నారు.. దగ్గర నుంచి తీసిన ఈ ఫొటోను చూస్తే ఎంతటి వారైనా సరే ఫిదా అవ్వాల్సిందే అంటూ కామెంట్లు వచ్చిపడుతున్నాయి.. అమె అందానికో దండం అంటే ఏమోజీల ద్వారా నెటిజర్లు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కెరీర్ పరంగా చూస్తే రష్మిక ఇపుడు పుష్ప2తో బిజీగాఉంది.. అంతేకాకుండా సందీప్‌రెడ్డి వంగా, రణబీర్ కపూర్ కాంబోలో వస్తున్న యానిమల్ మూవీలో రష్మిక చేస్తోంది.వీటితోపాటు మరికొన్నిప్రాజెక్టులకు సైన్‌చేసింది..

# 'భోగి' చిత్రం ఫస్ట్‌లుక్ విడుదల

శ్రీ ప సీ క్రియేషన్స్ పతాకంపై ప్రదీప్ చంద్ర నిర్మాతగా వరుణ్ కె దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం భోగి సస్పెన్స్ కథాంశంతో, యూత్ ఎంటర్‌టైన్‌గా రూపొందిన ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలను శరవేగంఆ జరుపుకుంటోంది.. త్వరలో విడుదలకు సిద్ధం అవుతున్న ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ హీరోయిన్ హెబ్బపటేల్, ప్రముఖ నిర్మాత డిఎస్ రావు, నటుడు, దర్శకుడు అవసరాల శ్రీనివాస్ విడుదల చేశారు.. ఈసందర్భంగా పాత్రికే యుల



తో పలు విశేషాలను తెలిపారు.. దర్శకుడు వరుణ్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సంఘటనలను వివరిస్తూ, సున్నితమైన అంశాలను నలుగురు మహిళలు ఏవిధంగా ఎదుర్కొన్నారు. అనే థ్రిల్లర్ కథాంశంతో ఈచిత్రాన్నిరూపొందించామని అన్నా రు.. నిర్మాత ప్రదీప్ చంద్ర మాట్లాడుతూ, చిన్న చిత్రమైనామంచి క్వాలిటీలో ఎక్కడా రాజీ పడకుండా ఈచిత్రాన్ని నిరిమంచామని, ఒక మంచి చిత్రాన్ని చూసిన అనుభూతిని మీకు తప్పకుండా ఈ చిత్రం కలిగిస్తుందని అన్నారు. అతి త్వరలో ట్రైలర్‌ను , ఆ తర్వాత చిత్రాన్ని విడుదల చేస్తామన్నారు.. ఈచిత్రంలో ప్రార్ధన, రాజ్యలక్ష్మి, శృతి , సిరి సిద్దు, సతీష్ తదితరులు నటించారు.

# ఆడియెన్స్‌ను మెప్పించేలా 'వ్యవస్థ'

వైవిధ్యమైన కంటెంట్‌ను అందిస్తూ ఆడియెన్స్ హృదయాల్లో తనదైన స్థానాన్ని దక్కించుకుని దూసుకెళ్తున్న ఓటిటి మాధ్యమం జీ5 సక్సెస్‌ఫుల్ సినిమబాలు, సిరీస్‌లు షోస్‌తో ఆకట్టుకుంటున్న ఈ టాప్ ఓటిటి మాధ్యమంలో ఏప్రిల్ 28 నుంచి వ్యవస్థ స్ట్రీమింగ్ కానుంది.. ఈ కోర్టు రూమ్ డ్రామా సిరీస్‌ను ఓయ్‌ఫేమ్ ఆనంద్ రంగ తెరకెకి ్కంచారు.. గురువారం సిరీస్ లాంచ్ డే ప్రెస్‌మీట్ నిర్వహించారు. క్రియేటివ్ డైరెక్టర్ లేఖ మాట్లాడుతూ, జీ5 సపోర్ట్‌తో వ్యవస్థ కాన్సెప్ట్‌ను చక్కటి కోర్టు రూమ్ డ్రామాగా రూపొందించామన్నారు.. ఇలా అని కాకుండా ఎంగేజింగ్‌గా ఉంటుందన్నారు. జీ5 సౌత్ కంటెంట్ హెడ్ దేశ్ రాజ్ సాయితేజ్ మాట్లాడారు.. ప్రతిరెండు నెలలకు



ఓసారి జీ5 బ్లాక్ బస్టర్ కంటెంట్‌ను ఆడియెన్స్‌కు అందిస్తోందన్నారు.. పులి మేక వంటి బ్లాక్‌బస్టర్ సిరీస్ తర్వాత వ్యవస్థ అనే సిరీస్‌తో మీ ముందుకు రాబోతున్నామన్నారు. ఇది కూడ కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందన్నారు. ఆనంద్, రంగ గారు అద్భుతంగా డైరెక్టు చేస్తే , పట్టాభిగారు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా రూపొందించారన్నారు. హెబ్బాపటేల్ పాత్ర ఎమోషనల్‌గా అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు. త్వరలోనే వ్యవస్థ 2తో ప్రేక్షకుల ముందుకు వస్తామని ఆశిస్తున్నామన్నారు.. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొడ్యూసర్ వెంకట కృష్ణ, సంయుక్త, హెబ్బాపటేల్, కార్తీక్ రత్నం, దర్శకుడు ఆనంద్ రంగ , సంతప్‌రాజ్ తదితరులుమాట్లాడారు. కాస్ట్యూమ్ డిజైనర్ ప్రియదర్శిని, శ్రీతేజ,గురు రాజ్, శ్రీవాణి, సిరీస్ లీడ్ దుఇనయా, క్రియేటివ్ లీడ్ సుహాసిని పాల్గొన్నారు.

# అందుకే నా సినిమాలను ఇష్టపడతారు

## తన సక్సెస్ సీక్రెట్ చెప్పిన శేఖర్ కమ్ముల

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల సందడి చేశారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 24వ ఎడ్యుకేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌ను శేఖర్ కమ్ముల ప్రారంభించారు. మూడు రోజులపాటు జరిగే ఈఫిల్మ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి శేఖర్ కమ్ముల మాట్లాడారు.. ఈ వేడుకకు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ అంటే బిర్యానీ, ఇరానీ చాయ్ కేక ఆదు. గొప్ప ప్రేమకు నిలయం అన్నారు. ఈ విషయం నా సినిమా ద్వారా చెప్పానని అన్నారు. కానీ ఇక్కడ చాలా మంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు




న్నారు కాబట్టి మరోసారి చెబుతున్నా.. హైదరాబాద్‌ను చూస్తే ఎవరైనా ప్రేమలో పడాల్సి ందే అన్నారు. కుల్ కుతుబ్‌షా బాగమతిల ప్రేమ చాలా అందంగా ఉండేదని అన్నారు.. మూసీ నది ఒడ్డున వారి ప్రేమ గొప్పగా సాగిందన్నారు. వారి ప్రేమకు నిదర ్శనంగా అప్పట్లో ప్యారనాపూల్ బ్రిడ్జి కట్టారన్నారు.. ఇపుడు దాన్ని మనం పూరానాపూల్ బ్రిడ్జి అంటున్నామన్నారు.. హైదరాబాద్ అంటే అంత ప్రేమ మనకు.. సినిమాలతో కూడ ఇక్కడ ప్రేమలో పడొచ్చు అని అన్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి సినిమాలు వచ్చాయి. మన ప్రాంతం, మన దేశం అని కాకుండా ప్రపంచ మంతా చూసి సినిమాలు వస్తున్నాయని అన్నారు. ఈ రోజు మనం లేకున్నా రేపు మన సినిమాలుబతికే ఉంటాయన్నారు.. సినిమా అనేది నా దృష్టిలో ఏంటంటే.. మంచిని ప్రోత స్ హించేలా ఉండాలన్నారు. సినిమా ద్వారా మంచి మార్పును తీసుకొచ్చేలా ఉండాలన్నారు.. ఇదే విషయాన్ని నేను నా సినిమాల ద్వారా ప్రయత్నిస్తుంటానని అన్నారు. సినిమా అనేది యూనివర్స ల్‌గా ఉండాలని, న్యూయార్క్‌లో బాష తెలియనివారు కూడ చూస్తే అర్థం కావాలన్నారు. సినిమాకు యూనివర్స ల్ అప్పీల్ ఉండాలన్నారు.. ఇవాళ తీసిన సినిమా మరో పదేళ్లయినా చూసేలా ఉండాలన్నారు. పాత పడకూడదు అన్నారు. అది చూశాక గర్వపడేలాఉండాలన్నారు.. పిల్లలతో కలిసి చూసేలా ఉండాలన్నారు. కానీ ఇది ఎలా సాధ్యమంటే.. సాధ్యమవుతుందని నేను నమ్ముతున్నానని అన్నారు. అందుకే కిందిస్థాయి నుంచి ఆలోచించటం మొదలు పెట్టాలని అన్నారు. డాకు ్యమెంటరీ తీసినా, ఫిల్మ్ తీసినా , ఎక్కడ పోస్టు చేసినా దిగువస్థాయిని ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.. ఎంపథితో చూడాలన్నారు.. మనిషి, జంతువు వైపు ఆలోచిస్తే జంతువు తీసుకోవాలి... అందుకే చాలా మంది నా సినిమాలను ఇష్టపడతారని అన్నారు.విద్యార్థులు మీరు ఏం కల కంటున్నారో వాటిని సాధించేందుకు కృషిచేస్తే గొప్పవాళ్లు అయినట్టే అన్నారు.. అనంతరం ఈఫిల్మ్ ఫెస్టివల్‌లో డాకు ్యమెంటరీ, షార్ట్‌ఫిల్మ్ సహా ఇతర విభాగాల్లో విజేతలుగా నిలిచిన13 మందికి శేఖర్ కమ్ముల ట్రోఫీతోపాటు సర్టిఫికెట్లును అందజేసి వారితో ఫొటో దిగి ఉత్సాహ పరిచారు.

# పసిపిల్లలకు ఎసి వేస్తున్నారా?



ఎండలకు మనమే తట్టుకోలేకపోతున్నాం. ఇక పసివాళ్ల సంగతేంటి? 'అందుకేగా ఎసి ఏర్పాటు చేశాం అంటారా? అయితే ఈ జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే కొత్త సమస్యలు చుట్టుముట్టే ప్రమాదం ఉంది.

- పిల్లలు గదిలో ఉన్నప్పుడు ఎసి వేయొద్దు. ముందుగానే వేసి, వాతావరణం చల్లబడ్డాకే పిల్లల్ని గదిలోకి తీసుకెళ్లాలి. ఉష్ణోగ్రత 27 డిగ్రీలకంటే తగ్గకుండా చూసుకోవాలి. చల్లదనం నేరుగా వారికి ముఖానికి తగలకుండా చేసుకోవాలి.
- ఏకధాటిగా వేసి ఉంచాల్సిన పనిలేదు. గది చల్లబడింది అనిపించాక ఆపేయొచ్చు. తలుపులు తరచూ తెరవకుండా ఉంటేచాలు.
- ఎసి గాలికి పిల్లల లేద చర్మం పొడిబారుతుంది. కాబట్టి, ఎక్కువగా మాయిశ్చరైజర్ రాయండి. చేతులు, కాళ్లు కప్పే దుస్తుల్ని వేయాలి. ఇవి చలి నుంచి వారిని కాపాడతాయి. టోపీని కూడా పెట్టండి. దుప్పటి కప్పుతుంటే మోచేతుల కిందకే ఉండేలా చూసుకోండి.
- నిర్ణీత కాలవ్యవదుల్లో తప్పకుండా సర్వీసింగ్ చేయించండి. దీనిలోనూ దుమ్ము చేరుతుంటుంది. ఈ సూక్ష్మకణాలు వాళ్లలో ఆస్తమా, అలర్జీలకు కారణమవుతాయి. అందుకే సర్వీసింగ్ తప్పనిసరి.
- ఇంట్లో ఒక గదిలోంచి ఇంకో గదిలోకి పిల్లల్ని తీసుకెళ్లడం మామూలే. కానీ ఒక్కసారిగా చల్లటి వాతావరణం నుంచి వేడి ఉన్న ప్రదేశంలోకి తీసుకెళ్లొద్దు. ఇది అనారోగ్యానికి దారి తీస్తుంది. ❑

# క్యాబేజీ చనా దాల్

**కావలసిన పదార్థాలు :** క్యాబేజి - ఒకటి, శనగలు- అర కప్పు, పచ్చి కొబ్బరి-అర కప్పు, కల్లి ముక్కలు- అర కప్పు, వెల్లుల్లి రెబ్బలు- అయిదు, కరివేపాకు-రెండు రెబ్బలు, పచ్చిమిర్చి-ఒకటి, పసుపు-అరస్పూను, కారం-అరస్పూను, ఆవాలు, జీలకర్ర-అర స్పూను, కొత్తిమీర తరుగు- స్పూను, ఇంగువ-చిటికెడు, ఉప్పు, నూనె, నీళ్లు-తగినంత.

**తయారు చేసే విధానం :** ముందుగా శనగల్ని గంట పాటు నానబెట్టాలి. పాన్‌లో నూనెవేసి ఆవాలు, జీలకర్ర చిటపటలాడించి ఇంగువ, ఉల్లి, వెల్లుల్లి ముక్కలు, కరివేపాకు కలిపి వేయించాలి. దీంట్లోనే క్యాబేజీ, పచ్చి శెనగలు, మిర్చి వేసి బాగా కలిపి మూత పెట్టాలి. అవసరమైతే అర కప్పు నీళ్లు కూడా వేయొచ్చు. క్యాబేజీ సగం ఉడికాక కొబ్బరి కలిపి మళ్లీ మూత పెట్టాలి. అయిదు నిమిషాల తరవాత స్టవ్ కట్టేసి పైన కొత్తిమీర తురుము చల్లాలి. ❑

# స్వయం సహాయక బృందాల ఏర్పాటుతో..



ఉన్నత విద్య నభ్యసించిన ఆమె.. పెళ్లి తర్వాత కట్టుబాట్లకు విలువిచ్చి ఇంటికే పరిమితమైంది. అయితే ఆ గ్రామంలోని మహిళలు కనీస అవగాహన లేక ఎలా వెనకబడ్డారో గమనించి.. వారిని సాధికారత దిశగా నడిపించాలనుకుంది. అందుకోసం స్వయం సహాయకబృందాలను ఏర్పాటు చేసింది. ఆమే మధ్యప్రదేశ్‌కు చెందిన నీతూ నాగ్‌పురి ఆ విశేషాలు తన మాటల్లోనే...

**మార్పు లేదని బాధపడితే సరిపోదు...** అందుకోసం మొదటి అడుగు మనమే వేయాలనేది నా తత్వం. మాది బాలాఘాట్ జిల్లాలోని థేమా అనే చిన్న పల్లెటూరు. హిందీలో పిజి చేశాను. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నప్పుడే పెళ్లికుదిరింది. మావారిది ఈ దగ్గర్లోని బొడా అనే గ్రామం. పెళ్లయ్యాక అత్తింట్లో అడుగుపెట్టిన కొన్ని రోజులకే.. ఆ ఊరి మహిళల స్థితిగతులు అర్థమయ్యాయి. వారెవరికీ కనీస స్వేచ్ఛ లేదు. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవించే ఈ ఊళ్లో ఆడవాళ్ల పరిస్థితి. జీవనవిధానం మారాలంటే వారు ఆర్థిక సాధికారత దిశగా అడుగువేయాలని భావించా. ఆ మార్పుకి నేను ముందడుగు వేయాలనుకున్నా. నా ఆలోచనను మా వారికి చెప్పాను. ఆయన చాలా సంతోషించి నాకు వెన్నుదన్నుగా నిలుస్తానన్నారు.

**స్వయం సహాయక సంఘాలతో..**

మా గ్రామంలో మొట్టమొదటి స్వయం సహాయక సంఘాన్ని 2017లో ప్రారంభించాను స్థానిక మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి ఇల్లిల్లూ తిరిగేదాన్ని. ఈ కార్యక్రమాలతో రోజంతా తీరిక లేకుండా గడిపేదాన్ని. ఆ సమయంలో నా భర్తే ఇంటి పనుల్లో సాయం చేసేవారు. రెండేళ్ల బాబుని అత్తమామలు చూసుకునేవారు. కొన్నిసార్లు పిల్లాడు నన్ను వదిలిపెట్టలేనప్పుడు వెంట సమావేశాలకు తీసుకెళ్లేదాన్ని. మహిళల్లో మార్పు తీసుకువస్తానని చెప్పినప్పుడు నన్ను మొదట నమ్మింది నా భర్తే ఇప్పుడు ఊరు ఊరంతా నాపై నమ్మకాన్ని ఉంచింది. ఈ క్రమంలో మా బంధువు తారా నాగ్‌పురి నా ప్రయాణంలో తోడయ్యారు. ఇద్దరం కలిసి పది స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుచేశాం. ఇంతకు ముందు కుటుంబ పెద్ద ఇచ్చిన కొద్దిపాటి మొత్తాన్నే ఆడవాళ్లు వ్యక్తిగత అవసరాలకు వినియోగించాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు వారి చేతిలోనూ ఎక్కువ మొత్తంలో డబ్బు ఉంటోంది.



దీనిద్వారా వారు పొదుపూ, మదుపూ చేయ గలుగుతున్నారు. అంతకు ముందు 7 నుంచి 8 వేలు ఉన్న వారి నెలవారీ ఆదాయం ఇప్పుడు పదివేలకు పెరిగింది. మహిళలు ఈ మొత్తాన్ని పిల్లల చదువుల కోసం వినియోగిస్తారు. మొబైల్ ఫోన్లను ఉపయోగిస్తున్నారు. వ్యవసాయం, స్టాక్స్ వంటి వాటి గురించిన సమాచారం తెలుసుకుంటున్నారు. మా ఊరి మహిళల్లో వచ్చిన చైతన్యం గురించి తెలిసిన రిలయన్స్ ఫౌండేషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఆర్‌ఎఫ్‌ఐఎస్) మా గ్రామంలో మరిన్ని సేవాకార్యక్రమాలకు చేయూత నివ్వాలనుకుంది. ముఖ్యంగా వ్యవసాయంలో దిగుబడులకు నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ సంస్థ సలహాతో ఎకరాకు రూ.400 ఖర్చుతోనే ఆకుతొలుచు పురుగుని అరికట్టి అధిక దిగుబడులను సాధజంచగలిగాం. భవిష్యత్తులో సామూహిక వ్యవసాయానికి ప్రణాళికలూ వేసుకుంటున్నాం. ❑

# వేసవిలో కూల్ కాటన్స్!

వేసవిలో కాటన్ దుస్తులు చుడీదార్లు, చీరలే కళ్ల ముందు మెదులుతాయి. కానీ వీటికన్నా వినూత్నంగా కనిపించే గౌన్ ఫ్రాక్స్ కూడా ఉంటాయి. అమ్మాయిలు వాటితో కూడా సమ్మర్‌లో కూల్‌గా, స్టయిల్‌గా కనిపించవచ్చు.



## చెలి చిట్కా



గట్టిపడిన బూట్ పాలిష్‌కు కొద్దిగా టర్పంటైన్ చేరిస్తే చాలు.. మళ్లీ సులువు గా వాడుకోవచ్చు.

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో పక్క తడపడం-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**లక్షణాలు:** తరుచు యూరినేషన్, యూరిన్ సరిగా రాకపోవడం, మూత్రం వచ్చే ముందు ముక్కడం, చుక్కలు చుక్కలుగా మూత్రం పడడం నిద్రా భంగం, అలసట, దప్పిక ఎక్కువగా ఉండడం గిల్టీ ఫీలింగ్, సిగ్గుపడడం, ఎవ్వరితోను సరిగా కలవలేక పోవడం ఉంటుంది.

**రిస్క్:** ఫ్యామిలీ హిస్టరీ, ఎడిహెచ్‌డి, బుద్ధి మాంద్యం, థైరాయిడ్ కిడ్నీ వ్యాధులున్న పిల్లలు స్ట్రెస్, ఆందోళన ఉన్నవారిలో, పోషకాహార లోపం ఉన్నవారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్:** అలసట, ఫ్రస్టేషన్, యూరిన్ ఇన్ఫెక్షన్, ఆంగ్జైటీ న్యూరోసిస్, ఆత్మనూన్యత భావం, రాషెస్ (పొక్కులు), చదువులో, ఆటల్లో వెనకబడిపోవడం వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**నిర్ధారణ :** చైల్డ్ హిస్టరీ, ఫ్యామిలీ హిస్టరీ, ఫిజికల్ ఎగ్జామినేషన్, రక్తం, మూత్రం పరీక్షలు, కల్చర్‌టెస్ట్, ఎక్స్ రే, స్కానింగ్ ద్వారా నిర్ధారాంచవచ్చు.

**జాగ్రత్తలు :** చికిత్స : పిల్లలకి సంవత్సరం నుండే టాయిలెంట్ ట్రెనింగ్ ఇవ్వాలి. పిల్లలు నిద్రపోయేముందు, మధ్యలో రెగ్యులర్‌గా లేపిమూత్ర విసర్జన చేయించాలి. క్రింద రబ్బర్ షీట్ వేయాలి. సాయంత్రం నుండి నీళ్ళు, జ్యూస్‌లు త్రాగించరాదు. రాత్రి 7-8 గంటలకే భోజనం పెట్టాలి. అంటే నిద్రపోయే 2 గంటల ముందే భోజనం పెట్టాలి. భోజనం పెట్టిన వెంటనే నిద్రపుచ్చరాదు. చీకటి పడిన తర్వాత కాఫీ, టీ కోలా, కూల్‌డ్రింక్స్, సోడా చల్లని జ్యూస్‌లు, చెరుకురసం, ఐస్ క్రీమ్స్, చల్ల నీళ్ళు ఇవ్వరాదు. పిల్లలు ప్రశాంతంగా నిద్రపోయేలా తల్లిదండ్రులు లేదా పెద్దలు కబుర్లు, కథలు, మంచి విషయాలు చెప్పడం వల్ల స్ట్రెస్ తగ్గి నిద్రలో మూత్రం వస్తున్నప్పుడు పిల్లలు మేలుకునేలా చేస్తుంది. ఇంట్లో ప్రశాంత వాతావరణం ఉండాలి. పిల్లల ముందు తల్లి దండ్రులు కొట్లాడరాదు. లైఫ్ స్టయిల్ అలవాట్లు మార్చాలి. మూత్రాశయం, యురెటర్స్ బలింగా ఉండడం కోసం మంచి పోషకాహారం, ఎక్సర్‌సైజ్‌లు, ఆటలు ఆడించాలి. పిల్లల్ని తిట్టడం, కొట్టడం, పనిష్‌మెంట్ ఇవ్వరాదు. వాళ్ళను వాళ్లంతట వాళ్ళే లేచి బాత్‌రూమ్‌కి వెళ్లి మూత్ర విసర్జన చేసేలా ఎంకరేజ్ చేయాలి. అవసరమైతే గిఫ్ట్‌లు ఇవ్వాలి. ముందు ఇంట్లో వాళ్ళు ఆందోళన పడకుండా సమస్యని సరిదిద్దాలి. ఓట్స్, కార్న్‌ఫ్లేక్స్, గోధుమ పొట్టు, వాల్‌నట్స్, కిస్‌మిస్‌లు, ఫైబర్ ఉన్న ఆహార పదార్థాలు, అరటి, ఆపిల్,ద్రాక్ష, దానిమ్మ వంటి పండ్లు, క్యారట్, దోస ఆకుకూరలు, కాయకూరలు, వెజటబుల్ సలాడ్స్, తులసి రసం ఇవ్వాలి. బెడ్‌రూమ్‌లో చీకటిగా ఉండకుండా బెడ్‌లైట్ ఉంచాలి. స్కూల్ మారినా, ఇల్లు మారినా, ఇంట్లో క్రొత్తమెంబర్ వచ్చినా, ఎవరైనా చనిపోయినా, స్నేహితుల కామెంట్స్, అర్థం లేని భయాలు, టివిలో దయ్యాల సిని మాలు, సెల్ ఎక్కువగా చూడడం చేయరాదు. అవసరమైతే బిహేవియర్ థిరపీ, హార్మోన్ రిప్లేస్ థిరపీ, సైకాలాజికల్ థిరపీ, బెడ్‌వెట్టింగ్ అలారమ్స్, మందులు, యురెత్రల్ డైలాటేషన్ వంటి సర్జరీలు 7-8 సంవత్సరాలు దాటిన పిల్లల్లో డాక్టర్ సలహాల్ని పాటించాలి.

**హోమియో చికిత్స :** కాల్కేరియాకార్బ్ బొద్దుగా ఎదుగుదల లోపం ఉన్న, జలుబు, టాన్సిలైటిస్ ఉన్న వారిలో ప్రక్క తడపడం వుంటే ఈ మందు ఇవ్వవచు . సినా కడుపులో పురుగులున్నప్పుడు కాష్టికం - మూత్రశయ కండరాల బలహీనత ఉన్నప్పుడు వాడవచ్చు. ఇవేగాక కాంథరిస్, కాలీఫాస్, స్పైజీలియా, ఆసిడ్‌ఫాస్ వాడవచ్చు. ❑



# లిప్ బామ్ చేసేద్దామా !

లిప్ అందాన్ని కాపాడుకునే తాపత్రయంతో ఈ మధ్య సౌందర్య ఉత్పత్తులను తెగ వాడేస్తున్నారు. అయితే, వీటిల్లోని హానికారక రసాయనాలు దీర్ఘకాలంలో అనేక అనారోగ్య సమస్యలకు కారణం అవుతున్నాయి. వీటికి బదులు సహజ సౌందర్య ఉత్పతులు వాడాలనుకుంటే.. సులువుగా తయారు చేసుకోగలిగిన వాటిల్లో లిప్‌బామ్ ఒకటి. దీని తయారీకి టేబుల్ స్పూన్ చొప్పున షియా బటర్, బీస్ వ్యాక్స్‌లను ఓ గిన్నెలో ఇ తీసుకోవాలి. ఈ మిశ్రమానికి రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె చేర్చి డబుల్ బాయిలింగ్ పద్ధతిలో వేడి చేయాలి. కరిగేవరకూ ఈ మిశ్రమాన్ని గరిటెతో తిప్పుతూ ఉండాలి. తర్వాత దాన్ని కిందకిదింపి మూత ఉన్న చిన్న గాజు డబ్బాలో పోయాలి. చివరగా ఈ ద్రవానికి రెండు చుక్కల రోజ్ ఆయిల్‌ని కూడా చేర్చి చల్లారనిస్తే సరి నేచురల్ లిప్‌బామ్ తయారైపోతుంది. అందాన్నీ ఆరోగ్యాన్నీ కూడా పెంచుతుంది. ❑




# సెలవుల్లో పిల్లలకు..

ఇన్నాళ్ల తీరిక లేకుండా గడిపేసిన పిల్లలు. ఈ రెణ్నెల్లు ఇల్లు పికి పందిరే స్తారు. అలాంటి చిచ్చర పిడుగుల అల్లరికి అడ్డుకట్ట వేయాలంటే వాళ్లకి సరదాగా కాస్త పని చెప్పండి.

- అసలు పిల్లలు ఈ సెలవుల్లో ఏం చేయాలనుకుంటున్నారో వారి చేతే ఓ కాగితంమీద రాయించండి. వారి ఆలోచనలు, అభిరుచులు తెలుసుకునే అవకాశం ఉంటుంది. దానికి తగ్గట్లే ప్రణాళిక సిద్ధం చేయండి.
- ఇప్పటి వరకూ హోంవర్కులు, పరీక్షలు. పిల్లలకు విసుగు, ఒత్తిడి తెప్పించి ఉంటాయి కాబట్టి చదువుకు భిన్నంగా ప్రకృతితో మమేకం చేయండి. మట్టి తో బొమ్మలు చేయించడం, ఆరుబయట పరుగులు, సృజనాత్మకతకు మెరు గు పెట్టుకునేలా వృథాతో ఉపయోగపడే వస్తువుల తయారీ వంటివి నేర్పించండి.
- పిల్లల్లో పఠనాసక్తి పెంచాలంటే.. మంచి మంచి కథల్ని పరిచయం చేయాలి. వారికి చిన్న చిన్న కథల పుస్తకాలను బహుమతిగా ఇవ్వండి. అప్పుడప్పుడు గ్రంథాలయాలకు తీసుకెళ్లండి. చదివి వినిపించండి. సరదాగా మీరు చదివించుకోండి. ఇవన్నీ వారికి చదవాలనే ఆసక్తిని పెంచుతాయి. ఈ సెలవుల్లో కొత్త కోర్సు నో, వారి అభిరుచికి సానపెట్టుకునే అంశంలోనో శిక్షణ ఇప్పించండి. వారిలో కొత్త ఆసక్తులు మొదలువుతాయి.



# వాలి, రావణ మైత్రీ బంధం



విశ్రవసుని కుమారుడు రావణాసురుడు రావణుడు శివుని గురించి ఘోర తపస్సు చేసెను. ఒక వేయి దివ్య వత్సరాలకో శిరసు చొప్పున దేవమాన కాలము ప్రకారం పదివేల సంవత్సరాలు ఘోర తపస్సు చేసి తన పదిశిరసులను మహాశివునికి అర్పించి ఎన్నో వరములను పొందినాడు. ఆ అహంకారం తలకెక్కగా, సమస్త లోకాలలో రాజు లందరినీ జయించి మహావీరుడుగా పేరొందినాడు రావణుడు కాలమావిధముగా గడచుచుండ వానరశ్రేష్ఠుడైన వాలియొక్క బలపరాక్రమాదులనుగూర్చి వినినాడు ఏమైనా వాలిని కూడా జయించి మరెవరూ తనంతటి పరాక్రవంతుడు ఇచ్చట ఉండరాదని తలంచాడు రావణుడు. వెంటనే రావణుడు వాలి నివసించు కిష్కింధకు పయనమాయెను కిష్కింధలో ప్రవేశించి, వాలిని గూర్చి వాకబు చేయగా వారు భయముతో రావణుని చూచి వణకుచూ మా ప్రభువు యథావిధిగా నలుసముద్రములలో స్నానమాచరించి వచ్చునని పలికినారు వెంటనే రావణుడు వాలిని వెదుకుతూ పోయి దక్షిణ సముద్రములో స్నానమాచరించి, సూర్య భగవానునకు అర్ఘ్యము విచ్చుచుండ, వెనుక నుండి వెడలి గట్టిగా వాలిని వాటేసుకునగా, అది గమనించి, ఏమీ తెలియనటుల వాలి వానిని తన రెండు బాహువులందుగట్టిగా నొక్కి ఇరికించి పట్టుకొని ఎగురుతూ మిగిలిన మూడు సముద్రాలలో మునకలు వేయించె తదనంతరతం రావణునిపై నుండి క్రిందకు జారవిడచెను వాలి. అంతరావణుడు, గడగడవణకుచూ, వాలికి పాదాక్రాంతమైనాడు. నాటి నుండీ వారిరువురూ ఎంతో సఖ్యతతో మెలగుతూ వచ్చినారు. తదనంతరకాలమున వాలి, రావణుల దుష్కృత్యములవలన శ్రీరామునిచేతిలో హతులైనారు.

- మల్లాది సోమేశ్వర శర్మ

# క్యాష్‌రిచ్ లీగుల్లో క్రికెటర్లకు భారీ ఆఫర్లు!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సీజన్‌వచ్చిందంటే చాలు క్రికెటర్లకు కాసుల వర్షం కురుస్తుంది. ఏడాది పొడవునా తమ దేశానికిప్రాతినిధ్యం వహించినా అందనంత మొత్తం కేవలం రెండునెలలు ఐపిఎల్ ఆడితేచాలు భారీ మొత్తంనగదు ఆటగాళ్ల బ్యాంకు ఖాతాకు చేరుతోంది. ఐపిఎల్ సూపర్ డూపర్ హిట్‌కావడంతో ప్రపంచ వ్యాప్తంగా ఐపిఎల్ తరహాలోనే లీగ్‌లు వస్తున్నాయి. ఐపిఎల్ ఫ్రాంచైజీలు సైతం కరేబియన్‌ప్రీమియర్‌లీగ్, సౌతాఫ్రికా టి20 లీగ్, యుఎఇకి చెందిన ఐపిఎల్‌టి20లీగ్‌ల్లో ఐపిఎల్‌ఫ్రాంచైజీ జట్లు ఏర్పాటుచేసాయి. త్వరలోనే అమెరికా వేదికగా మేజర్ లీగ్‌క్రికెట్ మొదలు కాబోతోంది. సౌదీ కూడా రిచ్ టి20 లీగ్ సన్నాహాలుచేస్తోంది. ఈక్రమంలో ఐపిఎల్‌ఫ్రాంచైజీలు అంతర్జాతీయ క్రికెటర్లపై ఫోకస్ పెంచాయి. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి పూర్తిగా ఫ్రాంచైజీ క్రికెట్ ఆడేలా ఆరుగురు ఇంగ్లండ్ స్టార్‌క్రికెటర్లముందు ప్రపోజల్‌పెట్టాయి. ఇందుకోసం కళ్లుచెదిరే మొత్తం ఐపిఎల్‌ఫ్రాంచైజీలు వారికి ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో ఇంగ్లండ్ ఆటగాడికి ఏడాదికి రూ.50 కోట్లవరకూ చెల్లించేందుకు ఐపిఎల్ ఫ్రాంచైజీలు ఆసక్తి చూపిస్తున్నాయి. ఇంగ్లీష్‌క్రికెటర్లు ఒకే చెపితే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించి ఏడాది పొడవునా లీగ్‌ల్లో ఆడాల్సి ఉంటుంది. ఫుట్‌బాల్ లీగ్‌ల తరహా క్రికెట్ లీగ్‌లుకూడా మరింత శక్తివంతం అవుతాయి.

ఏటా టి20 క్రికెట్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. క్రికెటర్లుసైతం లీగ్‌లోనఆ ఆడేందుకు ఆసక్తిచూపుతున్నారు. దీనితో లీగ్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అలాగే ఎన్ని లీగ్‌లు ఆడాలన్న అంశంపై పరిమితులు విధించేయోచనలో కూడా క్రికెట్‌బోర్డులున్నాయి. యుఎఇ, దక్షిణాఫ్రికా, కరీబియన్, అమెరికా లీగ్‌ల్లో జట్లు ఉండటంతో ఫ్రాంచైజీలు మిలియన్ డాలర్ల ఆఫర్లుఇచ్చేందుకు వెనుకాడటంలేదు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా క్రికెటర్లతోనూ ఈ చర్చలుజరుగుతున్నాయని వినికిడి. ఒక్కో క్రికెటర్‌కు ఏడాదికి రెండు మిలియన్లనుంచి ఐదు మిలియన్ల పౌండ్లవరకూ ఫ్రాంచైజీలు ఆఫర్లు ఇస్తున్నాయి. ఇంగ్లండ్ కాంట్రాక్టులున్న క్రికెటర్లకు ఇచ్చే మొత్తంతో పోలిస్తే ఈమొత్తం ఐదు రెట్లు అధికం. దీనితోక్రికెటర్లు కూడా ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు.



## వన్డేల్లో పాకిస్థాన్ సరికొత్త రికార్డ్

**ఇస్లామాబాద్:** వన్డే ఇంటర్నేషనల్స్‌లోపాకిస్థాన్ జట్టు కొత్త రికార్డు సాధించింది. ఇప్పటివరకూ ఈ రికార్డు ఆస్ట్రేలియా, భారత్ పేరుమీదే ఉంది. ఈ రెండుదేశాల సరసన ఇపుడు పాక్‌చేరింది. న్యూజిలాండ్‌పై తొలి వన్డేలో సాధించిన విజయం ఇందుకు నిదర్శనం. న్యూజిలాండ్ జట్టు ప్రస్తుతం పాక్‌లో పర్యటిస్తోంది. ఐదు చొప్పున టి20 వన్డే ఇంటర్నేషనల్స్ ఆడేందుకు కివీస్ పాక్‌లో అడుగుపెట్టింది. బాబర్ ఆజమ్ సేనతో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను న్యూజిలాండ్ సమం చేసుకుంది. తొలిరెండు మ్యాచ్‌ల్లో పాక్ విజయం సాధిస్తే మూడు ఐదు మ్యాచ్‌లను న్యూజిలాండ్ సాధించింది. నాలుగోమ్యాచ్ రద్దయింది. తాజాగా ఈరెండు జట్లమధ్య వన్డే ఇంటర్నేషనల్స్ ప్రారంభం అయ్యాయి. తొలిమ్యాచ్ రావల్పిండిలో ముగిసింది. ఈమ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించింది. కివీస్ జట్టునిర్దేశించిన 288 పరుగుల భారీ లక్ష్యం ఛేదించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 288 పరుగులు చేసింది. ఏడు వికెట్లు నష్టపోయింది. తర్వాత బరిలోకి దిగిన పాకిస్థాన్ సులువుగా టార్గెట్‌నుఛేదించింది. 48.3 ఓవర్లలో ఐదు వికెట్లను మాత్రమే నష్టపోయి 291 పరుగులుచేసింది. పాకిస్థాన్ 1:0తేడాతో వన్డేసిరీస్‌లో మొదటి గెలుపునమోదుచేసింది. శనివారం ఇదే రావల్పిండిలో రెండోమ్యాచ్ ఆడాలి. ఈ విజయంతో పాకిస్థాన్ వన్డే ఇంటర్నేషనల్స్ హిస్టరీలో పాకిస్థాన్ అందుకున్న 500వ విజయంగా నమోదయింది. ఇప్పటివరకూ రెండు జట్లే ఈ క్లబ్‌లో ఉన్నాయి. ఆస్ట్రేలియా, భారత్ ఇప్పటికే 500 విజయాలు అందుకున్నాయి. ఆస్ట్రేలియా 594, భారత్ 539 వన్డేమ్యాచ్‌ల్లో గెలిచాయి. తాజాగా పాకిస్థాన్ కూడా ఈరెండుదేశాలతోకలిసింది.

## మీ మౌనం మమ్మల్ని ఎంతో బాధిస్తోంది!

### క్రికెటర్ల స్పందనపై రెజ్లర్ వినేష్ పొగట్



**న్యూఢిల్లీ:** జాతీయ రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌పై తాముచేసిన ఆరోపణలపై న్యాయం చేయాలనికోరుతూ జంతర్ మంతర్ వద్ద స్టార్‌రెజ్లర్లు కొద్దిరోజులుగా నిరసనచేస్తున్న సంగతి తెలిసిందే. దేశ క్రీడాకారులందరినుంచి మద్దతు కోరుతున్నారు. క్రికెటర్ల నుంచి ఎలాంటి సంఘీ భావం రాకపోవడంపై రెజ్లర్ వినేష్ ఫొగట్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. వారు దేనికి భయ పడుతున్నారని ఓ మీడియాకు ఇంటర్వ్యూ ఇస్తూ తీవ్రస్వరంతో ప్రశ్నించింది. ప్రపంచ వేదికలపై విజయాలు సాధించిన అథ్లెట్ల గురించి పోస్టులు పెట్టే క్రికెటర్లు తాముచేస్తోన్న నిరసనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని వినేశ్ ప్రశ్నించింది. ఈ దేశం అంతా క్రికెట్‌ను ఆరాధిస్తుందని, కానీ ఒక్క క్రికెటర్‌కూడా మా ఆందోళనపై స్పందించలేదని మీరు మాకు అనుకూలంగా రావాలని కోరడంలేదని, తటస్థంగా ఉంటూనే న్యాయంకోసం స్పందించాలని కోరింది. మీ మౌనం ఎంతో బాధిస్తోందని, అమెరికాలో జరిగిన బ్లాక్ లైవ్స్ మ్యాటర్ మూవ్‌మెంట్‌కు మన క్రికెటర్లు మద్దతుపలికారని ఆమాత్రం మద్దతుకు మేం ఇపుడు అర్హులం కామా అని ఆమె ప్రశ్నించింది. క్రికెటర్లు వారి బ్రాండ్ ఒప్పందాలను ప్రభావితంచేస్తుందని భయపడుతున్నారని ఆమె అన్నారు. నిరసన చేస్తున్న అథ్లెట్లకు దూరంగా ఉంటున్నారని భావించాల్సి వస్తోందన్నారు. మీసోషల్‌మీడియా వేదికగా ఫోటోలు, మీ బ్రాండ్లగురించి పోస్టులు పెడతారు. మాకు న్యాయం జరగాలని ఒక్కపోస్టు పెట్టలేరా అని ఆమె అభ్యర్థించింది. ఇపుడు మీ మద్దతు పొందేందుకు అర్హులం కాకపోతే మాకు పతకం వచ్చినపుడు మా గురించి పోస్టులుకూడా పెట్టవద్దని ఆమె సూచించింది. అలాగే రెజ్లర్ల నిరసనపై ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ పిటి ఉష స్పందించిన తీరును పలువురునేతలు తప్పుపడుతున్నారు. రెజ్లర్లు వారి హక్కులకోసం నిలబడటం వల్ల దేశప్రతిష్ట మసకబారదని వారు పిటి ఉషపై ధ్వజమెత్తారు.



## ఆర్సీబీ జట్టు సభ్యుల ఆటవిడుపు!

**ముంబయి:** ఐపిఎల్ 2023లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాళ్లకు కాస్త గ్యాప్ లభించింది. వీరంతా తమ ఫ్యామిలీలతో కలిసి డిన్నర్ చేసారు. విరాట్ కోహ్లి, ఫాఫ్ డుప్లెసిస్, మాక్స్‌వెల్ ఇతర స్టార్‌ప్లేయర్లు కుర్రాళ్లతోకలిసి చక్కగా ఎంజాయ్ చేసారు. చెన్నై, రాజస్థాన్‌మధ్య జరిగిన మ్యాచ్‌ను కూడా వారు వీక్షించారు. ఈ డిన్నర్‌కు సంబంధించిన ఫోటోలు ఆర్సీబీ తన ట్విట్టర్‌పై పోస్టుచేసింది. కోహ్లి దంపతులతోకలిసి సిరాజ్‌దిని ఫోటోలు, మిగిలిన కుర్రాళ్లు దిగిన ఫోటోలు అన్నింటినీ ఫ్యాన్స్‌తో పంచుకుంది. ఆర్సీబీ ఇప్పటివరకూ ఎనిమిది మ్యాచ్‌లు ఆడింది. వీటిలో నాలుగింట గెలిచిన ఈటీమ్ నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీనితో ఎనిమిది పాయింట్లతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదోస్థానంలో నిలిచింది. ఈటీమ్ ఎక్కువగా కోహ్లి పాప్‌డుప్లెసస్, గ్లెన్‌మ్యాక్స్‌వెల్‌మీదనే ఆధారపడుతోందని విమర్శలు వస్తున్నాయి. ఇతర బ్యాటర్లు పెద్దగా రాణించడంలేదు. దీనితో వీరిపై మరీ ఎక్కువ ఒత్తిడిపడుతోంది. ప్రస్తుతం ఆరెంజ్‌క్యాప్ హోల్డర్‌గా ఉన్న డుప్లెసిస్ ఈ ఎనిమిది మ్యాచ్‌ల్లోకలిపి 422 పరుగులుచేసాడు. కోహ్లీకూడా ఎనిమిది మ్యాచ్‌ల్లో 333 పరుగులుచేసాడు.

## లిట్టన్‌దాస్ బ్యాక్‌టు బంగ్లాదేశ్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు షాక్ తగిలింది. జట్టు వికెట్ కీపర్ బ్యాటర్ లిట్టన్‌దాస్ హటాత్తుగా స్వదేశానికి వెళ్లిపోయాడు. నితీష్ రాణా కెప్టెన్సీలోని కోల్‌కత్తా నైట్‌రైడర్స్ టీమ్ ఇప్పటివరకూ ఎనిమిది మ్యాచ్‌లు ఆడి మూడింట గెలిచింది. ఆరుపాయింట్లతో కోల్‌కత్తా టీమ్ పాయింట్ల పట్టికలోప్రస్తుతం ఏడో స్థానంలో ఉంది. 16 నుంచి వరుసగా ముంబయి ఇండియన్స్, ఢిల్లీకేపిటల్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌చేతిలో ఓడిపోయిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్ టీమ్ 26న రాయల్ ఛాలెంజర్స్ బెంగలూరుపై 21 పరుగుల తేడాతో గెలిచి టోర్నీలో పుంజుకునే ప్రయత్నంచేస్తోంది. కానీ ఈ టైమ్‌లోసీనియర్‌ప్లేయర్ లిట్టన్‌దాస్ టీమ్‌కి దూరం కావడం కోల్‌కత్తా జట్టుకి గట్టి దెబ్బ అని చెప్పాలి. ఫ్యామిలీ మెడికల్ ఎమర్జెన్సీకారణంగా లిట్టన్‌దాస్ హటాత్తుగా బంగ్లాదేశ్‌కువెళ్లిపోయాడు. ఈ కష్టకాలంనుంచి బయటకు రావాలని ఆకాంక్షిస్తున్నట్లుఫ్రాంచైజీ వెల్లడించింది. కోల్‌కత్తా టీమ్‌శనివారం గుజరాత్ టైటాన్స్‌తోపోటీపడుతోంది. ఇప్పటికే ఒకసారి గుజరాత్‌తో తలపడా ఆమ్యాచ్‌లో రింకూసింగ్ చివరి ఓవర్‌లో ఐదు సిక్సర్లుబాది కోల్‌కత్తాను గెలిపించాడు.

# వాణిజ్యం

## గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ పనిలో గౌతమ్ అదానీ

**ముంబై, ఏప్రిల్ 28:** హిండెన్ బర్గ్ సంచలన రిపోర్టు విడుదల చేసిన మూడు నెలల తర్వాత అదానీ మళ్లీ ట్రాక్ మీదకు వస్తున్నారు. వ్యాపార భవిష్యత్తు ప్లాన్లను వేగం పెంచే పనిలో ఉన్నారు. అదానీ తన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ముందుకు తీసుకెళ్లేందుకు భారీగా నిధులను సమకూర్చుకునే పనిలో బిజీగా ఉన్నారు. ఇందుకోసం అదానీ గ్రూప్ ఏకంగా ఒకటి నుంచి 1.5 బిలియన్ డాలర్లను సమీకరించాలని నిర్ణయించింది. హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత ఇది అతిపెద్ద రుణ ప్రణాళిక. గ్రీన్ ఎనర్జీకి అవసరమైన నిధులను సేకరించేందుకు కంపెనీ బృందం ఇటీవల సింగపూర్‌లో రోడ్ షో నిర్వహించింది. ఆ తర్వాత హాంకాంగ్‌లో మరో రెండు రోజుల రోడ్ షో నిర్వహించనట్లు తెలిసింది. నిధుల సేకరణ కోసం ప్రపంచ ఆర్థిక సంస్థలతో మాట్లాడినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీనికోసం బిఎన్‌పి పరిబాస్, డిజిఎస్ బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, డ్యూయిష్ బ్యాంకు, ఐఎన్‌జి, మిత్సుబిషి యుఎఫ్‌జె ఫైనాన్షియల్ గ్రూప్, మిజుహో వంటి 12 గ్లోబల్‌బ్యాంకుల సహాయంతో సింగపూర్ సమావేశం జరిగింది.



హిండెన్ బర్గ్ అదానీ గ్రూప్ వ్యాపారాలపై చేసిన అనేక ఆరోపణలతో గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా విలువ కోల్పోయిన విషయం విదితమే. దీంతో అదానీ కూడా కొంత కాలం తన విస్తరణ ప్రణాళికలను పక్కన పెట్టి ఇన్వెస్టర్లలో ధైర్యం నింపేందుకు దాదాపు రెండు బిలియన్ డాలర్ల రుణాలను గడువు కంటే ముందుగానే చెల్లించారు. కంపెనీలకు ఉన్న రుణ భారాన్ని తగ్గిస్తూ, తాకట్టులో ఉన్న గ్రూప్ కంపెనీలు షేర్లకు చెల్లింపులు చేశారు.

## వైర్‌లెస్ ఇంటర్నెట్‌పై ముఖేష్ ఫోకస్!



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** దేశంలో ఇప్పుడు అందరూ 5జి వేగానికి మారుతుండగా, యూజర్లకు శరవేగంగా నెట్ సౌకర్యాన్ని అందించే లక్ష్యంగా జియో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ గత యేడాది జరిగిన షేర్‌హోల్డర్ల సమావేశంలో జియో ఎయిర్ ఫైబర్ సర్వీస్‌ను ప్రకటించింది. ఈ సాంకేతికత ద్వారా జియో వైర్‌లెస్‌గా వినియోగదారులకు ఫైబర్ స్పీడ్‌తో అంతర్జాల సేవలను అందిస్తుందని కంపెనీ వెల్లడించింది. దీని కోసం కంపెనీ 5జి యాంటెన్నాను ఉపయోగించనుంది. జియో ఎయిర్‌ఫైబర్‌లో వినియోగదారులు గరిష్టంగా 1జిబిపిఎస్ వేగాన్ని పొందవచ్చని కంపెనీ వెల్లడించింది. అయితే ఈ సేవలు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తాయనేది మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. అయితే త్వరలోనే కంపెనీ దీనిని ప్రజల ముందుకు తీసుకురానున్నట్లు తెలిసింది. మరో ఒకటి, రెండు నెలల్లో జియో ఎయిర్‌ఫైబర్ సేవలు అందుబాటులోకి రానున్న తరుణంలో దాని ప్రత్యేకతలు ఇవే. జియో ఎయిర్‌ఫైబర్ అన్‌బాక్సింగ్, ఇన్‌స్టాలేషన్‌ను చూపుతున్న విడియో యూట్యూబ్‌లో ఉంది. ఇప్పటికే ఈ సేవను పైలట్ ప్రాజెక్టు కింద కంపెనీ కొంత కాలంగా పరీక్షిస్తోంది. ఈ సేవ పోర్టబుల్, నాన్ పోర్టబుల్ వేరియంట్లలో ఉండవచ్చు. ఇది వై-ఫై 6 మద్దతుతో వస్తుంది. యాంటినాను ఇంటిపై ఏర్పాటు చేసుకోవాల్సి ఉండగా, ఎక్స్‌టెండర్‌గా పనిచేసే మరొకదానిని ఇంటి లోపల పెట్టుకోవాల్సి ఉంటుంది.

## కొఫార్జ్ ఉద్యోగులకు ఆపిల్ ఐపాడ్స్

**ముంబై, ఏప్రిల్ 28:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగులు ఆందోళనకర పరిస్థితులను చూస్తున్నారు. ఎప్పుడు కంపెనీలు ఉద్యోగం పీకేస్తాయోనని మదనపడుతున్నారు. పైగా కంపెనీలు కూడా రోజుకో ప్రకటన చేస్తూ వేల మందిని తొలగించినట్లు ప్రకటిస్తూ బాంబు పేలుస్తున్నాయి. ఈ తరుణంలో గ్లోబల్ ఐటి సేవల సంస్థ కొఫార్జ్ తన ఉద్యోగులకు మంచి గిఫ్ట్ అందించింది. నామమాత్రంగా కొంత మందికి మాత్రమే కాకుండా ఏకంగా 21వేల మంది ఉద్యోగులకు ఆపిల్ ఐపాడ్స్ ఇచ్చింది.



ఒకపక్క ఖర్చులు తగ్గించుకునేందుకు దిగ్గజ కంపెనీలన్నీ ఉద్యోగులను ఎడాపెడా తొలగిస్తుంటే, కొఫార్జ్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టెక్ సంస్థ ఆదాయం ఒక బిలియన్ డాలర్లు అంటే రూ.8వేల కోట్ల మార్కును దాటడంతో కంపెనీ తన ఉద్యోగులను సత్కరించాలని నిర్ణయించింది. అలాగే నికర లాభం రూ.811 కోట్లుగా కంపెనీ ప్రకటించింది. అలాగే మార్చితో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.2,170 కోట్లకు చేరుకుంది. ఈ కాలంలో నికర లాభం రూ.232 కోట్లుగా నమోదు చేసింది. కొత్త ఆర్థిక సంవత్సరంలో మంచి పనితీరు కనబరచడానికి ఇది ప్రోత్సాహకంగా నిలుస్తుందని కొఫార్జ్ సిఇఒ సుధీర్ సింగ్ వెల్లడించారు. మంచి లాభాలను నమోదు చేయడంతో కంపెనీ ఒక్కో షేరుపై 19 రూపాయలు మధ్యంతర డివిడెండ్ అందించనున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం 21 దేశాల్లో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న టెక్ కంపెనీ 21,815 మంది ఉద్యోగులను సత్కరించేందుకు దాదాపు 80 కోట్ల రూపాయలను వెచ్చించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.